'దూరదర్శన్' కాషాయీకరణ

- రంగు మారిన డిడి న్యూస్ కొత్త లోగో
- తప్పుబడుతున్న నెటిజన్లు
- బిజెపి ప్రచార మాధ్యమంగా మారిందని ఆరోపణలు

9

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 255 | విజయవాడ, శనివారం 20 ఏప్రిల్ 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 20 April 2024 | Rs

చెన్నైకు లక్నో చెక్..

- ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం

8

నామినేషన్ సందర్భంగా పార్వతీపురంలో ర్యాలీ

బిజెపిని గెలిపిస్తే ఆదివాసీల ఉనికికే ప్రమాదం

ఎన్ఒసి కాదు... నో డ్యూ సర్టిఫికెట్ తెచ్చుకోవాలి

బిజెపి ఎంపి అభ్యర్థికి వి శ్రీనివాసరావు సవాల్

కోలాహలంగా అరకు సిపిఎం ఎంపీ అభ్యర్థి అప్పలనర్స నామినేషన్

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఆదివాసీల ఉనికికే అత్యంత ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. బ్యాంకులకు భారీ బకాయిల విషయంలో నో అబ్జక్షన్ సర్టిఫికెట్ చూపిస్తున్న అరకు బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత... నో డ్యూ సర్టిఫికెట్ చూపాలని సవాల్ చేశారు. గిరిజనులను మోసగిస్తున్న అరకు పార్లమెంట్ బిజెపి అభ్యర్థిని, ఆ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స... పార్వతీపురం కలెక్టరేట్‌లో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం సిపిఎం, సిపిఐ, న్యూడెమోక్రసీ, లిబరేషన్, కాంగ్రెస్, ఆప్ తదితర ఇండియా వేదిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాత బస్టాండ్ జంక్షన్ నుంచి మెయిన్ రోడ్డు, ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత జరిగిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి దేశ సంపదను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతోందన్నారు. దీంతో, గిరిజనులకు తీరని నష్టం వాటిల్లుతోందని తెలిపారు. అధికారంలో ఉన్నంతకాలం బిజెపి ప్రవేశపెట్టిన ప్రజా, గిరిజన వ్యతిరేక చట్టాలకు వంతపాడడం తప్ప, వైసిపి చేసిందేమీ మిగతా 2లో

త్యాగాల చరిత్ర గల నేతలకు పట్టం కట్టండి

- ఇండియా వేదిక నేతల పిలుపు
- సిపిఎం విజయవాడ సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు నామినేషన్

2

APEDCET 2024

ఎపి ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

2024-25 విద్యా సంవత్సరానికిగాను బిఇడి, బిఇడి స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యసించాలనుకునే వారి నిమిత్తం ఎపి ఎడ్‌సెట్ - 2024 నోటిఫికేషన్‌ను ఆంధ్ర యూనివర్సిటీ శుక్రవారం విడుదల చేసింది. ఈ అర్హత పరీక్షకు ఆసక్తిగల విద్యార్థులు సాధారణ రిజిస్ట్రేషన్ ఫీజుకు సంబంధించి ఒసిలు రూ.600, బిసిలు రూ.500, ఎస్‌సి, ఎస్‌టిలు రూ.450 చెల్లించి మే 15వ తేదీలోగా ఆంధ్ర యూనివర్సిటీ వెబ్‌సైట్ లింక్ https://cets.apsche.ap.gov.inలో తమ దరఖాస్తులను సమర్పించాలని ఎపి ఎడ్‌సెట్ కన్వీనర్ టివి.కృష్ణ తెలిపారు. మే 16 నుంచి 19 వరకు రూ.2 వేల అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు బిఎ, బిఎస్‌సి, బిఎస్‌సి హోమ్ సైన్స్, బిఎఒఎల్, బికాం, బిసిఎ, బిబిఎం, బిఇ, బిటెక్ ఉత్తీర్ణులైన వారు లేదా చివరి సంవత్సరం చదువుతున్నవారు అర్హులని తెలిపారు. ఈ అర్హత పరీక్షను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 36 సెంటర్లలో జూన్ 8న ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. మే 30వ తేదీ నుంచి హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 7659934669 నెంబరును సంప్రదించాలని కోరారు.

ప్రశాంతంగా తొలి దశ

దాదాపు 64 శాతం పోలింగ్

- అత్యధికం త్రిపురలో 80 శాతం
- అత్యల్పం బీహార్‌లో 47.49 శాతం
- నాగాలాండ్‌లో ఆరు జిల్లాల్లో జీరో ఓటింగ్

తమిళనాడులో తెంకాశి (ఎస్‌సి రిజర్వుడ్) నియోజకవర్గంలోని పనైవడలిఛత్రం పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తర్వాత సిరా చుక్కను చూపిస్తున్న మహిళలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పద్దెనిమిదవ లోక్‌సభ ఎన్నికల తొలి విడత పోలింగ్‌లో దాదాపు 64 శాతం ఓట్లు పోలయ్యాయి. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ నియోజకవర్గాలకు, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీలకు పోలింగ్ నిర్వహించారు. చెదురు మదురు హింసాత్మక ఘటనలు మినహా మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ రాత్రి 7 గంటల వరకు కొనసాగింది. కడపటి సమాచారం ప్రకారం 64 శాతం ఓట్లు పోలైనట్లు తెలిసింది. పోలింగ్ శాతం ఇంకా పెరిగే అవకాశముంది. చివరిలో గడువు ముగుస్తుందనగా వచ్చినవారికి కూడా ఓటు వేసే అవకాశం కల్పించామని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. అత్యధికంగా త్రిపురలో 80 శాతం, అత్యల్పంగా బీహార్‌లో 47.49శాతం పోలింగ్ నమోదయింది. ఇది చాలా తక్కువ శాతం పోలింగ్‌గానే అధికారులు భావిస్తున్నారు. శుక్రవారం మొదటి దశలో 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు పోలింగ్ జరిగింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కూడా జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు అందిన లెక్కల ప్రకారం.. తమిళనాడులో 72.09 శాతం, రాజస్థాన్‌లో 50.95 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 57.61 శాతం, మధ్యప్రదేశ్‌లో 63.33 శాతం, మహారాష్ట్రలో 55.29 శాతం, అస్సాంలో 71.38 శాతం, చత్తీస్‌గఢ్‌లో 63.41 శాతం, ఉత్తరాఖండ్‌లో 53.64 శాతం, మణిపూర్‌లో 68.62 శాతం, మేఘాలయాలో 70.26 శాతం, మిజోరాంలో 54.18 శాతం, నాగాలాండ్‌లో 56.77 శాతం, త్రిపురలో 80 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్ముకాశ్మీర్ లో 65.08 శాతం, లక్షద్వీప్‌లో 59.02 శాతం, అండమాన్ నికోబార్ దీవులులో 56.87 శాతం, పుదుచ్చేరిలో 73.25 శాతం నమోదయింది. అదేవిధంగా అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో 65.46 శాతం, సిక్కిం అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో 68.6 శాతం ఓట్లు పోలయ్యాయి.

పశ్చిమ బెంగాల్‌లో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా కూచ్ బెహార్‌లో బిజెపి, టిఎంసి మధ్య ఘర్షణలు జరిగాయి.

మణిపూర్ లో కాల్పులు.. ఇవిఎంలు ధ్వంసం

మణిపూర్‌లో ఉద్రిక్తతల నడుమ తొలి దశ పోలింగ్ జరిగింది. ఇన్నర్ మణిపూర్ లోక్‌సభ స్థానానికి పోలింగ్ సందర్భంగా పలుచోట్ల కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయి. మొయిరాంగ్ కాంపు ప్రైమరీ స్కూల్ దగ్గర జరిగిన కాల్పుల్లో ఒకరికి గాయాలయ్యాయి. మరికొన్ని చోట్ల దుండగులు ఇవిఎంలను ధ్వంసం చేశారు. ఇలా ఉద్రిక్తతల నడుమనే సాగిన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది.

పోలింగ్ ముగిసే సమయానికి ఇన్నర్ మణిపూర్ లోక్‌సభ స్థానంలో 68.62 శాతం పోలింగ్ నమోదైంది. బమన్ కాంపు, సెక్మైజిన్ ఖునావో మమాంగ్, ఖోంగ్‌మాన్ జోన్-5, ఖురాయ్ తొంగమ్ పోలింగ్‌స్టేషన్‌లలో ఇవీఎంలను ధ్వంసం చేసిననట్లు సమాచారం. అదేవిధంగా అరపాటి మానింగ్, మొయిరాంగ్ కాంపు ప్రైమరీ స్కూల్, వాంగూ, తమ్నపాక్పి పోలింగ్ స్టేషన్ల దగ్గర కాల్పుల ఘటనలు జరిగాయి. అదేవిధంగా ఖైడెమ్ అప్పర్ ప్రైమరీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో దొంగ ఓట్లు వేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పోలింగ్‌ను నిలిపివేశారు. కాగా, మణిపూర్ రాష్ట్రం మొత్తాన్ని రెండు లోక్‌సభ నియోజకవర్గాలుగా మిగతా 9లో

ఇజ్రాయిల్ డ్రోన్ల దాడి

- ఇసఫహాన్ వద్ద పేలుళ్లు
- మూడు డ్రోన్లు కూల్చివేశామన్న ఇరాన్ ఆర్మీ
- సరికొత్త ఆంక్షలతో విరుచుకుపడ్డ పశ్చిమ దేశాలు

టెల్‌అవీవ్ : ఇరాన్‌పై ఇజ్రాయిల్ డ్రోన్ల దాడికి దిగింది. ఇసఫహాన్ మిలిటరీ వైమానిక స్థావరం వద్ద శుక్రవారం తెల్లవారు జామున వరుస పేలుళ్లు సంభవించాయి. ఇజ్రాయిల్ క్షిపణి దాడులే ఈ పేలుళ్లకు కారణమని అమెరికన్ అధికారులు శుక్రవారం మీడియాకు తెలిపారు.. ఇరానియన్ ఆర్మీ మాత్రం మూడు డ్రోన్లను విజయవంతంగా కూల్చివేశామని చెప్పింది. . ఇరాన్‌పై అమెరికా, దాని యూరప్ మిత్రులు ఇరాన్‌పై సరికొత్త ఆంక్షలతో విరుచుకుపడిన కొద్దిసేపటికే ఇజ్రాయిల్ ఈ దాడికి పాల్పడింది. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ఎగదోయడంలో పశ్చిమ దేశాల పాత్ర తక్కువేమీ కాదు. ఇరాన్ మిలిటరీ ఇండస్ట్రీని మరింత బలహీన పరిచేలా ఆ దేశంపై అన్ని రకాల ఆంక్షలు విధించాలని బైడెన్ తన టీమ్‌ను ఆదేశించారు. ఇరాన్‌కు మద్దతిచ్చే దేశాలపై కూడా ఆంక్షలు విధిస్తామని బైడెన్ హూంకరించారు. ఇజ్రాయిల్ భద్రతకు అమెరికా కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ శుక్రవారం మాట్లాడుతూ గత వారం ఇజ్రాయిల్‌పై జరిపిన ప్రతీకార చర్యను ప్రశంసించారు. ఇజ్రాయిల్ జరిపిన తాజా దాడి గురించి ఆయన అసలు ప్రస్తావించనేలేదు. ఇజ్రాయిల్‌పై తక్షణమే ఎలాంటి ప్రతీకార చర్య తీసుకునే యోచన లేదని ఇరాన్ అధికారులు చెప్పారు. ఇసఫహాన్ నగరం కీలకమైన అణు కేంద్రాలకు నిలయం. ఇజ్రాయిల్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే దానికి సమాధానం చాలా తీవ్రంగా ఉంటుందని ఇరాన్ విదేశాంగ మంత్రి హుస్సేన్ అమీర్ అబ్దుల్లా హెచ్చరించారు. వైమానిక దాడుల ముప్పుతో సహా దేన్నైనా ఎదుర్కొనేందుకు తాము అప్రమత్తంగా వున్నామని ఇరాన్ పదాతిదళ కమాండర్ ఇన్ చీఫ్ కియొమార్స్ హేదరి పేర్కొన్నారు. డ్రోన్ల దాడి తమ పనేనని ఇజ్రాయిల్ ఆర్మీ ఇంతవరకు ప్రకటించకపోవడం గమనార్హం. ఇరాన్‌పై దాడి గురించి అమెరికాకు చివరి నిముషంలో సమాచారమిచ్చారని ఇటలీ విదేశాంగ మంత్రి తెలిపారు. కాగా ఈ దాడి నేపథ్యంలో పలు ఇరాన్ నగరాల్లో విమానాలను తాత్కాలికంగా నిలుపుచేశారు. సిరియా, ఇరాక్‌ల్లో పేలుళ్ళు సంభవించినట్లు కూడా వార్తలొచ్చాయి. గాజాలో ఇజ్రాయిల్ గత ఆరుమాసాలుగా కొనసాగిస్తున్న మారణహోమం నేపథ్యంలో ఈ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. డమాస్కస్ నగరంలోని ఇరాన్ కాన్సులేట్ కార్యాలయంపై అమెరికా జరిపిన దాడిలో ఇరాన్ కమాండర్లు, దౌత్యవేత్తలతో సహా 13మంది మరణించారు. ఈ దాడికి ప్రతిగా ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులు, డ్రోన్‌ల వర్షం కురిపించింది. ఆ దాడికి తాము ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్ ప్రకటించింది. అత్యంత ప్రమాదకరమైనటువంటి ఈ ప్రతీకార మిగతా 9లో

గుంటూరు జిల్లాలో అతిసార

- మంచాల గ్రామంలో వందమందికిపైగా బాధితులు
- పానకాన్ని మరుసటి రోజు తాగడమే కారణం!

పాలస్తీనా పూర్తి సభ్యత్వానికి మోకాలడ్డిన అమెరికా

- భద్రతా మండలి తీర్మానాన్ని వీటో చేసిన వైనం
- పలు దేశాల ఖండన

లోపలి పేజీలో..

చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న భువనేశ్వరి

చంద్రబాబు తరపున
కుప్పంలో భువనేశ్వరి నామినేషన్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

చిత్తూరు జిల్లా కుప్పంలో టిడిపి కూటమి అభ్యర్థి నారా చంద్రబాబు తరపున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం సాయంత్రం కుప్పం చేరుకున్న ఆమె పివిఎస్ అతిథి గృహంలో బస చేశారు. శుక్రవారం నామినేషన్ పత్రాలను తీసుకుని ముందుగా లక్ష్మీపురం వరదరాజస్వామి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మసీదుకు వెళ్లారు. మతపెద్దలు దువ్వ నిర్వహించారు. ఆ తర్వాత చర్చిలో భువనేశ్వరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వరదరాజస్వామి దేవాలయం నుంచి బయటకు వచ్చిన ఆమెకు పలువురు వికలాంగులు విరాళం అందజేశారు. వైసిపి హయాంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, వికలాంగులకు గుర్తింపు లేకుండా పోయిందని, అందుకే తమవంతు బాధ్యతగా చంద్రబాబుకు మద్దతు ఇస్తున్నామని అన్నారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులతో భువనేశ్వరి ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం నుంచి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి మిగతా 9లో

రెండో నిందితుడు ఎవరు ?

- సిఎంపై రాయి కేసులో కొనసాగుతున్న అస్పష్టత
- వైసిపి, టిడిపి పరస్పర ఆరోపణలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఎం కేసులో ప్రధాన అనుమానితుడిని అరెస్టు చేసి రిమాండు చేసినప్పటికీ రెండో అనుమానితుడు ఎవరనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రశాంతంగా ఉన్న సింగ్‌నగర్ ప్రాంతంలో ఈ ఘటనతో ఆ ప్రాంత ప్రజలందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సిఎంపై దాడి అనంతరం ఆ ప్రాంతం మొత్తం ఉద్విగ్న వాతావరణం నెలకొంది. ఎప్పుడు ఎవరొచ్చి యువకులను తీసుకెళతారో అనే ఆందోళన ఆ ప్రాంతంలో నెలకొంది. దీనికితోడు వైసిపి, టిడిపి పరస్పర విమర్శలతో సెంట్రల్ నియోజకవర్గంలో భయానక వాతావరణం నెలకొంది. సిఎంపై దాడి ఘటనలో వేముల సతీష్‌ను ప్రేరేపించింది ఎవరనే అంశంపై పోలీసులు ఇంకా స్పష్టత ఇవ్వలేదు. వేముల దుర్గారావు అనే వ్యక్తి సతీష్‌ను రెచ్చగొట్టాడని, అతనే రెండో నిందితుడని వైసిపి నాయకులు చెబుతున్నారు. మరో కీలక నేత ప్రోద్బలంతోనే దుర్గారావు దాడి చేయించాడని పేర్కొంటున్నారు. పోలీసులు కోర్టుకు సమర్పించిన సతీష్ రిమాండు రిపోర్టులో విచారణ ఇంకా పూర్తికాలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దీని వెనుక ఎవరున్నారన్న అంశంపై చర్చ సాగుతోంది.

వేముల దుర్గారావు టిడిపిలో పనిచేస్తున్నారు. బొండా ఉమకు ముఖ్య అనుచరుడిగానూ ఉన్నారు. ఈ కోణంలో బోండా ఉమకు ఈ కేసుతో సంబంధం ఉందని వైసిపి నాయకులు చెబుతున్నారు. అయితే సానుభూతి కోసం వారే దాడి చేయించుకున్నారని, వేముల సతీష్ చుట్టుపక్కల కుటుంబాల వారికి డబ్బులిచ్చి సిఎం కార్యక్రమానికి తీసుకెళ్లారని, వైసిపి నాయకులకు తెలియకుండా దాడి ఎలా జరుగుతుందని టిడిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండో నిందితుడు ఎవరనేది పోలీసులు బయటపెడితేనే అసలు వ్యవహారం ఎక్కడ జరిగిందనే అంశంపై స్పష్టత వస్తుంది. ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న సెంట్రల్ నియోజకవర్గంలో ఇప్పుడు కొత్తగా జరుగుతున్న అనేక ఘటనల నేపథ్యంలో టిడిపి, వైసిపి తీరుపై నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

178 మండలాల్లో వడగాడ్పులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా నిప్పుల కొలిమిని తలపించే రీతిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం మొత్తం 61 మండలాల్లో అతి తీవ్రంగా వడగాడ్పులు వీయగా, మరో 117 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో 45.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కడప జిల్లా సింహాద్రిపురంలో 45.6, నంద్యాల జిల్లా బనగానపల్లె, ప్రకాశం జిల్లా మేకలవారిపల్లిలో 45.5 డిగ్రీల చొప్పున, విజయనగరం జిల్లా రామభద్రపురంలో 44.9 డిగ్రీలు, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 44.5, చిత్తూరు జిల్లా పీపల్లిలో 44.4, నెల్లూరు జిల్లా తేగచెర్ల, శ్రీకాకుళం జిల్లా కోవిలంలో 44.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

నేడు, రేపు కొనసాగుతున్న ఎండల ఉధృతి

రాష్ట్రంలో శని, ఆదివారాల్లోనూ ఎండల ఉధృతి కొనసాగే అవకాశాలున్నాయని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం 55 మండ లాల్లో తీవ్ర వడగాడ్పులు, 197 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం వుందన్నారు. ఆదివారం 44 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 165 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

'ఉక్కు'లో సిబిఐ దాడులు

నాసిరకం బొగ్గు కొనుగోలుపై 2023లోనే సిపిఎం ఫిర్యాదు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

గడచిన 3 సంవత్సరాలుగా విశాఖ ఉక్కును కేంద్రంలోని బిజెపి సర్కారు వివాదాల మయంగా మార్చేసింది. ప్లాంట్‌లోని విభాగాలన్నింటినీ ఇప్పటికే నిర్వీర్యం చేసింది. 2023 ఫిబ్రవరిలో సుమారు రూ.45 కోట్ల విలువైన నాసిరకం బొగ్గును యాజమాన్యం కొనుగోలు చేసింది. నాసిరకం బొగ్గు కొనుగోలుకు సంబంధించి భారీగా కుంభకోణం జరిగిందని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బృందం ఈ ఏడాది ఫిబ్రవరిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జునకు, విశాఖపట్నంలోని సిబిఐ కేంద్ర కార్యాలయానికి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఐదుగురు అధికారులతో కూడిన సిబిఐ బృందం శుక్రవారం స్టీల్‌ప్లాంట్‌లో దాడి చేసింది. రూ.45 కోట్ల విలువైన 16 వేల టన్నుల జమ్‌కోల్‌ను అత్యవసరం అంటూ ఉక్కు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ స్థాయిలో అప్పట్లో కొనుగోలు చేశారు. ఈ బొగ్గును మంచిరకం బొగ్గులో కలిపి వాడేసిందని అప్పట్లో పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సమాచారం సిపిఎం విశాఖ జిల్లా నేతల దృష్టికి రావడంతో జిల్లా కలెక్టర్, సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో దేశంలోగల పేరెన్నికగన్న లేబరేటరీల్లో ఈ బొగ్గు నమూనాలను పరీక్షించారు. నాశిరకం బొగ్గు అని తేలడంతో సిబిఐ అధికారులు తాజాగా ప్లాంట్‌లోకి వెళ్లారు. స్టీల్ యాజమాన్యం రూ.45 కోట్లను ప్రయివేట్ పార్టీ యాజమాన్యానికి చెల్లించిందని రూఢీ అయ్యింది. దీంట్లో భారీ అవినీతే చోటుచేసుకున్నట్లు సిబిఐ అధికారులు అనుమానించి ఈ కోణం నుంచి దర్యాప్తు అనంతరం తేల్చారు. దీంతో ఒక్కసారిగా ప్లాంట్‌లో సోదాలు చేపట్టారు. ప్రధాన భాగస్వామిగా స్టీల్‌ప్లాంట్ సిఎండి భట్ ఉన్నట్లు ప్రాథమిక విచారణలో సిబిఐ అధికారులు తేల్చినట్లు తెలుస్తోంది.

నెస్లే ఉత్పత్తుల్లో అధిక చక్కెరపై దర్యాప్తు

- ఎఫ్ఎస్ఎస్ఎఐకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ : నెస్లే ఇండియా భారత్‌లో విక్రయించే బేబీ ఉత్పత్తుల్లో అధిక చక్కెర శాతం వుందన్న వార్తలను పరిగణనలోకి తీసుకొని తక్షణమే దర్యాప్తు చేపట్టాలని, ఆ కంపెనీపై తగిన చర్యలు తీసుకోవాలని భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ)ను కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ మేరకు ఎఫ్ఎస్ఎస్ఎఐ సిఇఓ కమలా వర్ధనరావుకు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే లేఖ రాశారు. నెస్లే కంపెనీ భారత్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో విక్రయించే బేబీ సెరిలాక్ ఉత్పత్తుల్లో నిర్దేశిత ప్రమాణాలకంటే అదనంగా 2.7 (గ్రాములు) చక్కెరను అధికంగా కలుపుతోందని స్విట్జర్లాండ్‌కి చెందిన దర్యాప్తు సంస్థ 'పబ్లిక్ ఐ' ఒక నివేదికను ప్రచురించింది. జర్మనీ, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి ఇతర దేశాల్లో మాత్రం ఇలాంటి పరిస్థితి లేదని, నెస్లే ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించింది. అధిక మోతాదులో చక్కెర ఉన్న పదార్థాలు తినడం వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఊబకాయం వంటి రుగ్మతలకు దారితీస్తుందని 'పబ్లిక్ ఐ' హెచ్చరించింది.

కన్నాయిగూడెం ఎంపిటిసి బాలకృష్ణ హత్య

ప్రజాశక్తి - ఎటపాక (అల్లూరి సీతారామరాజు జిల్లా)

బాలకృష్ణ (ఫైల్‌ఫొటో)

అల్లూరి జిల్లాలో వైసిపి ఎంపిటిసి సభ్యుడు దారుణ హత్యకు గురయ్యారు. ఇందుకు కారణాలు తెలిసిరాలేదు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అల్లూరి జిల్లా ఎటపాక మండలం కన్నాయిగూడెం ఎంపిటిసి సభ్యుడు వర్స బాలకృష్ణ (40) గురువారం అర్ధరాత్రి దుండగులు బండరాయితో మోదడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కన్నాయిగూడెం గ్రామ శివారులో మృతదేహం ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. చింతూరు ఎఎస్‌పి రాహుల్ మీనా ఘటనా స్థలానికి చేరకుని వివరాలు సేకరించారు. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. బాలకృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం బాలకృష్ణ స్వస్థలమైన దుమ్ముగూడెంనకు అంత్యక్రియల కోసం తీసుకెళ్లారు. ఆయన భౌతికకాయాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి, ఎటపాక మండల వైసిపి నాయకులు సందర్శించి నివాళ్లర్పించారు. బాలకృష్ణ కన్నాయిగూడెం ఎంపిటిసి సభ్యునిగా వైసిపి తరపున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

త్యాగాల చరిత్ర గల నేతలకు పట్టం కట్టండి

- ఇండియా వేదిక నేతల పిలుపు
- సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు నామినేషన్

పజలకు అభివాదం చేస్తున్న సిపిఎం విజయవాడ సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు, సిపిఎం రాష్ట్ర నేత పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ

రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోవాలంటే త్యాగాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టులకు ఓటు వేసి గెలిపించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను చట్ట సభలకు పంపాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, ఆర్‌జెడి, ఇండియా వేదిక బలపరచిన సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. దీనికి ముందు అజిత్‌సింగ్‌నగర్ పైపుల రోడ్డు సెంటర్ నుండి ధర్నా చౌక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆయా సెంటర్లలో ప్రజలు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ముందుగా పైపుల రోడ్డు సెంటర్‌లో జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపి పి.మధు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. విమానాశ్రయాలు, పోర్టులు, పరిశ్రమలు, ఇతర దేశ సంపద మొత్తాన్ని అదానీ, అంబానీలకు కారుచౌకగా కట్టబెడుతోందని వివరించారు. కేంద్రంలో మళ్లీ బిజెపి అధికారంలోకొస్తే దానికి ప్రత్యక్షంగా మద్దతిస్తున్న టిడిపిని, పరోక్షంగా మద్దతిస్తున్న వైసిపిని మింగేస్తుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ త్యాగాలు చేసే కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ప్రజల మధ్య ఉండే బాబూరావును చట్ట సభలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న బాబూరావుపై గత పదేళ్లలో 73 కేసులు నమోదయ్యాయని, వీటిలో ఏ ఒక్కటీ ఆయన వ్యక్తిగతమైనవి కాదని తెలిపారు. ఇవే బాబూరావు విశిష్టతను, ప్రతిష్టను తెలియజేస్తోందన్నారు. సిపిఎస్‌ను రద్దు, ఒపిఎస్ విషయంలో అధికార వైసిపి, టిడిపిలు గత పదేళ్ల కాలంలో మడమతిప్పాయని గుర్తు చేశారు. రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రానికి మూడు రాజధానులంటూ వైసిపి, తాత్కాలిక అసెంబ్లీ, హైకోర్టు అంటూ టిడిపి... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి దుష్ట విధానాలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ ఇండియా వేదిక అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని తమ అధినేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారన్నారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు హరినాథ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని ఫాసిస్టు బిజెపిని గద్దెదించకపోతే రాజ్యాంగం మంటగలుస్తుందన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు పరమేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యలపై నిరంతరం పని చేస్తున్న బాబూరావును గెలిపించుకోవాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాసరావు, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పనుల నాణ్యతపై సమీక్ష

- 24న కీలక సమావేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వందల.. వేల కోట్ల రూపాయలతో ఏళ్ల తరబడి కొనసాగుతున్న వివిధ పథకాల పనులను పూర్తి స్థాయిలో సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పనుల నాణ్యతను, ఆర్థికపరమైన అంశాలతో ఇతర అంశాలను ఈ నెల 24వ తేది నిర్వహించనున్న కీలక సమావేశంలో సమీక్షించాలని ఆర్థికశాఖ నిర్ణయించడం చర్చనీయాంశంగా మారింది. గడచిన కొన్నేళ్లుగా ఈ పనుల తీరుపై పూర్తిస్థాయిలో ఉన్నతస్థాయి సమీక్ష జరగలేదని అధికారులు అంటున్నారు. విడివిడిగా కొన్ని శాఖల పనులపై సమీక్షలు జరిగినప్పటికీ అవి అరకొరగానే అని చెబుతున్నారు. పంచాయితీరాజ్, నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్, ప్రజా ఆరోగ్యం వంటి అనేక శాఖల్లో జరుగుతున్న పనులపై ఆ శాఖల అధికారులకే స్పష్టత లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24వ తేదీన పనులు నిర్వహించే శాఖల ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు, చీఫ్ ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమీక్షలో ప్రధానంగా ఆయా పనుల ప్రమాణీకరణ, చేసిన పనుల్లో నాణ్యత, ఆయా పనులకు సంబంధించిన డిజైన్లు, పనులను ఒకే తరహాలో కొనసాగించడం, వాటిపై క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్లు, పనులకు సంబంధించి ఇపిసి (ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్) అంశాలను కూడా కూలంకుషంగా చర్చించాలని ఆర్థికశాఖ నిర్ణయించింది.

గుంటూరు జిల్లాలో అతిసార

- మంచాల గ్రామంలో వందమందికిపైగా బాధితులు
- పానకాన్ని మరుసటి రోజు తాగడమే కారణం!

ప్రజాశక్తి - చేబ్రోలు (గుంటూరు జిల్లా)

అస్వస్థతకు గురైన చందు మహీధర్.

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలోని మంచాల గ్రామంలో అతిసార ప్రబలింది. గురువారం మధ్యాహ్నం నుంచి మహిళలు, పురుషులు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. సుమారు వంద మంది అస్వస్థతకు గురయ్యారు. శ్రీరామ నవమి సందర్భంగా పంపిణీ చేసిన పానకాన్ని కొందరు మరుసటి రోజు, ఉపాధి హామీ పని ప్రదేశంలో మరికొందరు తాగడంతో అస్వస్థతకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. తొలుత 51 మంది అతిసార బారిన పడినట్లు నిర్ధారించగా సాయంత్రానికి ఈ సంఖ్య వందకుపైగా చేరిందన్నారు. వీరిలో వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న 15 మందిలో ఇద్దరు గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో, చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రవేటు ఆస్పత్రిల్లో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న వైద్యారోగ్య శాఖ సిబ్బంది శుక్రవారం గ్రామానికి చేరుకుని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 532 ఇళ్లను సర్వే చేశారు. వైద్యారోగ్య శాఖ శిబిరంలో 20 మంది వరకూ చికిత్స పొందుతున్నారు. చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అబ్రహం లింకన్ మాట్లాడుతూ.. పరిశుభ్రంగా లేని ప్లాస్టిక్ డ్రమ్ముల్లో పానకం తయారు చేయడం లేదా అతిసారా బారిన పడినవారు పానకం తయారీలో పాల్గొనడం వల్ల ఈ పరిస్థితి తలెత్తి ఉండవచ్చని చెప్పారు. పానకం నమూనాలను పరీక్షలకు పంపించామని, ఫలితాలు వచ్చాకే అసలు విషయం నిర్ధారణవుతుందన్నారు. పంచాయతీ సరఫరా చేసే నీటిని పరీక్షించగా సాధారణంగానే ఉన్నట్లు తేలిందని చెప్పారు.

రెండో రోజు 413 నామినేషన్లు

- పార్లమెంట్‌కు 68
- పలువురు ప్రముఖుల నామినేషన్లు దాఖలు

హిందూపురంలో నామినేషన్ పత్రాలు అందిస్తున్న బాలకృష్ణ

పుంగనూరులో నామినేషన్ పత్రాలు అందిస్తున్న పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో రెండోరోజు అసెంబ్లీ స్థానాలకు 413, పార్లమెంట్ స్థానాలకు 68 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో పలువురు ప్రముఖులు శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూటమి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన భార్య వసుంధర దేవితో కలసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం నుంచి మంత్రి ఆర్‌కె రోజా, పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తిరుపతి ఎంపి స్థానానికి కాంగ్రెస్ నుంచి చింతామోహన్ నామినేషన్ వేశారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థానానికి బిజెపి అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి నామినేషన్ వేశారు. ఆమె వెంట కేంద్ర మంత్రులు వికె.సింగ్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, కూటమి అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం నుంచి కనుమూరి రఘురామకృష్ణంరాజు తరపున ఆయన కుటుంబీకులు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన టిడిపి నుంచి అభ్యర్థిగా ఉంటారా, లేదా అనే మీమాంస కొనసాగుతూనే ఉంది. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ, మన్యం జిల్లా సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర నామినేషన్ వేశారు. కడప పార్లమెంట్ స్థానానికి వైఎస్ అవినాష్‌రెడ్డి, రాజంపేట నుంచి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

'ఉక్కు' పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకునేందుకు రానున్న కాలంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, కార్మికులంతా కలిసి రావాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1163వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో డబ్ల్యుఎండి, యుటిలిటీస్, అడ్మిన్, టౌన్ అడ్మిన్, టిటిఐ విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, పూర్తి స్థాయి ఉత్పత్తి జరపాలని డిమాండ్ చేశారు.

బాలుడు మృతి విషాదకరం

- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గంలో వైసిపి ప్రచార రథం ఢీకొని భరద్వాజ్ అనే బాలుడు మృతిచెందిన ఘటన అత్యంత విషాదకరమని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సమయానికి 108 అంబులెన్స్ రాక బాలుడిని సకాలంలో ఆస్పత్రికి తీసుకెళ్లలేకపోవడం బాధాకరమని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కన్ను మిన్ను కానరాక ప్రచార రథాన్ని నడిపిన నిర్లక్ష్యం ఒకటైతే, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ అందించలేని వైసిపి పాలనా నిర్లక్ష్యం మరొకటని విమర్శించారు. ఈ రెండూ కలిపి ఎంతో భవిష్యత్తు ఉన్న పసివాడి జీవితాన్ని బలి తీసుకున్నాయని పేర్కొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు టిడి జనార్దన్ రూపొందించిన 'మన చంద్రన్న అభివృద్ధి - సంక్షేమ విజనరీ పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విమర్శకుల నోటికి తాళం వేసేలా పుస్తకంలోని అంశాలు ఉన్నాయని, జనార్ధన్‌తోపాటు పుస్తక రూపకల్పనలో పాలుపంచుకున్న కాసరనేని రఘురామ్, శ్రీవిక్రమ పూల, విజయభాస్కర్, కె శ్రీనివాస్, మధుసూదన్‌రాజును చంద్రబాబు అభినందించారు.

వివక్ష, లంచాలు లేని పాలన

- మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజలు అభివాదం చేస్తున్న జగన్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కాకినాడ రూరల్

వైసిపి ప్రభుత్వ హయాంలో వివక్ష, లంచాలు లేని పాలన అందించామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మేమంతా సిద్ధం బస్సు యాత్ర 18వ రోజు శుక్రవారం కాకినాడ జిల్లాలో సాగింది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం ఎస్‌టి.రాజాపురంలోని విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన యాత్ర పెద్దాపురం, కాకినాడ నియోజకవర్గాల్లో సాగింది. కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ సభకు వచ్చిన జనసందోహాన్ని చూస్తుంటే నిండు గోదారిని తలపిస్తోందన్నారు. ఈ ప్రభుత్వం మంచి చేసిందన్న నమ్మకం, దాన్ని కాపాడుకోవాలనే సంకల్పం మీ అందరిలోనూ కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలు చేసిన పథకాలు వచ్చే ఐదేళ్లలో కొనసాగాలా? వద్దా? అన్నది ఓటు ద్వారా నిర్ణయం తీసుకోవాలని ప్రజలను కోరారు. వైసిపికి రెండు ఓట్లు వేస్తేనే పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. లేదంటే బాబు మార్క్‌తో, మోసాలతో పథకాలన్నీ ముగిసిపోతాయన్నారు. మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేయడానికి బాబు సిద్ధమయ్యారని, బాబుకి ఓటేస్తే మళ్లీ దోచుకోవడం, పంచుకోవడమేనని విమర్శించారు. సాధ్యంకాని హామీలతో, మోసాలతో వస్తున్న చంద్రబాబు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయనకు ఓటు వేస్తే మళ్లీ గ్రామాల్లో జన్మభూమి కమిటీల దోపిడీ ప్రారంభమవుతుందని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు సూచనల మేరకే ప్యాకేజీ స్టార్ పవన్‌కల్యాణ్ పని చేస్తారని అన్నారు. అయన కూర్చోమంటే కూర్చుంటారని, నిలబడమంటే నిలబడతాడని విమర్శించారు. జ్వరం వస్తేనే హైదరాబాద్‌కు పారిపోయే సినీ హీరో కావాలా? లోకల్ హీరో అయిన వంగా గీత కావాలా? అనేది తేల్చుకోవాలన్నారు. చంద్రబాబు తన చంకలో పిల్లిని పిఠాపురంలో వదిలారాని ఎద్దేవా చేశారు. కూటమిలో ఉన్న వదినమ్మ బాబు కాంగ్రెస్‌లో చేరమంటే కాంగ్రెస్‌లో, బిజెపిలో చేరమంటే బిజెపిలో చేరారని విమర్శించారు. బాబు చెబితే తన తండ్రినే వెన్నుపోటు పొడిచిందని పురందేశ్వరిని ఉద్దేశించి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చంద్రబాబు మేనిఫెస్టో రంగుల ప్రపంచాన్ని చూపిస్తుందని, ఎన్నికలయ్యాక వాస్తవికత ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. బాబు తన 14 సంవత్సరాల పాలనా కాలంలో చేసింది శూన్యమని, వైసిపి 58 నెలల పాలన చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీనీ నెరవేర్చలేదన్నారు. రైతుల రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణమాఫీని గంగలో కలిపారని విమర్శించారు. ఆడబిడ్డ పుట్టిన వెంటనే రూ.25 వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తామని చెప్పి మోసగించారన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి నీటిమూటలను చేశారన్నారు. ప్రత్యేక హోదాపై కూడా మాట్లాడలేదని విమర్శించారు. పేదల భవిష్యత్తు బాగుండాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా వైసిపిని మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ సభలో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వైసిపి అభ్యర్థులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే సర్పంచులకు అధికారాలు

- వైసిపి ఇచ్చింది తక్కువ.. తీసుకున్నది ఎక్కువ..!
- కర్నూలు, అనంతపురం ప్రజాగళం సభలో చంద్రబాబు

కర్నూలు జిల్లా ఆలూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి-అనంతపురం, కర్నూలు ప్రతినిధి

తాము అధికారంలోకి రాగానే సర్పంచులకు అధికారాలు ఇస్తామని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చింది తక్కువ... వారి నుంచి తీసుకున్నది ఎక్కువ అనివిమర్శించారు. ప్రజాగళం పేరుతో అనంతపురం జిల్లా కదిరి, కర్నూలు జిల్లా ఆలూరులో నిర్వహించిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ.. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన దానికంటే వారిపై భారాలు వేసి తీసుకున్నది ఎక్కువ అని వివరించారు. విద్యుత్ భారాలు పెంచి ఒక్కో కుటుంబంపై ఈ ఐదేళ్లలో రూ.30 వేల వరకు భారం వేశారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే మద్దతు తెలుపుతామని వైసిపి బాహాటంగానే ప్రకటించిందని చెప్పారు. సిఎఎకు వైసిపి మద్దతునిచ్చిందని గుర్తు చేశారు. రాయలసీమలో ఎంత మంది బిసిలకు వైసిపి టికెట్ ఇచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. సిఎం జగన్ ఢిల్లీ వెళ్లి ఆయనపై ఉన్న కేసులపై పైరవీలు చేస్తున్నారు తప్ప రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. నాటకాల రాయుడు మళ్ళీ నాటకాలు మొదలు పెట్టరాని, అప్పుడు కోడి కత్తితో దాడి డ్రామా, ఇప్పుడు రాయి దాడి డ్రామా ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము రూ.12 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశామని, ఈ సిఎం ఒక్క రూపాయైనా ఖర్చు చేశారా?, కర్నూలును న్యాయ రాజధాని చేశారా?, హోదాపై మాట తప్పారా లేదా? సిపిఎస్‌ను రద్దు చేశారా? అని ప్రశ్నించారు. తాను కర్నూలు జిల్లాలకు ఏమి చేశానో చెబుతానని, ధైర్యం ఉంటే వాళ్లు ఏమి చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. దళితులకు 27 పథకాలు, బిసిలకు 30, మైనార్టీలకు పది పథకాలు వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని వివరించారు. ఆరోగ్యశ్రీకి బిల్లులు ఇవ్వకుండా పేదల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని, జగన్ చేసే పనికి, చెప్పే మాటలకు పొంతన లేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలంటే, కరువు పోవాలంటే టిడిపి రావాలని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఎస్‌సి వర్గీకరణ చేస్తామని, మాదాసి కురువలను ఎస్‌సిల్లో, వాల్మీకులకు ఎస్‌టిలో చేరుస్తామని, మెగా డిఎస్‌పిపై తొలి సంతకం, ఏప్రిల్ నుంచే రూ. నాలుగు వేలు పింఛను, వికలాంగులకు రూ. ఆరు వేలు పింఛను ఇస్తామని హామీ ఇచ్చారు. కర్నూలు టిడిపి ఎంపి అభ్యర్థి బస్తుపాటి నాగరాజు, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్, అనంతపురం ఎంపి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం అసెంబ్లీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో, బైక్ ఢీకొని ఒకరు మృతి

- ఒక విద్యార్థికి తీవ్రంగా, పలువురికి స్వల్పంగా గాయాలు

ప్రజాశక్తి- చింతలపూడి

విద్యార్థులతో వెళ్తున్న ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందారు. ఒక విద్యార్థికి తీవ్రంగానూ, పలువురు విద్యార్థులకు స్వల్పంగానూ గాయాలయ్యాయి. ఈ ఘటన ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... శ్రీ చైతన్య టెక్నో పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు పాసింజర్ ఆటోలో వారి ఇళ్లకు వెళ్తున్నారు. పాత చింతలపూడి వాటర్ ట్యాంక్ సమీపాన వారి ఆటో, ఎదురుగా వస్తున్న బైకు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు బైముతక శ్రీను (40) తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలోని తొమ్మిదో తరగతి విద్యార్థి వై.గోపాలరెడ్డి తీవ్రంగా, పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. చింతలపూడి ప్రభుత్వాస్పత్రికి శ్రీనును తరలించారు. జంగారెడ్డిగూడెం డిఎస్‌పి రవిచంద్ర ఆ ఆస్పత్రికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, చింతలపూడి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనును వైసిపి చింతలపూడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కంభం విజయరాజు పరామర్శించారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. విద్యార్థి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మెరుగైన చికిత్సం కోసం శ్రీనును గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు.

బిజెపిని గెలిపిస్తే ఆదివాసీల ఉనికికే ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

లేదన్నారు. ఈ నేపథ్యంలో వైసిపికి ఓటేసినా బిజెపిని గెలిపించినట్టేనని వివరించారు. మోడీ తిరిగి అధికారంలోకొస్తే రాష్ట్రం ముఖ్యంగా అల్లూరి, మన్యం జిల్లాలు ధ్వంసమవుతాయన్నారు. గిరిజన హక్కులన్నీ హారతి కర్పూరంలా కరిగిపోతాయని తెలిపారు. భారత రాజ్యాంగానికి బిజెపి ఇప్పటికే తూట్లు పొడిచిందన్నారు. అటువంటి పార్టీతో రాష్ట్రంలోని టిడిపి, జనసేన పొత్తుపెట్టుకోవడం, వైసిపి తొత్తుగా వ్యవహరించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో బిజెపి, వైసిపి తరుపున ఈ ప్రాంతంలో గెలిచిన ఎంపీలు పీసా, 5వ షెడ్యూల్, 1/70 వంటి గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూ బిజెపికి సహకరించారన్నారు. గిరిజన సంపద దోచుకున్నారని విమర్శించారు. బాక్సైట్ తదితర గనులను లూటీ చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. గిరిజన గ్రామాలకు రోడ్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించేందుకు డబ్బులు లేవని చెప్తున్న ప్రభుత్వం... తూర్పుగోదావరి నుంచి అరకు మీదుగా పార్వతీపురం వరకు ఏజెన్సీలో అదానీ ప్రయోజనాల కోసం రోడ్లను వేస్తోందని వివరించారు. ఇండియా వేదికను గెలిపించుకోవడం చారిత్రక అవసరమన్నారు. డబ్బులు పంచి ఓట్లు కొనుక్కున్నవారు తిరిగి ప్రజలను దోచుకుంటారని, ఊళ్లకు ఊళ్లే దోచుకునే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇండియా వేదిక బలపర్చిన సిపిఎం అరకు ఎంపి అభ్యర్థి అప్పలనర్స నిత్యం ప్రజాసమస్యలు, ముఖ్యగా గిరిజన సమస్యలపై పోరాటం చేశారని, ప్రజల కోసం ఎన్నో నిర్బంధాలు, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. గిరిజనుల రిజర్వేషన్లు, స్పెషల్ డిఎస్‌సి కోసం జరిగిన పోరాటంలో కీలకపాత్ర పోషించారని, ఆయనను గెలిపించుకోవాలని శ్రీనివాసరావు అన్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి అప్పలనర్స

భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గడిచిన పదేళ్లలో దేశసంపదను, ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో గనులు, అటవీ సంపదను లూటీ చేసిందని విమర్శించారు. అనేక హక్కులను కాలరాసిందన్నారు. ముఖ్యంగా రిజర్వేషన్ వెసులుబాటును కాలరాస్తూ జిఓ నెంబర్ 3ను రద్దు చేసిందని గుర్తుచేశారు. దీనిపై వైసిపి ప్రభుత్వం సవాలు చేస్తామని చెప్పినా, ఆచరణలో ముందుకు సాగలేదని విమర్శించారు. ఇటీవల ఐటిడిఎ పరిధిలో జరిగిన రిక్రూట్‌మెంట్లలో రిజర్వేషన్ అమలు కాకపోవడంతో గిరిజనులకు అన్యాయం జరిగిందన్నారు. కమ్యూనిస్టుల చొరవతో పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం తీసుకొస్తే వాటిని ఉల్లంఘించి బాక్సైట్ ఇతర గనులను కొల్లగొట్టేందుకు అటవీ పరిరక్షణ సవరణ చట్టాన్ని దొంగచాటుగా తీసుకొచ్చిందన్నారు. అందులో భాగంగానే ఏజెన్సీలో పెద్దపెద్ద రహదారులు వేస్తోందని వివరించారు. 5వ షెడ్యూల్ నిబంధనలు, గ్రామ సభల అనుమతి వంటి ప్రాథమిక హక్కులను కూడా కాలరాస్తోందన్నారు. మరోవైపు ప్రణాళికా సంఘాన్ని రద్దు చేయడంతో సబ్ ప్లాన్ నిధులు లేకుండా పోయాయని తెలిపారు. ప్రత్యేక గ్రాంట్ ఇన్ ఎయిడ్ రద్దయిపోయిందన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ గిరిజన హక్కుల సాధనకు ఎర్ర జెండా ఎనలేని పోరాటాలు చేసిందని, వాటిని మరింత ముందుకు తీసుకుపోవడానికి అప్పలనర్సను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గౌరీశంకర్ మాట్లాడుతూ ఇండియా వేదిక భాగస్వామ్య పార్టీలు రాష్ట్రంలో ఐక్యంగా ముందుకెళ్తున్నాయన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, సిపిఐ ఎంఎల్ నాయకులు డి.వర్మ, లిబరేషన్ నాయకులు పి.సంఘం ప్రసంగించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, కిల్లో సురేంద్ర, కె.సుబ్బరావమ్మ, సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్ఎల్‌ఒలకు సచివాలయ శాఖకు సంబంధం లేదు'

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఫీల్డ్ ఆపరేషన్స్ ఏజెన్సీ (ఎఫ్ఒఎ)తో గ్రామ, వార్డు సచివాలయశాఖ కుదుర్చుకున్న ఒప్పందం గడువు ఫిబ్రవరి 29తో ముగిసిందని, మార్చి ఒకటి నుంచి ఎఫ్ఒఎతో కానీ, మండల లెవెల్ ఆఫీసరు (ఎమ్ఎల్‌ఒ)తో కానీ తమ శాఖకు ఎటువంటి సంబంధం లేదని గ్రామ, వార్డు సచివాలయశాఖ డైరెక్టరు శివప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు.

కేసుల వివరాలివ్వాలని 'నాదెండ్ల' పిల్

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని వివిధ పిఎస్‌లలో తనపై నమోదైన కేసుల వివరాలు అందజేసేలా డిజిపికి ఉత్తర్వులు జారీ చేయాలంటూ జనసేన పార్టీ తెనాలి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ హైకోర్టును ఆశ్రయించారు. శనివారంలోగా కేసుల వివరాలిస్తామని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. దీంతో పిటిషన్‌పై విచారణ ఈ నెల 22కు వాయిదా పడింది.

రూ.998.82 కోట్లకు పరిపాలనా అనుమతులు

- రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలకు మూడు జిఓల ద్వారా రూ.998.22 కోట్లకు పరిపాలనా పరమైన అనుమతులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఇచ్చారని రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, అఖిల భారత పంచాయతీ పరిషత్తు జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత నెలలో ఇచ్చిన జిఓలకు సంబంధించి నిధులు ఇప్పటికీ జమకాలేదని, తాజాగా ఇచ్చిన జిఓకు సంబంధించిన నిధులు ఎప్పుడు జమవుతాయో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13,344 పైచిలుకు గ్రామ పంచాయతీలు, జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులకు రెండు రోజుల్లో నిధులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

లోకేష్‌వి హత్యా రాజకీయాలు

- వెంకటరెడ్డికి ఆళ్ల రామకృష్ణారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రశాంతంగా వున్న మంగళగిరిలో హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న నారా లోకేష్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని వైసిపి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు డిమాండ్ చేశారు. వైసిపి కార్యకర్త మేకా వెంకటరెడ్డిని టిడిపి నాయకులు బైకుతో గుద్ది హత్యాయత్నం చేశారని ఆరోపించారు. మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటరెడ్డిని శుక్రవారం పరామర్శించిన అనంతరం వారు తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం వెంకటరెడ్డి చావు బతుకుల మధ్య పోరాడుతున్నారని తెలిపారు. ఈ ఘటనకు టిడిపియే బాధ్యత వహించాలన్నారు.

మరోసారి ఇండోనేషియాలో అగ్నిపర్వతం విస్ఫోటనం

జకర్తా : ఇండోనేషియాలోని మౌంట్ రువాంగ్ అగ్ని పర్వతం శుక్రవారం మరోసారి విస్ఫోటనం చెందింది. ఈ విస్ఫోటనం వల్ల శిఖరం నుంచి సుమారు 400 మీటర్లు (1,312 అడుగులు) మేర పొగ, బూడిద ఎగజిమ్మినట్లు సమాచారం. తొలిసారి విస్ఫోటనం సందర్భంగా ప్రజలు అగ్ని పర్వతానికి కనీసం 6కి.మీ. దూరంలో ఉండాలని ఆదేశించారు.

BEFORE HON'BLE PRESIDENT, DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, ANANTAPURAMU
C.C.NO. 25/2020

Between:
P. Venkata Ramana ...**Complainant**
And
M/s Harsha Toyota Ananthapuramu and another ...**Opposite Parties**

Notice to Opposite party No: 2

Radha Madhav Toyota Automobiles .# 4-151, (Beside A.P.Seeds Corporation) Prasadampadu , Vijayawada .

Please take notice that the above C.C. NO:25/2020 posted to 01-05-2024 for your appearance. Please attend before the above mentioned commission at Ananthapuramu by 10:30 A.M on 01-05-2024 either in persons or through advocate failing which the matter will be proceed exparte.

(By order of the court)
S. Mahaboob Basha, R. Sube Naik,
Advocates, Ananthapuramu Cell: 8341378950

పోరాడే అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం ఎన్నికల ప్రచారం

కర్నూలు జిల్లా కల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజాశక్తి-యంత్రాంగం

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలపై పోరాడే వామపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిపిఎం అభ్యర్థులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపికి, ఆ పార్టీకి మద్దతిస్తోన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కోరారు.

కర్నూలు జిల్లా కల్లూరులో సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ... పాణ్యం నియోజకవర్గంలో ఎవరు అధికారంలో ఉన్నా అభివృద్ధి ఆమడదూరంలో నిలిచిందన్నారు. అధికారమన్నది ప్రజాసేవకే తప్ప స్వార్థం కోసం కాదన్నారు. పాలకులు అవినీతి అంధకారంలో కూరుకుపోయారని విమర్శించారు. దౌర్జన్యాలు, కబ్జాలకు తెగబడ్డారన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర సిపిఎంకే ఉందన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీకర్‌సెక్షన్ కాలనీ, శ్రీరామ్‌నగర్, రామకృష్ణనగర్, తదితర అర్బన్ ప్రాంతాల్లో జిల్లా, రాష్ట్ర నాయకులు బృందాలుగా ఏర్పడి ప్రచారం చేశారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, తదితరులు పాల్గొన్నారు. గౌస్‌దేశాయ్ గెలుపును కాంక్షిస్తూ కళాకారులు కల్లూరులో ప్రచారం నిర్వహించారు. వారు పాడిన ఎన్నికల ప్రచార గీతాలు ప్రజలను ఆలోచింపజేశాయి. దరువు, నృత్యాలతో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది.

గుంటూరు జిల్లా మంగళగిరిలో సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు ఇంటింటి ప్రచారం చేపట్టారు. మంగళగిరి పట్టణంలోని రత్నాలచెరువు, పాత మంగళగిరి, కొత్తపేటలోని పలు వార్డుల్లో ప్రచారం సాగింది. స్థానికులు పలువురు జొన్న శివశంకరరావుకు స్వాగతం పలికి మద్దతు తెలిపారు. అభ్యర్థి శివశంకరరావు ఓ ఇస్త్రీ బండి వద్ద బట్టలు ఇస్త్రీ చేసి ఓటర్లను ఆకర్షించారు. తాడేపల్లిలోని బోసుబొమ్మ సెంటర్, కెఎల్ రావు కాలనీ తదితర ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా శివశంకరరావును, గుంటూరు ఎంపిగా జంగాల అజయ్‌కుమార్‌ను గెలిపించాలని నాయకులు కోరారు.

కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వామపక్ష నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. గన్నవరం నియోజకవర్గంలో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చే ఎర్రజెండా అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం పరిధిలోని బానోజీతోట, అజిమాబాద్, జోగవానిపాలెం, అక్కిరెడ్డిపాలెం, దశమకొండ, సుందరయ్య కాలనీ, ఫకీర్‌తక్యా ప్రాంతాల్లో సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడును గెలిపించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలు ప్రచారం చేపట్టారు. అల్లూరి జిల్లా చింతూరు మండలం తుమ్మల గ్రామంలో సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పి.అప్పలనర్స, రంపచోడవరం అసెంబ్లీ అభ్యర్థి లోతా రామారావు గెలుపును కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన కళారూపాల శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ పాటలు, కళారూపాల ద్వారా సిపిఎం అభ్యర్థుల గెలుపు ఆవశ్యతకను తెలియజేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు.

ఎటపాక మండలం రాఘవపురంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోట్ల సిపిఎం నాయకులు ప్రచారం చేపట్టారు. దేవీపట్నం, అడ్డతీగల మండలాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం లోని తాడికొండ, లుంబేసు పంచాయతీల్లోని చాపరాయి, జంగిడిభద్ర, లుంబేసు, గౌడుగూడ, లప్పటి, మూలజమ్ము, కప్పలవలస గ్రామాల్లో సిపిఎం అభ్యర్థి మండంగి రమణ ప్రచారం నిర్వహించారు. తమను చట్టసభలకు పంపిస్తే ప్రజా సమస్యలపై గళమెత్తుతామని తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ సత్యనారాయణ పురం, మైపాడు రోడ్డు, తదితర ప్రాంతాల్లో సిపిఎం నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్ ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న తమను గెలిపించాలని కోరారు.

పినరయి విజయన్‌పై రాహుల్ వ్యాఖ్యలకు సర్వత్రా ఖండనలు

- రాజకీయ అపరిపక్వతను సూచిస్తున్నాయని విమర్శలు

ప్రజాశక్తి ప్రతినిధి-తిరువనంతపురం

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ రెచ్చగొట్టే విధంగా, నిరాధారంగా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాహుల్ వ్యాఖ్యలపై పినరయి తీవ్రంగా స్పందించారు. ఆర్‌ఎస్‌ఎస్‌పై, మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభు త్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు సల్పేందుకు ఎల్‌డిఎఫ్‌కు కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. ఆర్‌ఎస్‌ఎస్ చేపట్టిన కార్యక్రమంలో గోవల్కర్ ఫోటో ఎదురుగా కొవ్వొత్తులు వెలిగించి, ఆర్‌ఎస్‌ఎస్‌ను అడుక్కోవడం ద్వారా ఓట్లు సంపాదించుకున్నవారు ఇలా ఉపదేశాలు బోధించకూడదని విజయన్ పేర్కొన్నారు. "2019లో సిఎఎకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినపుడు, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ప్రకాష్ కరత్, బృందాకరత్‌లు అరెస్టయ్యారు. ఆ అరెస్టయిన వారి జాబితాలో కాంగ్రెస్ నేతలు ఒక్కరైనా వున్నారా?" అని విజయన్ ప్రశ్నించారు. రాహుల్ వ్యాఖ్యలు దిగ్భ్రాంతి కలిగించేలా వున్నాయని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ఇండియా అలయన్స్ సారాన్ని కాంగ్రెస్ గ్రహించాలని, అటువంటి వేదిక ఏర్పాటు చేయడం వెనుక గల ప్రయోజనాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. బిజెపిని వ్యతిరేకిస్తున్నందుకు తమిళనాడు ముఖ్యమంత్రిని కూడా అరెస్టు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందా? కాంగ్రెస్ తీసుకున్న ఈ దురదృష్టకరమైన వైఖరిని కేరళ ప్రజలు తిరస్కరిస్తారని ఏచూరి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు రాజకీయంగా అపరిపక్వంగా వున్నాయని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్ విమర్శించారు. ఇంతకుముందు, కేజ్రివాల్‌ను ఎందుకు అరెస్టు చేయలేదని ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారని కరత్ గుర్తు చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీ, సోనియా గాంధీలను నిందితులుగా పేర్కొన్నపుడు, లోక్‌సభ సభ్యత్వా నికి రాహుల్‌ను అనర్హుడిగా ప్రకటించినపుడు పినరయి తీవ్రంగా విమర్శిస్తూ ప్రకటన జారీ చేసిన విషయాన్ని కరత్ గుర్తు చేశారు. వివిధ బహిరంగ సభల్లో మాట్లాడుతూ రాహుల్ గాంధీ, కేరళ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఇడి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. బిజెపికి వ్యతిరేకంగా విజయన్ కూడా బలమైన వైఖరి తీసుకున్నట్లైతే ఆయన ఎందుకు ఇంకా న్యాయపరమైన పర్యవసానాలు ఎదుర్కోనడం లేదు. ఎందుకు జైలుకెళ్ళడం లేదు? అని రాహుల్ ప్రశ్నించారు.

పరాభవం తప్పదనే కాశ్మీర్ బరిలో బిజెపి ఔట్

- ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ స్వయం ప్రతిపత్తి రద్దుతో సహా పదేపదే అత్యంత అప్రజాస్వామిక చర్యలకు పాల్పడినందున కాశ్మీరీల్లో బిజెపి పట్ల తీవ్రమైన వ్యతిరేకత గూడుకట్టుకుందని, ఎన్నికల్లో పోటీ చేస్తే ఘోర పరాభవం తప్పదు అని నిర్ధారణకు వచ్చినందును కాషాయ పార్టీ కాశ్మీర్‌లో కనీసం అభ్యర్థులను నిలబెట్టేందుకు కూడా సాహసించలేకపోయిందని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఆర్టికల్ 370 రద్దు తరువాత కాశ్మీరీల హృదయాలను బిజెపి గెలుచుకోవడానికి ఏమీ ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకే కాశ్మీర్‌లోయలోని మూడు లోక్‌సభ స్థానాల్లోనూ బిజెపి అభ్యర్థులను నిలబెట్టలేకపోయిందని ఆయన తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు తరువాత తొలిసారిగా జరుగుతున్న ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవన్నారు. 2019 ఎన్నికల్లో ఇక్కడ అన్ని స్థానాల్లోనూ పోటీ చేసిన బిజెపి ఇప్పుడు పోటీ చేయడం లేదన్నారు. దానికి కారణాన్ని ఒమర్ వివరిస్తూ ఇలా అన్నారు..'ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ తాము అభ్యర్థులను నిలబెట్టడం కంటే ముందుగా ప్రజల హృదయాలను గెలుచుకుంటాం అన్నారు. ఇప్పుడు వారు అభ్యర్థులను నిలపలేదంటే దాని అర్థం కాశ్మీరీ ప్రజల హృదయాలను గెలవలేదనే కదా' అని అబ్దుల్లా తెలిపారు. అయితే నేరుగా పోటీ చేసే చేవ లేని ఆ పార్టీ వెనుక నుంచి కుట్రలకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి తరుణ్ చుగ్ ఇదే పనిలో ఉన్నారని తెలిపారు. ఇప్పటికే కొన్ని పార్టీలతో తరుణ్ సమావేశమయ్యారని అబ్దుల్లా గుర్తు చేశారు. అలాగే, 'ఎన్‌సిని, ఇండియా వేదికను ఓడిస్తామని అమిత్ షా చెబుతారని, కానీ మిగిలిన రాజకీయ పార్టీలను ఓడిస్తామని ఆయన చెప్పరు. దీనిని బట్టే బిజెపికి ఎవరితో బంధం ఉందో మీరే ఊహించుకోండి' అని అబ్దుల్లా అన్నారు. పిపుల్స్ కాన్ఫరెన్స్ (పిసి) చీఫ్ సజద్ లోన్ తనను 'టూరిస్ట్' అని విమర్శించడంపై అబ్దుల్లా తీవ్రంగా స్పందించారు. 'బిజెపి నాయకులు శ్రీనగర్‌కు రాగానే లోన్‌కు ఫోన్ చేస్తారు. ఇతను వారిని కలవడానికి పరుగులు పెడతాడు' అని అబ్దుల్లా విమర్శించారు. తమ పార్టీకి, పిసి వంటి ఇతర పార్టీలకు మధ్య తేడా ఏమిటంటే 'మేం బిజెపికి తలుపు మూసివేశాం'అని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు.

ఫారం-సి
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీలోని రూల్ 9(1) ప్రకారం (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019) క్రింద)
మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
సిహెచ్.అదెయ్య యొక్క రుణగ్రహీలు శ్రద్ధ వహించుట.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సిపి (ఐబి)నెం.225/123/హెచ్‌డిబి/2023లో 15-04-2024న (18-04-2024న కాపీ అందుబాటులోకి వచ్చింది) శ్రీ.సిహెచ్.అదెయ్య తండ్రి శ్రీ వెంకటస్వామి, ఇ.నెం.8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, టిఎస్-500073 (బ్యాంక్రప్ట్ యొక్క చివరగా తెలిసిన చిరునామా) వారికి వ్యతిరేకంగా బ్యాంక్రప్టసీ ప్రాసెస్‌ను ప్రారంభించుటకు కోడ్‌లోని సెక్షన్ 60 క్రింద బ్యాంక్రప్టసీ కేసులో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

సిహెచ్.అదెయ్య యొక్క రుణదాతలను రుజువులతో తమ క్లెయిమ్‌లను 27-04-2024న లేదా అంతకు ముందు (అనగా, పబ్లిక్ నోటీసు జారీచేసిన తేదీ నుండి ఏడు రోజులలోపు) ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్‌రోడ్ నెం:2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 లోని బాంక్రప్టసీ ట్రస్టీకి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com

రుణదాతలు వారి క్లెయింలను సమర్పించుటకు చివరి తేది.27-04-2024. రుణదాతలను వారి క్లెయింలను ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా నేరుగా లేదా రిజిస్టర్డు పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి. అదనపు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం.	బ్యాంక్రప్ట్ యొక్క వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	సిహెచ్.అదెయ్య
2.	బ్యాంక్రప్ట్‌చిరునామా	ఇ.నెం.8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	15.04.2024 (18.04.2024న కాపీ అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	27.04.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ఎం.మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోద చేసినట్లు బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌అర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌అర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. E-mail: irppgchadalavada@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియుఏదేని ఇతర వర్తించు చట్టాలలోని నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

మాలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
సిహెచ్.అదెయ్య విషయంలో, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క పిజి
Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 29-10-2024 వరకు చెల్లుబాటు
Mob No: 9848271555
తేది: 20-04-2024, ప్రదేశం: హైదరాబాద్

ఫారం-సి
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీలోని రూల్ 9(1) ప్రకారం (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019) క్రింద)
మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
సిహెచ్.రవీంద్ర బాబు యొక్క రుణగ్రహీలు శ్రద్ధ వహించుట.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సిపి(ఐబి) నెం.223/123/హెచ్‌డిబి/2023లో 15-04-2024న (18-04-2024న కాపీ అందుబాటులోకి వచ్చింది) శ్రీ.సిహెచ్. రవీంద్ర బాబు తండ్రి సిహెచ్.అదెయ్య, ఇ.నెం. 8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, టిఎస్-500073 (బ్యాంక్రప్ట్ యొక్క చివరగా తెలిసిన చిరునామా) వారికి వ్యతిరేకంగా బ్యాంక్రప్టసీ ప్రాసెస్‌ను ప్రారంభించుటకు కోడ్‌లోని సెక్షన్ 60 క్రింద బ్యాంక్రప్టసీ కేసులో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

సిహెచ్.రవీంద్ర బాబు యొక్క రుణదాతలను రుజువులతో తమ క్లెయిమ్‌లను 27-04-2024న లేదా అంతకు ముందు (అనగా, పబ్లిక్ నోటీసు జారీచేసిన తేదీ నుండి ఏడు రోజులలోపు) ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్‌రోడ్ నెం:2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 లోని బాంక్రప్టసీ ట్రస్టీకి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com

రుణదాతలు వారి క్లెయింలను సమర్పించుటకు చివరి తేది.27-04-2024. రుణదాతలను వారి క్లెయింలను ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా నేరుగా లేదా రిజిస్టర్డు పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి. అదనపు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం.	బ్యాంక్రప్ట్ యొక్క వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	సిహెచ్.రవీంద్ర బాబు
2.	బ్యాంక్రప్ట్‌చిరునామా	ఇ.నెం.8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	15.04.2024 (18.04.2024న కాపీ అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	27.04.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ఎం.మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోద చేసినట్లు బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌అర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌అర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. E-mail: irppgchadalavada@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్‌బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియుఏదేని ఇతర వర్తించు చట్టాలలోని నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

మాలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
సిహెచ్.అదెయ్య విషయంలో, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క పిజి
Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 29-10-2024 వరకు చెల్లుబాటు
Mob No: 9848271555
తేది: 20-04-2024, ప్రదేశం: హైదరాబాద్

ఫారం-సి
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీలోని రూల్ 9(1) ప్రకారం (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019) క్రింద)
మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
సిహెచ్.హరనాధ బాబు యొక్క రుణగ్రహీలు శ్రద్ధ వహించుట.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సిపి (ఐబి) నెం.227/123/హెచ్‌డిబి/2023లో 15-04-2024న (18-04-2024న కాపీ అందుబాటులోకి వచ్చింది) శ్రీ.ఎం.హరనాధ బాబు, తండ్రి శ్రీ.ప్రమధామయ్య, 4వ లేన్, విధ్యానగర్, కొత్తపేట, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522647 (బ్యాంక్రప్ట్ యొక్క చివరగా తెలిసిన చిరునామా) వారికి వ్యతిరేకంగా బ్యాంక్రప్టసీ ప్రాసెస్‌ను ప్రారంభించుటకు కోడ్‌లోని సెక్షన్ 60 క్రింద బ్యాంక్రప్టసీ కేసులో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

ఎం.హరనాధ బాబు యొక్క రుణదాతలను రుజువులతో తమ క్లెయిమ్‌లను 27-04-2024న లేదా అంతకు ముందు (అనగా, పబ్లిక్ నోటీసు జారీచేసిన తేదీ నుండి ఏడు రోజులలోపు) ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్ రోడ్ నెం:2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 లోని బాంక్రప్టసీ ట్రస్టీకి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com

రుణదాతలు వారి క్లెయింలను సమర్పించుటకు చివరి తేది.27-04-2024. రుణదాతలను వారి క్లెయింలను ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా నేరుగా లేదా రిజిస్టర్డు పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి. అదనపు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం.	బ్యాంక్రప్ట్ యొక్క వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	ఎం.హరనాధ బాబు
2.	బ్యాంక్రప్ట్‌చిరునామా	4వ లేన్, విద్యానగర్, కొత్తపేట, వినుకొండ గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522647
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	15.04.2024 (18.04.2024న కాపీ అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	27.04.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ఎం.మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోద చేసినట్లు బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌అర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌అర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. E-mail: irppgchadalavada@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్‌బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియుఏదేని ఇతర వర్తించు చట్టాలలోని నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

మాలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
సిహెచ్.అదెయ్య విషయంలో, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క పిజి
Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 29-10-2024 వరకు చెల్లుబాటు
Mob No: 9848271555
తేది: 20-04-2024, ప్రదేశం: హైదరాబాద్

ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద అమ్మకపు ప్రకటన
మెసర్స్ ఎంపీ షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్-లిక్విడేషన్‌లో

(CIN: L24110AP1988PLC009291)
రిజిష్టర్డు ఆఫీసు: అయ్యపరెడ్డిపాలెం, నాయుడుపేట్ మండలం, నెల్లూరు జిల్లా, ఆం.ప్ర-524126, ఇండియా
లిక్విడేటర్ ఆఫీసు: ఆఫీస్ నెం.58, 3వ క్రాస్, వినాయక్‌నగర్, హెబ్బాల్, బెంగళూరు 560024
Mobile: 9845002523 | 080 2390 2344
e-mail : ip.empee@gmail.com; plan@psri.in

ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద ఇ-వేలం
ఇ-వేలం తేది మరియు సమయం: శనివారం, 18 మే 2024న ఉ.11:00గం.లు నుండి 01:00గం.ల వరకు (10 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

గౌరవ నేషనల్‌కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ద్వారా 10.02.2023 నాటి ఆర్డర్ ద్వారా నియమించబడిన లిక్విడేటర్ ద్వారా లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన లిక్విడేషన్ లో **మెసర్స్ ఎంపీ షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్** (కార్పొరేట్ డెటార్) ఆస్తుల విక్రయం. ఈ-వేలం ప్లాట్‌ఫారమ్ నేషనల్ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ లిమిటెడ్ (NeSL) ద్వారా క్రింద సంతకం చేసిన వారి ద్వారా విక్రయం జరుగుతుంది, ఇది లింక్: https://nesl.co.in/auction-notices-under-ibc/on ద్వారా **"ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" మరియు ఏదేని రికోర్స్‌లేకుండా"** ప్రతిపాదికన నిర్వహించబడును.

బ్లాక్	ఆస్తుల వివరాలు	రిజర్వ్ ధర (రూ.కోట్లలో)	ధరావత్తు మొత్తం (రూ.కోట్లలో)	బిడ్ పెంపుదల విలువ (రూ.కోట్లలో)
1	అంబసముద్రం యూనిట్‌తో కూడిన భూమి (సుమారు 202 ఎకరాలు) మరియు ముక్కోడల్ గ్రామం, అంబసముద్రం, తిరునల్వెల్లి జిల్లా, తమిళనాడు, తమిళనాడులో ఉన్న భవనాలను విక్రయించడం, కంపెనీ/కార్పొరేట్ రుణగ్రహీతను కొనుగోలు చేసే అవకాశం ఉంది. **గోయింగ్ కన్సర్న్‌గా కంపెనీలో భాగంగా పై ఆస్తులను పొందే ఎంపికతో (ఇతర ఆస్తులలో నిర్దిష్ట హక్కులు మరియు చర్య తీసుకోదగిన క్లెయిమ్ ఉన్నాయి, ప్రాసెస్ మెమోరాండమ్‌లో అందుబాటులో ఉన్న వివరాలు)**	17.00	1.60	0.10

ముఖ్యమైన గమనికలు:
1) తనిఖీచేయు తేదీ: **శనివారం, 11 మే, 2024**
2) ఇ-వేలం ద్వారా ఆస్తుల విక్రయం ఖచ్చితంగా "ఎక్కడ ఆధారం ఉన్నదో", "ఆధారం ఉన్నట్లే", "ఏదైనా ఆధారం" మరియు "ఎటువంటి రికోర్స్ ప్రాతిపదికన లేకుండా" నిర్వహించబడుతుంది.
3) ఈ ఆహ్వానం కాబోయే బిడ్డర్‌లను ఆహ్వానించడానికి ఉద్దేశించబడింది మరియు విక్రయాన్ని అమలు చేయడానికి లిక్విడేటర్ లేదా కంపెనీ పక్షాన ఎలాంటి కట్టుబడి ఉండదని స్పష్టం చేయబడింది. లిక్విడేటర్‌కు లిక్విడేషన్ ప్రాసెస్ యొక్క ఆసక్తితో తన అభీష్టానుసారం ఇ-వేలం యొక్క టైమ్‌లైన్‌లతో సహా ఏవైనా నియమ నిబంధనలను పొడగించు/ వాయిదావేయు / రద్దుచేయు మరియు/లేదా సవరించడానికి హక్కు ఉంది మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా లేదా ఏదైనా కేటాయించకుండా ఏదైనా బిడ్‌ను తిరస్కరించే హక్కు ఉంటుంది. వేలం యొక్క ఏ దశలోనైనా కారణం.
4) ధరావత్తు మరియు భాగస్వామ్య ప్రక్రియను సమర్పించే ముందు ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం నుండి అన్ని నిబంధనలు మరియు షరతులు తప్పనిసరిగా సూచించబడాలి. ఆన్‌లైన్ ఇ-వేలం, బిఐడి ఫారమ్, అర్హత ప్రమాణాలు, బిడ్డర్‌ల ప్రకటన, ఆస్తుల వివరాలను కలిగి ఉన్న పూర్తి ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం,ధరావత్తు అవసరాలు మొదలైనవి, https://nesl.co.in/auction-notices-under-ibc/ and www.psri.in/escl/ లో అందుబాటులో ఉన్నాయి.
5) వాటాదారుల సంప్రదింపుల కమిటీతో సంప్రదించిన లిక్విడేటర్ అంబసముద్రం యూనిట్‌ను విక్రయించడానికి లేదా అంబసముద్రం యూనిట్‌తో సహా గోయింగ్ కన్సర్న్‌గా కార్పొరేట్ రుణగ్రహీతను విక్రయించడానికి పూర్తి హక్కును కలిగి ఉంటాడు. మరింత స్పష్టత కోసం దయచేసి ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రాన్ని చూడండి.
6) బిడ్ సంబంధిత పత్రాలు సూచించిన ఫార్మాట్లలో ఇ-మెయిల్ ద్వారా సమర్పించబడతాయి మరియు అసలైన వాటి యొక్క హార్డ్ కాపీలు లిక్విడేటర్ కార్యాలయానికి పంపబడతాయి.
7) ఉద్దేశించిన బిడ్డర్లు తమ బిడ్‌ను సమర్పించే ముందు, ఆస్తి టైటిల్, స్థానిక పన్నుల బకాయిలు, విద్యుత్ మరియు నీటి ఛార్జీలు, నిర్వహణ ఛార్జీలు, ఏదైనా ఉంటే, వారి స్వంత ఖర్చులతో ఆస్తిని తనిఖీ చేసి తమను తాము సంతృప్తి పరచుకోవాలి.
8) అన్ని బిడ్ డాక్యుమెంట్‌లతో పాటు రీఫండబుల్ పార్టిసిపేషన్ డిపాజిట్ మనీగా రూ.10 లక్షలతోసహా ఇఓఐ సమర్పణ యొక్క చివరి తేదీ: **శనివారం, 4 మే, 2024**
9) ధరావత్తుని సమర్పించడానికి చివరి తేదీ: **గురువారం, 16 మే, 2024 లేదా** అంతకు ముందు
10) **ఇ-వేలం తేదీ & సమయం: శనివారం, 18 మే 2024 మ.3:00గం.ల నుండి 5:00గం.లవరకు, 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో**
11) డిపాజిట్ చేసిన ధరావత్తు మరియు లాగిన్ ఐడి&పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో సహాయం కావాల్సిన ఆసక్తిగల దరఖాస్తుదారుడు లిక్విడేటర్ ఆఫీసులో 080-2390 2344లో సంప్రదించవచ్చు లేదా jp.empee@gmail.com లేదా plan@psri.in వద్ద ఇమెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

తేది: శనివారం, 20 ఏప్రిల్, 2024
ప్రదేశం: బెంగళూరు

పంకజ్ శ్రీవాస్తవ
లిక్విడేటర్-ఎంపీ షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్
ఆఫీస్: నెం.58, 3వ క్రాస్, వినాయక్ నగర్, హెబ్బల్, బెంగళూరు 560024
Reg No: IBBI/IPA-001/IP-P00245/2017-18/10474
ఏఎఫ్ఏ 16/11/2024 వరకు చెల్లుతుంది
080 2390 2344| ip.empee@gmail.com | psri@live.com | www.psri.in/escl/

homefirst
We'll take you home

Home First Finance Company India Limited,
CIN: L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం- (రూల్ 8(6) క్రింద నోటీసు)
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (హోమ్ ఫస్ట్) యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, మాము మీచేత చెల్లించాల్సిన బకాయి మొత్తాలతో సంబంధించి ప్రాతిపదికన సెక్షన్ 13(4) యొక్క నియమాలలో, షెడ్యూలు ఆస్తిని స్వాధీనంచేసుకున్నాము. దయచేసి దిగువ పేర్కొన్న తేదీ నాటి మా నోటీసును పరిశీలించండి, ఏవైతే పేర్కొన్నట్లు రిజర్వు ధరను నిర్ణయించుట ద్వారా దినపత్రికల్లో వేలం ప్రకటనను మేము ప్రచురిస్తున్నామని తెలియజేస్తున్నాము.
వేలం షెడ్యూలు పేర్కొన్న తేదీన ఉంటుంది. ఏదేని బిడ్డరు లేని కారణంగా వేలం విజయవంతం కాలేదు.
ప్రజలకు తెలియజేయబడుచున్నది ఏమనగా, షెడ్యూలులో పేర్కొన్నట్లు సెక్యూర్డ్ ఆస్తులను కంపెనీ కి గల బకాయి మొత్తాలను రాబట్టుటలో కంపెనీ అంగీకరించిన నియమాల ప్రకారం ప్రైవేట్ ట్రీటి ద్వారా **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన అమ్మకంకు అందుబాటులో ఉంటాయి. అందుకుగాను, దాని క్రింద రూపొందించిన రూల్స్ మరియు సదరు చట్టం యొక్క నియమాలలో, మేము ఈ నోటీసు జారీచేసి, ఈ నోటీసు తేదీ నుండి 15 రోజుల్లోగా కంపెనీకి బకాయిగల మొత్తాలను మీరు చెల్లించుటకు ఈ ప్రకటన జారీచేయబడుచున్నది మరియు షెడ్యూలులో పేర్కొనబడిన ఆస్తులను తిరిగి స్వీకరించండి, విఫలం చెందిన ఏదైతే బకాయిలను చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, ఆస్తులు విక్రయించబడుతాయి. తీవ్రంగా సదరు చట్టం లేదా ఏదేని ఇతర చట్టం క్రింద కంపెనీకి అందుబాటులోగల ఏదేని ఇతర హక్కులకు పక్షపాతంలేకుండా ఈ ప్రకటన ఇవ్వబడుచున్నది. ఆసక్తిగల పార్టీలు వారి ఆఫర్లను దాఖలుచేయుట కొరకు మరియు తదుపరి వివరాలు/ సందేహాల కొరకు అధీకృత అధికారిని సంప్రదించవచ్చును.
సార్ఫసీ యాక్ట్/ రూల్స్ యొక్క నియమాలతో అనుసరించి అమ్మకం ఉంటుంది.

క్ర. సం.	ఖాతాదారు/హామీదారుల పేరు	ఆస్తి / ఆస్తి యజమాని వివరాలు	డిమాండ్ నోటీసు నాటికి బకాయి మొత్తాలు (రూ)	అమ్మకపు ప్రకటన తేది	దినపత్రిక	ఇ-వేలం తేది	రిజర్వు ధర (రూ)	అధీకృత అధికారి నం.
1.	మంగళగిరి లింగాచారి, మంగళగిరి రామ్ ప్రకాశ్, మంగళగిరి హేమావతి	ఇంటి డోర్ నం. 404-1ఎ, ప్లాట్ నం.24, నందిగామ శివారు, రామకృష్ణాపురం, సత్తెనపల్లి మండలం, ఎన్ఆర్ఒ సత్తెనపల్లి జిల్లా, గుంటూరు, ఆం.ప్ర.-522403.	8,09,763	18-03-2024	ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్, ప్రజాశక్తి (ఆంగ్లం + తెలుగు)	18-04-2024	7,86,650	9052106190
2.	చేగు లలిత స్రావణి, చేగు రమేశ్ బాబు	ఆర్.ఎస్.నం.96, డోర్ నం.75-10-15 దగ్గర, భవానిపురం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ ఎస్ఆర్ఒ, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆం.ప్ర.-520012.	17,63,923	18-03-2024	ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్, ప్రజాశక్తి (ఆంగ్లం + తెలుగు)	18-04-2024	15,23,970	9491222189

సార్ఫసీ యాక్ట్, 2002 క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన
రుణగ్రహీత/ హామీదారులు ఇందుమూలంగా గమనించాల్సింది ఏమనగా, ఈ నోటీసు తేదీ నుండి 15 రోజుల్లోగా అప్‌టు డేట్ వడ్డీ& అన్సిలరీ వ్యయాలుతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లు మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది.

తేది: 20.04.2024, ప్రదేశం: గుంటూరు, విజయవాడ. **సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్.**

AXIS BANK LIMITED
రీటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో యుటిఐ బ్యాంక్ లిమిటెడ్ గా పేర్కొనబడినది) "త్రిశూల్", సమర్తెశ్వర్ గుడి ఎదురు, లా వద్ద గార్డెన్, ఎలిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006 వద్ద దీని నమోదిత కార్యాలయం ఉంది. ఇతర ప్రదేశాలలో ఉన్న దీని శాఖా కార్యాలయం డో.నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు :

క్ర సం.	దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారు, హామీదారుల పేరు మరియు చిరునామా	బాకీ రూ.లలో	తనఖాకు సమానంగా ఆఫర్ చేయబడిన ఆస్తులు మరియు స్వాధీనత తేది
2	**1) శ్రీ.బొబ్బిలిపాటి సుధాకర్,** తండ్రి. బొబ్బిలిపాటి జోసెఫ్, ఫ్లాట్ నం.202, 2వ అంతస్తు, మౌర్య హోమ్స్, 1వ లైన్, శ్యామల నగర్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **ఇక్కడ కూడా :** శ్రీ.బొబ్బిలిపాటి సుధాకర్, తండ్రి. బొబ్బిలిపాటి జోసెఫ్, ఫ్లాట్ నం.302, వీరాంజనేయ రెసిడెన్సీ, 2వ లైన్, శ్యామలా నగర్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **ఇక్కడ కూడా** : శ్రీ.బొబ్బిలిపాటి సుధాకర్ (ప్రొప్రైటర్), కేరాఫ్.శ్రీ.సుధాకర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ, డో.నం.3-14-77, రైల్వే డిఆర్ఎమ్ కార్యాలయం రోడ్డు, పట్టాభిపురం, వార్డు నం.31, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **2. శ్రీమతి.ఉదయశ్రీ,** భర్త. బొబ్బిలిపాటి సుధాకర్, ఫ్లాట్ నం.202, 2వ అంతస్తు, మౌర్య హోమ్స్, 1వ లైన్, శ్యామలా నగర్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **ఇక్కడ కూడా** : శ్రీమతి. ఉదయశ్రీ, భర్త. బొబ్బిలిపాటి సుధాకర్, ఫ్లాట్ నం.302, వీరాంజనేయ రెసిడెన్సీ, 2వ లైన్, శ్యామలా నగర్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **డిమాండ్ నోటీసు తేది: 29-01-2024** ఎల్ఎఎన్ ఎకౌంట్ నెం. **PCR006904481357 & ECR006905389678**	**రూ. 84,74,078.65/-** (ఎనభై నాలుగు లక్షల డెభై నాలుగు వేల డెభై ఎనిమిది రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే)	అంశం నం.1 డాక్యుమెంట్ నం.2939 ప్రకారం : గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, (గుంటూరు సిటీ పట్టాభిపురం, 2వ లైన్) నల్లపాడు గ్రామం, డో.నం.లు.55/ఎ, 55/బి1ఎ, 55/బి3ఎ, 55/బి3బి, 56/1ఎ, 56/1బి, 56/1డి, 56/1ఇ, 56/2, 57/ఎ, 57/బి2 మరియు 58/ఎ2 సైట్ విస్తీర్ణం 78 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : మున్సిపల్ రోడ్డు 25'.06", దక్షిణం : ఎ.రామారావుకు చెందిన ఆస్తి 33'.09", పడమర : ఫ్లాట్ నం.బి1-68 25'.03", ఉత్తరం : బి.ఉదయశ్రీకి చెందిన ఆస్తి 23'.03", అంశం నం.2 : గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, (గుంటూరు సిటీ పాత పట్టాభిపురం, 2వ లైన్) నల్లపాడు గ్రామం, డో.నం.లు. 55/ఎ, 55/బి1ఎ, 55/బి2, 55/బి3ఎ, 55/బి3బి, 56/1ఎ, 56/1బి, 56/1సి, 56/1డి, 56/1ఇ, 56/2, 57/ఎ, 57/బి2, మరియు 58/ఎ2 సైట్ విస్తీర్ణం 31 1/2 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : మున్సిపల్ రోడ్డు 14'.00", దక్షిణం : బి.సుధాకర్‌కు చెందిన ఆస్తి 23'.03", పడమర : ఫ్లాట్ నం.బి1-68- 13'.03", ఉత్తరం : బి1-45ఐ కి చెందిన ఆస్తి 18'.00". పై రెండు అంశములు కలిగి ఉన్న 109 1/2 చ.గ.లు. రెసిడెన్షియల్ ఇల్లు. **లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 18.04.2024**

తేది: 20.04.2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank | **బ్రాంచ్ ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే,
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	మెడిటెక్ ఫార్మా, బోలిశెట్టి వెంకటేష్ & బోలిశెట్టి శ్యామల/ 40/ఏ-1, 41, నరసరావుపేట మెడికల్ కాంప్లెక్స్ విజయవాడ గుంటూరు-522601/ 067905019221 & 067955000040.	ఎస్.ఆర్.ఓ. & డి.ఆర్.ఓ.నరసారావుపేట్, మరియు దీని రెవెన్యూ గ్రామంలోని సైట్ యొక్క డోర్ నెం.40/ఏ1 ఎక 1.79 సెంట్లు, డోర్ నెం.41 ఎక 2.11 సెంట్లు పూర్తి విస్తీర్ణం ఎక 3.90 సెంట్లు మరియు అందులోని ఎక 1.52 3/4 ఇంటి ప్లాట్ల విస్తీర్ణంలో వాసవీనగర్ యొక్క పేరున మరియు శీర్షికన పేర్కొనబడినవి మరియు అందులో ప్లాట్ నెం.1కి సంబంధించి 206.94 చ.గ.ల విస్తీర్ణపు సైట్ మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో పేర్కొన్నట్లుగా మరియు సరిహద్దులు మరియు ఐదు సంవత్సరాల క్రితం డాక్యుమెంట్ తేది ద్వారా 1700చ.అ.ల ప్లింత్ ఏరియాలోపు నిర్మించిన ఆర్‌సిసి దాబా (206.94చ.గ.ల విస్తీర్ణపు ఏరియా: ఉత్తరం: ప్లాట్ నెం.2 & ఉమ్మడి గోడ-74.6, దక్షిణం: డోనర్ యొక్క మిగతా స్థలం, తూర్పు: 30.0అ.ల వెడల్పురోడ్డు-25.0అ.లు, పడమర: ఎస్&బి మెడికల్ కాంప్లెక్స్-25.0అ.లు. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 16 ఏప్రిల్, 2024.	December 20, 2023 Rs. 87,14,622.00	గుంటూరు
2.	శ్రీ వైష్ణవి ఏజెన్సీస్, ప్రశాంతి కొల్లా, సతీస్ ఇనవోలు & కనకదుర్గ ఇనవోలు/ డోర్ నెం. 10-1582, డోర్ నెం.114, 115 నరసరావుపేట రెవెన్యూ గుంటూరు, ఆంధ్రప్రదేశ్ గుంటూరు-522601/ 067905021235.	ఎస్.ఆర్.ఓ. & డి.ఆర్.ఓ.నరసారావుపేట్, రెవెన్యూ ఏరియా సరస్వతి శిశు మందిర్‌కు దక్షిణం వైపు, ఇస్సాపాలెం గ్రామపంచాయతీ, రెవెన్యూ డోర్ నెం.114 ఎక 2.30 సెంట్లు, డోర్ నెం.115 ఎక 3.34 సెంట్లు, పూర్తి విస్తీర్ణం ఎక 5.64 సెంట్లు ఇందులో 242.24చ.గ.ల ఇంటి సైట్ విస్తీర్ణం మరియు దానిలోని కొంతది 16 సంవత్సరాల క్రితం నిర్మాణాలతో మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో పేర్కొన్నట్లుగా మరియు సరిహద్దులు మరియు (సేల్ డీడ్ నెం.6071/ 2019 ప్రకారం విస్తీర్ణపు ఏరియా: సరిహద్దులు: ఉత్తరం: బజార్ హద్దు:55.0 లింకులు, దక్షిణం: బెల్లి డెనియల్ నర్రె పుష్పరాణి స్థలం-55 లింకులు, తూర్పు: సయ్యద్ అహ్మద్ జానీ గోరే సైటు-91.0 లింకులు, పడమర: బండ శ్రీనివాస రావు సైటు-91.0 లింకులు. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 16 ఏప్రిల్, 2024.	December 20, 2023 Rs. 59,57,464.00/-	గుంటూరు

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: ఏప్రిల్ 20, 2024
ప్రదేశం: గుంటూరు
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

సిక్కింలో సార్వత్రిక ఎన్నికల తొలి దశలో పాల్గొన్న ఓటర్లు. శుక్రవారం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీలకూ ఎన్నికలు జరిగాయి.

మహమ్మారుల పీచమణిచిన శైలజ టీచర్

- కేరళ ఆరోగ్య మంత్రిగా కరోనా కట్టడిలో ప్రపంచానికే ఆదర్శం
- లోక్‌సభ ఎన్నికల్లో వడకర నుంచి సిపిఎం తరపున పోటీ

జె.జగదీష్

కేరళను ఒక్కటిగా నిలబెట్టిన, తన పరిపాలనా దక్షతతో నిపా, కరోనా వంటి మహమ్మారుల కట్టడికి మంత్రిగా శైలజ టీచర్ చేసిన కృషి ఐక్యరాజ్యసమితి సహా ప్రపంచం యావత్తూ ఆకర్షించింది. శభాష్ అనిపించుకుంది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కేరళలో ప్రతిష్టాత్మక వడకర నియోజకవర్గం నుంచి ఎల్‌డిఎఫ్ తరపున సిపిఎం నుంచి బరిలోకి దిగారు. మహమ్మారులపై పోరాటంలో విజయం సాధించినట్లుగానే ఎన్నికల్లో ప్రత్యర్థులను మట్టికరిపించేందుకు సిద్ధమయ్యారు. కరోనా ఆపద కాలంలో కేరళ మనుగడకు మార్గనిర్దేశం చేసినందుకు దేశం హృదయం నిండా నింపుకున్న పేర్లలో కెకె శైలజ పేరు ఒకటి. పరిచయం అవసరం లేని ఈ మహిళా నాయకురాలు. ఎల్‌డిఎఫ్ కేరళ ప్రభుత్వ సారథి, ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రభుత్వంలో ఆరోగ్య, సామాజిక న్యాయం, మహిళా శిశు అభివృద్ధి శాఖల మంత్రి కెకె శైలజ. ఆమె మంత్రిగా ఉన్నప్పుడు నిపా, కోవిడ్ మహమ్మారిపై పోరాడడంలో సైన్స్ ఉపాధ్యాయురాలుగా నైపుణ్యంతో ముందుకుసాగడం దేశానికి ప్రియమైన వ్యక్తిగా మార్చింది. 2020లో వోగ్ మ్యాగజైన్ చేత లీడర్ ఆఫ్ ది ఇయర్‌గా గౌరవించబడ్డారు. అదే ఏడాది రేడియో ఆసియాకు న్యూస్ యాంకర్‌గా మారారు. మెడికల్ యూనివర్శిటీ ఆఫ్ మోల్డోవా విజిటింగ్ ప్రొఫెసర్ హోదాతో సత్కారం అందుకున్నారు. దీనితో పాటు, ఐక్యరాజ్యసమితి సహా ప్రతిష్టాత్మక గుర్తింపులు, అవార్డులను కేరళ అందుకుంది. జీవనశైలి వ్యాధి నియంత్రణకు ఐక్యరాజ్యసమితి అవార్డ్, నిపా వైరస్ నివారణకు అంతర్జాతీయ గుర్తింపు, కోవిడ్ నివారణకు నీతి ఆయోగ్ ప్రశంసలు, ఆరోగ్య సూచీలో మొదటి స్థానం, వికలాంగుల సాధికారత కోసం జాతీయ అవార్డు రాష్ట్రం సాధించిన విజయాల్లో ఉన్నాయి.

రాష్ట్ర చరిత్రలో అత్యధిక మెజార్టీ

2021లో కేరళ అసెంబ్లీ చరిత్రలోనే అత్యధిక మెజారిటీని శైలజకు ప్రజలు అందించారు. మట్టనూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 60,963 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రస్తుతం మట్టన్నూరు ఎమ్మెల్యేగా, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలుగా, ఐద్వా అఖిల భారత ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమాలతో ప్రజాక్షేత్రంలో క్రియాశీలకంగా మారారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా, మహిళా సంఘం కన్నూర్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, అఖిల భారత సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. స్త్రీశబ్దం పత్రికకు సంపాదకురాలిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. మట్టనూర్‌లోని పజస్సిరాజా కళాశాల నుండి గ్రాడ్యుయేషన్, విశ్వేశ్వరయ్య కళాశాల నుండి బిఈడి చేశారు. ఆమె శివపురం హైస్కూల్‌లో సైన్స్ టీచర్‌గా పనిచేసి, పూర్తికాలం రాజకీయాల్లో పని చేసేందుకు ఉద్యోగ విరమణ చేశారు.

అసెంబ్లీకి నాలుగు తడవలు

1996లో తొలిసారిగా కూతుపరం నుంచి భారీ మెజారిటీతో శాసనసభలో అడుగు పెట్టారు. 2006లో పెరవూరు నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. 2016లో యుడిఎఫ్ నుంచి కూతుపరం నియోజకవర్గాన్ని తిరిగి కైవసం చేసుకున్నారు. ఆ ఎన్నికల్లో 12,291 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆరోగ్యం - సామాజిక న్యాయం - మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రిగా పని చేశారు. 2021లో చారిత్రాత్మక మెజారిటీతో మట్టనూర్ నుంచి శాసనసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. శైలజ 1956 నవంబర్ 20న ఇరిట్టి మటంకి చెందిన కె కుందన్, కెకె శాంత దంపతులకు జన్మించారు. మట్టనూర్ పజాస్సీలో నివాసం ఉంటారు. ఆమె భర్త కె భాస్కరన్, మట్టన్నూరు మున్సిపల్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్, సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు. వారికి ఇద్దరు పిల్లలు శోభిత్, లసిత్.

కొత్త ఓటర్లలో 70 శాతం మంది

లేబర్ ఫోర్స్‌కు వెలుపలే

న్యూఢిల్లీ : 2024- లోక్‌సభ ఎన్నికల్లో 18.2 లక్షల మంది మొదటిసారి ఓటు వేయనున్నారని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. దేశవ్యాప్త ఓటర్ల శాతంలో వీరిది 29.7 శాతమని పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) తెలిపింది. సర్వే ప్రకారం... ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్న ఓటర్లలో సుమారు 70 శాతం లేబర్ ఫోర్స్ (కార్మిక శక్తి)కి వెలుపల ఉన్నారు. కొద్దిశాతం మంది మాత్రమే పని చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. 17 సంవత్సరాల వయసు గల వారు 18.6 శాతం, 18 సంవత్సరాల వయసు గలవారు 28.5 శాతం, 19 ఏళ్ల వయసు గలవారు 31.3 శాతం మాత్రమే ఉద్యోగం కానీ, లేదా ఏదైనా పని చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తొలి ఓటర్లు (18-19 వయస్కులు) పనికి దూరంగా ఉండడానికి ప్రధాన కారణం వారు చదువుకునేందుకు ఆసక్తి చూపడమే. ఈ విషయంలో పురుషులు మహిళలను పరిశీలిస్తే తేడా కనిపిస్తోంది. పురుషులు 95 శాతం మంది చదువుకోవడానికి ఇష్టపడుతూ, పనికి దూరమైతే.. ఇది మహిళల్లో 65 శాతం మాత్రమే. ఇక ఎస్‌టిలలో చదువుకునే యువత 67 శాతం.

త్రిపురలో బిజెపి భారీ రిగ్గింగ్

అగర్తల: తొలి విడతలో పశ్చిమ త్రిపుర లోక్‌సభ స్థానానికి శుక్రవారం జరిగిన ఎన్నికలో బిజెపి పెద్దయెత్తున రిగ్గింగ్‌కు పాల్పడినట్లు ప్రతిపక్షాలు ఆరోపించాయి. పలు చోట్ల బిజెపి రిగ్గింగ్, హింసాత్మక ఘటనలకు పాల్పడినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. బిజెపీ మద్దతు ఉన్న గూండాలు ప్రతిపక్షాల పోలింగ్ ఏజెంట్లపై దాడి చేసి పోలింగ్ బూత్‌లను ఆక్రమించారని, ఎన్నికలను ప్రహసనంగా మార్చారని సిపిఎం బలపరిచిన కాంగ్రెస అభ్యర్థి ఆశిష్ కుమార్ సాహా ఆరోపించారు. ఇంత జరుగుతున్నా కేంద్ర బలగాలు చేష్టలుడిగినట్లు వ్యవహరించాయని ఆయన విమర్శించారు. పశ్చిమ త్రిపురలోని ఉదయ్‌పూర్, బిలోనియా, సోనామురా సహా పలు ప్రాంతాల నుంచి పోలింగ్ ఏజెంట్లపై దాడులు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిస్థితి మరీ దారుణంగా ఉందని ఆశిష్ కుమార్ సాహా ఆరోపించారు. రిటర్నింగ్ అధికారి విశాల్ కుమార్, ఎస్పీ కిరణ్ కుమార్‌లతో మాట్లాడి సంఘటనా స్థలంలో పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాహా ఆరోపణలను బిజెపి తోసిపుచ్చింది.

బిజెపిపై రాజస్థాన్ రైతు ఆగ్రహం

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

రాజస్థాన్ లో రైతులు బిజెపి పట్ల ఆగ్రహంగా ఉన్నారు. వ్యవసాయ సమస్యలతో సతమతమవుతున్న రైతులు వచ్చే ఎన్నికల్లో తమ సమస్యలను ప్రధాన అజెండా చేయాలంటున్నారు. రబీ కోత అనంతరం రైతు అమర్‌చంద్ వచ్చే సీజన్ సాగుకు భూమిని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యాడు. ట్రాక్టర్ మీదినుంచే తన వ్యవసాయ అనుభవాన్ని అమర్‌చంద్ పంచుకున్నారు. గోధుమ రబీ పంట. క్యాబేజీ, కాలీఫ్లవర్, టమోటాలు వంటి కూరగాయలు ఉన్నాయి. ఖరీఫ్‌లోకి ప్రవేశించినప్పుడు, గోధుమల స్థానంలో సజ్జలు వేస్తారు. వ్యవసాయం లాభసాటి కాదా? అన్న ప్రశ్నకు అమర్‌చంద్ నవ్వారు.

వ్యవసాయ సమస్యలపై ఆయన చర్చించారు... మద్దతు ధర ప్రధాన సమస్య. కొత్తగా రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన బిజెపి ప్రభుత్వం గోధుమల మద్దతు ధరను రూ.2,400కు పెంచింది. కానీ మండి (ధాన్యం మార్కెట్)లో క్వింటాల్‌కు రూ.2,000 కూడా రావడం లేదు. ప్రైవేట్ గుత్తాధిపత్య సంస్థలు సీజన్‌లో ధరలను తగ్గిస్తాయి. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం రైతుకు కనీసం రూ.2,700 రావాలి. అమ్మకాలు రూ.700 నష్టాల్లో సాగుతున్నాయి. సాగు ఖర్చు రోజురోజుకూ పెరుగుతోంది. ఈ సీజన్‌లో కూరగాయలకు మంచి ధరలు లభించడం వల్లనే మేము కొంతైనా నిలదొక్కుకోగలుగుతున్నాం. రెండు నెలల క్రితం వరకు ఆవాలు క్వింటాల్ రూ.8 వేలు పలికింది. కానీ ప్రస్తుతం పంట చేతికొచ్చే దశలో ధర రూ.4,500కు పడిపోయింది. ఇతర పంటలదీ ఇదే పరిస్థితి.

కిసాన్ నేత అమ్రారాం

అమ్రారామ్ రైతులకు ఎందుకు ఆమోదయోగ్యమైన వ్యక్తో కిసాన్ సభ జిల్లా ప్రధాన కార్యదర్శి సాగర్ కచ్రియా వివరించారు. 2005 - 17లో మొదట సికార్‌లో, ఆ తరువాత రాజస్థాన్ మొత్తం వ్యాపించిన ఆందోళనలు దీనికి కారణం. వ్యవసాయ అవసరాల కోసం వినియోగించే విద్యుత్ ధరలను పెంచడమే మొదటి ఆందోళనకు కారణం. అప్పుడు బైరాన్ సింగ్ షెకావత్ నేతృత్వంలోని బిజెపి అధికారంలో ఉంది. తొలుత ఆందోళనను అణిచివేసేందుకు ప్రయత్నించారు. కాల్పుల్లో రైతులు చనిపోయారు. చివరకు రైతుల ఉద్యమం సఫలమైంది. పెంచిన ఛార్జీలను వెనక్కి తీసుకున్నారు. అప్పటి నుండి, రాజస్థాన్‌లో వ్యవసాయ విద్యుత్ ధరలు పెంచలేదు.

రుణ మాఫీ

వ్యవసాయ రుణాల మాఫీ డిమాండ్ ప్రధానంగా 2017లో ముందుకొచ్చింది. అందులోనే మద్దతు ధర సహా సమస్యలు ఉన్నాయి. సికార్‌లో ప్రారంభమైన ఉద్యమం రాష్ట్రమంతటికీ వ్యాపించింది. సచివాలయాన్ని ముట్టడించిన దరిమిలా అప్పటి వసుంధరరాజె ప్రభుత్వం దిగొచ్చింది. రైతులకు యాభై వేల వరకు ఉన్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన ముగిసింది. కానీ ప్రభుత్వం హామీని వెనక్కి తీసుకోవడంతో 2018 ఫిబ్రవరిలో రెండో దశ ఆందోళన ప్రారంభమైంది. ముఖ్యమంత్రి, మంత్రులను రైతులు అడ్డుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం తన అణచివేత చర్యల నుంచి వెనక్కి తగ్గాల్సి వచ్చింది. తొలిసారిగా రాజస్థాన్‌లో యాభై వేల వరకు రైతు రుణాలను మాఫీ చేసే పరిస్థితి ఏర్పడింది. దాంతో అమ్రారామ్ రైతుల్లో తిరుగులేని నాయకుడిగా మారారని సాగర్ అన్నారు.

నీటి సమస్య

సికార్ ప్రాంతంలో నీటి సమస్య ఉంది. కాలువ నీరు ఇక్కడికి చేరదు. గొట్టపు బావులపైనే ఆధారపడుతున్నారు. సికార్‌లోని ఎనిమిది బ్లాకుల్లో ఆరింటిలో నీటి కొరత తీవ్రంగా ఉంది. ప్రతి సంవత్సరం బోరు లోతు పెంచాలి. 10 ఏళ్ల క్రితం 200 అడుగుల లోతు ఉన్న బోరుబావి ప్రస్తుతం 350 అడుగుల లోతుకు చేరింది. చాలా చోట్ల 400 అడుగుల తర్వాత రాతిగా ఉంటుంది. దాంతో సాగునీరు నిలిచిపోతుంది. యమునా కాలువ ద్వారా నీరు తెస్తామని బిజెపి హామీ ఇచ్చింది. కానీ హర్యానాలోని బిజెపి ప్రభుత్వం మాత్రం నీటిని విడుదల చేయటం లేదని అమర్ చంద్ సమస్యలను వివరించారు. ఎన్నికల గురించి ప్రశ్నించగా.. ఇండియా ఫోరంకే ఓటేస్తానని బదులిచ్చారు. అమ్రారామ్ రైతుల అభ్యర్థి అని తెలిపారు. పంటలకు సరైన మద్దతు ధర ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం మోసం చేస్తోందని అమరచంద్ అన్నారు. వ్యవసాయ సమస్యలు ఒక్క సికార్‌కే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని ఇతర వ్యవసాయ ప్రాంతాలలో కూడా సమస్యలు బానే ఉన్నాయి. మద్దతు ధరల సమస్యను లేవనెత్తుతూ రైతులు ఇటీవల ఢిల్లీకి పాదయాత్ర చేశారు. రాష్ట్ర లక్షలాది మంది రైతులు మోడీ సర్కారు తెచ్చిన నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక పోరాటంలో పాల్గొన్నారు.

సుందర్‌గఢ్ ఎన్నికల బరిలో ఒలింపియన్

ఒలింపియన్ దిలీప్ టిర్కీ హాకీ మైదానం నుండి ఎన్నికల యుద్ధ మైదానంలో అడుగుపెట్టారు. ఆయన తన రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఒడిశాలోని సుందర్‌గఢ్ (ఎస్‌టి) లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజూ జనతాదళ్ (బిజెడి)అభ్యర్థిగా దిలీప్ టిర్కీ పోటీ చేస్తున్నారు. అతని జూనియర్ భారత హాకీ జట్టు మాజీ కెప్టెన్,2007 ఆసియా కప్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌ను విజేతగా నిలిపిన ప్రబోధ్ టిర్కీని సుందర్‌గఢ్ జిల్లాలోని తల్సారా (ఎస్‌టి) అసెంబ్లీ సెగ్మెంట్ నుండి కాంగ్రెస్ తన అభ్యర్థిగా ప్రకటించి, ఆదివారం నాడు ఆయనను మార్చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రబోధ్ టిర్కీ స్థానంలో ఫ్రీలాన్స్ జర్నలిస్టు దేవేంద్ర భిత్రియాను బరిలోకి దించుతున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. 39ఏళ్ల ప్రబోధ్ టిర్కీ ఎయిరిండియాలో ఉద్యోగానికి రాజీనామా చేసి 2023 సెప్టెంబరులో కాంగ్రెస్‌లో చేరారు. ఏప్రిల్2న విడుదలజేసిన జాబితాలో ఆయనను అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్, ఇంతలోనే తన వైఖరిని మార్చుకుంది. తనకు పార్టీ టికెట్ ఇవ్వనప్పుడు తన పేరును ఎందుకు మొదట జాబితాలో వెల్లడించారని ప్రబోధ్ టిర్కీ ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నకు రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ శరత్ పట్నాయక్ నుంచి ఎలాంటి సమాధానం లేదు. తల్సారా కాంగ్రెస్‌కు మంచి పట్టున్న నియోజకవర్గాల్లో ఒకటి. 1974-2019 మధ్య ఓ డజనుసార్లు ఎన్నికలు జరగ్గా తొమ్మిదిసార్లు కాంగ్రెస్ ఇక్కడ గెలిచింది. అదలా ఉంచితే " ఒడిశాలో హాకీ క్రీడకు పుట్టినిల్లుగా సుందర్‌గఢ్ పేరొందింది. గిరిజనుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఈ జిల్లాలో హాకీ అనేది అక్కడి ప్రజల జీవన విధానం. అక్కడి పిల్లలు హాకీ స్టిక్‌తో నడవడం ప్రారంభిస్తారు . ఈ ఆటకు అక్కడ ప్రజల్లో ఉన్న క్రేజు అటువంటిది. అందుకే కాబోలు బిజెడి ఈ లోక్‌సభ స్థానానికి హాకీ దిగ్గజం దిలీప్ టిర్కీని ఎంపిక చేసింది. 46 ఏళ్ల దిలీప్ టిర్కీ సుందర్‌గఢ్ లోక్‌సభ స్థానంలో మాజీ కేంద్ర మంత్రి, బిజెపి సిట్టింగ్ ఎంపీ జుయల్ ఓరమ్‌పై పోటీ చేస్తున్నారు. "దిలీప్ బరిలో ఉండటం మంచిదే. అతను కచ్చితంగా హాకీ ఫీల్డ్‌లో మాస్టర్, కానీ నేను రాజకీయాల్లో అనుభవజ్ఞుడైన ఆటగాడిని,"అని అంటాడు ఐదుసార్లు ఎంపీగా గెలిచిన ఓరమ్, సుందర్‌గఢ్ లోక్‌సభ స్థానాన్ని బిజెపి ఈసారి కూడా నిలుపుకుంటుందన్న ధీమాతో ఆయన ఉన్నారు. 400కి పైగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన తర్వాత 2010లో హాకీకి రిటైర్మెంట్ ప్రకటించిన దిలీప్, మాజీ రాజ్యసభ ఎంపీ కూడా, గిరిజనుల కోసం బిజెడి పభుత్వం చేసిన మంచి పనులతో పాటు ముఖ్యమంత్రి నవీన్‌కు ఉన్న ప్రజాదరణ ఎన్నికల్లో గెలవడానికి దోహదపడుతుందన్న విశ్వాసాన్ని దిలీప్ టర్కీ వ్యక్తం చేశాడు. 2014లో సుందర్‌గఢ్ లోక్‌సభ స్థానంలో ఓరమ్ , దిలీప్ ఇద్దరూ ముఖాముఖి తలపడ్డారు, అప్పుడు బీజేపీ అభ్యర్థి 18,829 ఓట్ల తేడాతో గెలుపొందారు. పది సంవత్సరాల విరామం తర్వాత, టిర్కీ , ఓరమ్ మళ్లీ ముఖాముఖి తలపడుతున్నారు. ఈ ఎన్నికల్లో బిజెడి వ్యూహం ఎలా ఉండాలనేదానిపై దిలీప్ కసరత్తు ప్రారంభించగా, ఓరమ్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటిస్తున్నాడు. దిలీప్ , ఓరమ్ ఇద్దరూ గిరిజన సమాజానికి చెందినవారు. సుందర్‌గఢ్ లోక్‌సభ స్థానాన్ని బిజెడి ఎన్నడూ గెలుచుకోలేదు, కాంగ్రెస్ లేదా బిజెపి ఈ స్థానాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్నాయి. ఓరమ్ 1998, 1999, 2004, 2014, 2019లో ఈ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. సుందర్‌గఢ్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో, బిజెడికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండగా, బిజెపికి ముగ్గురు, కాంగ్రెస్ , సిపిఎంలకు ఒక్కో సీటు ఉన్నాయి.

ఓటు బుల్లెట్ కన్నా శక్తివంతమైంది : శివ కార్తికేయన్

చెన్నై : ఓటు బుల్లెట్‌కన్నా శక్తివంతమైనదని ప్రముఖ కోలీవుడ్ నటుడు శివకార్తికేయన్ అన్నారు. తొలిదశ పోలింగ్‌లో భాగంగా శుక్రవారం శివకార్తికేయన్ వలసరవక్‌లోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఓటు మనందరి హక్కు, ఓటు వేయడం మన విధి, తొలిసారి ఓటు వేస్తున్న వారికి నా అభినందనలు, ఎవరు ఏం చెప్పినా.. మీకు నచ్చిన అభ్యర్థికే మీరు ఓటు వేయండి. హాలిడే కదా అని ఇంట్లో ఉండకండి. అందరూ తప్పక ఓటేయండి.' అని ఆయన అన్నారు.



కలం బాణాలు

చంద్రబాబు వస్తే పథకాలు ఆగిపోతాయి. : జగన్

ప్రతిరోజూ ప్రతిచోట
అదే బటన్ ఫార్ములా
మంచివి కావచ్చుగానీ
వినీ వినీ జనం డీల

చేసినవే చెప్పుకోని
మురిపించుట మేలా?
సవాలక్ష విమర్శలకు
బదులంటూ లేదా?

ఉద్యోగుల బకాయిల చెల్లింపుకై తంటాలు-ప్రజాశక్తి వార్త

ఊరిముందుకొచ్చినాక
ఉరుకులే పెట్టినట్టు
ఈ ఆఖరి ఘట్టంలో
ఏమిటో కనికట్టు

మిడిల్ క్లాసు ఉద్యోగులు
అవుతారా పరాయోళ్ళు
వర్గపోరు పాఠాలతో
పాలించే అయ్యోళ్ళు?

వివేకా హత్య పై మాట్లాడొద్దు.. కోర్టు

వివేకా హత్య పైన
వివాదాలు గప్ చిప్
కోర్టులు చెప్పేదాకా
గొడవలొద్దు చుప్ చుప్

కుటుంబాల కలహాలే
రాష్ట్రానికి సవాలా?
అటూఇటూ ఆవేశపు
రాజకీయ శివాలా?

- తె.ర

రాజన్నదొర ఆస్తులు రూ.2.51కోట్లు

ప్రజాశక్తి - సాలూరు

డిప్యూటి సిఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొర ఆస్తులు రూ.2,51,68,811గా ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. గత ఎన్నికల నాటితో పోలిస్తే పెద్దగా ఆయన స్థిర, చరాస్తుల్లో అనూహ్యమైన మార్పు కనిపించలేదు. 2019 ఎన్నికల నాటి అఫిడవిట్‌లో ఆయనకు బొలేరో, స్కార్పియో వాహనాలు వుండేవి. ఇప్పుడు స్కార్పియో పాటు ఇన్నోవా కారు ఉన్నాయి. 2019 నాటికి రాజన్నదొర స్థిర, చరాస్తుల విలువ రూ.74,29,623. ఇప్పుడు ఆయన పేరిట చరాస్తుల విలువ 1,68,51,249, భార్య రోజమ్మ పేరిట రూ.42,87,279. ముగ్గురు పిల్లల పేరిట సుమారు రూ.15 లక్షలు ఉన్నాయి. స్థిరాస్తి రాజన్నదొర పేరిట రూ.18,63,783, భార్య రోజమ్మ పేరిట రూ.3,54,000, పిల్లల పేరిట రూ.6,12,500 విలువ వున్నట్లు పేర్కొన్నారు.

బొత్స ఆస్తులు రూ.19.76 కోట్లు

- ఆయన పేరిట ఒక కారు, భార్య పేరిట 2 కార్లు
- వారిద్దరి వద్ద 356 తులాల బంగారం

ప్రజాశక్తి- విజయనగరం

రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ వేశారు. ఆయన ఆస్తుల విలువ సుమారు రూ.19.76 కోట్లు అని, 356 తులాలు బంగారం, అప్పులు రూ.4.24 కోట్లు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఆయన పేరిట ఒక కారు, అతని భార్య మాజీ ఎంపి బొత్స ఝాన్సీ పేరిట రెండు కార్లు ఉన్నట్లు వెల్లడించారు. ఆయన పేరిట ఎనిమిది బ్యాంకుల్లో రూ.48,44,218, ఆయన భార్య పేరిట పది బ్యాంకుల్లో రూ.44,22,552 నగదు ఉంది. ఆయన పేరిట 14.18 ఎకరాల భూమి, ఝాన్సీలక్ష్మి పేరిట 11.18 ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. ఆయన వద్ద 31 తులాల బంగారం, ఆయన భార్య పేరిట 325 తులాల బంగారం ఉంది. ఆయన సత్యవిజన్ మీడియాలో రూ.19,56,689 పెట్టుబడిగా పెట్టారు. ఆయన పేరిట పది, ఆమె పేరిట ఎనిమిది ఇంటి స్థలాలున్నాయి. ఆయన పేరిట రెండు, ఆమె పేరిట ఒకటి ఇళ్లు ఉన్నాయి. ఆయన పేరిట చరాస్థి రూపంలో రూ.3,78,32,513, ఆమె పేరిట రూ.4,75,35,148, తాత తండ్రుల నుంచి వచ్చినది రూ.35,04,722గా పేర్కొన్నారు. స్థిరాస్తి విలువ ఆయన పేరిట రూ.6,75,46,000, ఆయన సతీమణి ఝాన్సీలక్ష్మి పేరిట రూ.4,46,90,000 విలువైన ఆస్తులు ఉండగా వారసత్వంగా మరో రూ.1,08,13,150 విలువైన ఆస్తులు ఉన్నట్లు వెల్లడించారు. ఆయన పేరిట రూ.1,92,67,357, ఝాన్సీ పేరిట రూ.2,32,20,212 అప్పుగా చూపించారు. ఆయన పేరిట గరివిడిలో 1.98 ఎకరాల్లో ఒక కమర్షియల్ కాంప్లెక్స్ ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

కుప్పంలో బాబు 'లక్ష్యం నెరవేరేనా..!

- 1989 నుంచి వరుసగా ఏడుసార్లు గెలుపు
- స్థానిక సంస్థల్లో మెజార్టీ సాధించిన అధికార వైసిపి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

పుట్టిన గడ్డపై ప్రతికూలతలు ఉండడంతో చంద్రగిరి నుంచి 1989లో కుప్పంకు వలసొచ్చిన నారా చంద్రబాబునాయుడు ఏకఛత్రాధిపత్యంగా ఏడుసార్లు విజయం సాధించారు. స్వాతంత్ర్యానంతరం తొలినాట కమ్యూనిస్టుల కోటగా ఉన్న కుప్పం అసెంబ్లీ స్థానంలో కాలక్రమేణా రెండుసార్లు కాంగ్రెస్, ఏడుసార్లు టిడిపి జెండాలు ఎగిరాయి. ఇప్పుడు మే 13న



జనరల్ ఎలక్షన్స్ జరుగుతున్నాయి. ఈ నియోజకవర్గం నుంచి ఎనిమిదోసారి వరుసగా టిడిపి నుంచి మాజీ ముఖ్యమంత్రి, సిట్టింగ్ ఎంఎల్ఎ, శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడు బరిలో ఉన్నారు. కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి కేంద్రీకరణ పెరగడంతో ఈసారి 'లక్ష' ఓట్ల మెజార్టీనే లక్ష్యంగా ఈసారి గెలుపొందాలని టిడిపి శ్రేణులకు బాబు పిలుపునిచ్చారు. వైసిపి నుంచి ఎంఎల్‌సి భరత్, కాంగ్రెస్ నుంచి ఆవుల గోపి పోటీలో ఉన్నారు. కుప్పం నియోజకవర్గంలో కుప్పం, రామకుప్పం, గుడిపల్లి, శాంతిపురం మండలాలున్నాయి. మొత్తం ఓటర్లు 2లక్షల 13వేల 145.

క్రమేపి తగ్గుతున్న మెజార్టీ

చంద్రబాబునాయుడుకు 1989లో తొలిగా పోటీ చేసినపుడు 71,607 ఓట్ల మెజార్టీ లభించింది. 1994లో 70వేల మెజార్టీ వచ్చింది. 1999లో 65వేల 687 మెజార్టీ వచ్చింది. 2004లో 59వేల 588 మెజార్టీ వచ్చింది. 2009లో 46,066 మెజార్టీ ఉంది. 2014లో 47,121 మెజార్టీ వచ్చింది. 2019లో 30వేల 722 మెజార్టీ వచ్చింది. 1989 నుంచి చంద్రబాబునాయుడు పోటీచేసిన కుప్పంలో మెజార్టీ పరిశీలించగా గ్రాఫ్ క్రమేపీ తగ్గుతోంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని కుప్పం అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఈ తడవ కచ్చితంగా వైసిపి జెండా ఎగరవేస్తామని మంత్రి పెద్దిరెడ్డి చెప్పగా, చంద్రబాబు మెజార్టీని 'లక్ష్యంగా' తీసుకోవడం గమనార్హం.

తొలుత కమ్యూనిస్టులే

ఉమ్మడి మద్రాస్‌నుంచి రాష్ట్రం విడిపోయిన అనంతరం 1955లో కుప్పం నియోజకవర్గం ఏర్పడింది. అప్పట్లో కమ్యూనిస్టుల అడ్డాగా ఈ నియోజకవర్గం ఉంది. కరువు సమయంలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో గంజి కేంద్రాలను అప్పట్లో నిర్వహించిన చరిత్ర ఉంది. నియోజకవర్గం ఏర్పడిన మొదట్లోనే సిపిఐ నుంచి ఎపి వజ్రవేలుశెట్టి పోటీచేసి స్వల్ప మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి డి.రామబ్రహ్మం చేతిలో ఓటమి పాలయ్యారు. 1962లో ఎపి వజ్రవేలు శెట్టి కాంగ్రెస్‌పై విజయం సాధించారు. తదనంతరం 1989-2019 వరకూ వరుసగా ఏడుసార్లు చంద్రబాబునాయుడు గెలిచారు. తిరిగి ఎనిమిదో సారి విజయం కోసం బరిలో నిలిచారు. చంద్రబాబుపై శాంతిపురం మండలానికి చెందిన ఎం.సుబ్రమణ్యం రెడ్డి మూడుసార్లు పోటీ చేశారు. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో శాంతిపురం జడ్‌పిటిసిగా గెలిచి, ఐదేళ్ల పాటు చిత్తూరు జడ్‌పి ఛైర్మన్‌గా కొనసాగారు. అలాగే ఎంఎల్‌సి భరత్ తండ్రి కె.చంద్రమౌళి చంద్రబాబుతో ఒకసారి పోటీలో ఉన్నారు. కె.చంద్రమౌళి మృతిచెందడంతో భరత్‌కు ఎంఎల్‌సి ఇచ్చారు. ప్రస్తుతం వైసిపి తరపున బరిలో నిలిచారు. ఇటీవల పూతలపట్టులో జరిగిన సిఎం జగన్మోహన్‌రెడ్డి 'సిద్ధం' సభలో అభ్యర్థులను పరిచయం చేస్తూ కుప్పంలో ఎంఎల్‌సి భరత్‌ను ఆదరిస్తే తన క్యాబినెట్‌లో మంత్రిని చేస్తానని ప్రకటించారు.

కోనసీమలో పట్టు కోసం పాట్లు

- అభ్యర్థుల మార్పుతో వైసిపి ముందుకు
- గత వైభవం కోసం టిడిపి పాకులాట
- సీట్లు పెంచుకునే యోచనలో జనసేన





ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పట్టు కోసం పార్టీలు నానా పాట్లు పడుతున్నాయి. అధికార వైసిపి ఇప్పటికే పలుచోట్ల అభ్యర్థులను మార్పు చేసి ఎన్నికల కదనరంగంలోకి దూకింది. టిడిపి మళ్లీ పూర్వవైభవాన్ని అందుకోవాలని చూస్తోంది. రాష్ట్రంలో ఒకేఒక్క స్థానాన్ని సాధించిన జనసేన మళ్లీ ఆ స్థానంతో పాటూ మరోస్థానాన్ని నిలబెట్టుకునేందుకు పావులు కదుపుతోంది. జిల్లాలో మొత్తం 7 అసెంబ్లీ, ఒక పార్లమెంటు స్థానం ఉంది. 2014 ఎన్నికల్లో టిడిపి మొత్త ఏడు స్థానాలను, పార్లమెంటు స్థానాన్ని కైవశం చేసుకుంది. వైసిపి ఘోర పరాభవం పొందింది. అనంతరం 2019 ఎన్నికల్లో వైసిపి విజయఢంకా మోగించింది. ఐదు అసెంబ్లీ, ఒక పార్లమెంటు స్థానాన్ని గెలుచుకుంది. టిడిపిని ఒకే అసెంబ్లీ స్థానానికి పరిమితం చేసింది. అంతటి ఫ్యాన్ గాలిలోనూ మండపేట నుంచి వేగుళ్ల జోగేశ్వరరావు టిడిపి నుంచి గెలుపొందారు. రాజోలులో అనూహ్యంగా జనసేన పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో ఒకే ఒక్క సీటును తన ఖాతాలో వేసుకుంది. రాజోలు నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన రాపాక వరప్రసాదరావు అనంతర కాలంలో వైసిపి గూటికి చేరారు.

అమలాపురం పార్లమెంటు స్థానానికి వైసిపి నుంచి రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, టిడిపి నుంచి లోక్‌సభ మాజీ స్పీకరు బాలయోగి కుమారుడు హరీష్‌మాథూర్ బరిలో ఉన్నారు. హరీష్‌మాథూర్ గతంలో పోటీ చేసి ఓడిపోయారు.

అమలాపురం అసెంబ్లీ స్థానానికి వైసిపి నుంచి మంత్రి పినిపే విశ్వరూప్, టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పోటీలో ఉన్నారు. కోనసీమ అల్లర్లు, అనంతరం కేసుల ఎత్తివేత నేపథ్యంలో విశ్వరూప్ పట్ల దళితుల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముమ్మిడివరంలో వైసిపి నుంచి సిట్టింగు ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్, టిడిపి నుంచి దాట్ల సుబ్బరాజు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి మాజీ జడ్‌పిటిసి పాలెపు ధర్మారావు పోటీలో ఉన్నారు. ధర్మారావు తాళ్లరేవు నియోజకవర్గంలో పట్టున్న వ్యక్తి. కొత్తపేట అసెంబ్లీ స్థానానికి వైసిపి నుంచి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పోటీలో ఉన్నారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ఆయనపై అవినీతి ఆరోపణలు కూడా ఉన్నాయి. రాజోలు అసెంబ్లీ స్థానానికి వైసిపి నుంచి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, జనసేన నుంచి మాజీ ఐఎఎస్ దేవ వరప్రసాదరావు బరిలో ఉన్నారు. పి గన్నవరం అసెంబ్లీ స్థానానికి వైసిపి నుంచి జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జనసేన నుంచి గిడ్డి సత్యనారాయణ పోటీలో ఉన్నారు. ఇక్కడ టిడిపి టికెట్‌ను తొలుత మహాసేన రాజేష్‌కు కేటాయించారు. ఆయన బరిలో నుంచి తప్పుకోవడంతో టికెట్‌ను జనసేకు ఇచ్చారు. టికెట్‌ను స్థానికులకు ఇవ్వకుండా జనసేనకు కేటాయించడంతో టిడిపి శ్రేణుల్లో అసంతృప్తి ఉంది. మండపేటలో వైసిపి నుంచి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, టిడిపి నుంచి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పోటీలో ఉన్నారు. తోట త్రిమూర్తులు స్థానికేతరుడు, పట్టు లేదు. శిరోముండనం కేసు నేపథ్యంలో ఆయన పట్ల దళితుల్లో వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు పోటీలో ఉన్నారు. విభజన అనంతరం కూడా ఆయన పార్టీలోనే కొనసాగారు. పట్టున్న నాయకుడు. రామచంద్రపురం అసెంబ్లీకి వైసిపి నుంచి ఎంపి పిల్లి బోసు కుమారుడు పిల్లి సూర్యప్రకాష్ బరిలో ఉన్నారు. టిడిపి నుంచి వాసంశెట్టి సుభాష్ పోటీలో ఉన్నారు. సుభాష్ తొలిసారి పోటీలో ఉన్నారు. పార్టీ కేడర్ కూడా తక్కువగా ఉండటం ప్రతికూల అంశాలు.

'తోట'ను ఏం చేస్తారు?

శిరోముండనం కేసులో వైసిపి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు 18 ఏళ్ల జైలుశిక్షను విధిస్తూ విశాఖలోని ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులో ప్రత్యేక న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఈ తీర్పుతో కోనసీమ జిల్లాలో వైసిపికి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే దళిత యువకుని హత్యచేసి డోర్ డెలివరీ చేశారనే ఆరోపనలతో వైసిపి ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ వ్యవహారంతో కొంత మంది దళితులు వైసిపికి దూరమయ్యారు. తాజాగా తోట ఉదంతంతో వైసిపి మరింత చిక్కుల్లో పడింది. తోట త్రిమూర్తులుకు ప్రస్తుతం మండపేట ఎమ్మెల్యే టికెట్‌ను వైసిపి అధిష్టానం కేటాయించింది. తీర్పు నేపథ్యంలో అధిష్టానం తోటకు సీటును కేటాయిస్తుందా? లేదా వేటు వేస్తుందా? అనే చర్చ సర్వత్రా సాగుతోంది. తోట త్రిమూర్తులుకు సంబంధించిన ఎమ్మెల్సీ ఫైలును గవర్నరు తిప్పి పంపినా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని మరీ ఆయనకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో దళితుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అయినప్పటికీ అధిష్టానం లెక్కచేయలేదు. తీర్పు నేపథ్యంలో అధినేత ఏ మేరకు నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

2004 ఎన్నికలు - టిడిపి ఓటమి - పీఠమెక్కిన వైఎస్

పరిపాలన అవినీతిమయం కావడం, చారిత్రాత్మక విద్యుత్తు ఉద్యమం సాగడం, ముగ్గురిని పోలీసులు కాల్చి చంపడం, మతోన్మాద బిజెపితో చేయి కలపడం, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకు ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం వంటి కారణాలతో నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంది. సరిగ్గా ఈ దశలో.. కాంగ్రెస్‌లో నిత్య అసమ్మతివాదిగా పేరుపడి, ముఖ్యమంత్రి పీఠం కోసం పార్టీలోని సీనియర్లతో పోరాడుతూ వస్తున్న.. ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్. రాజశేఖరరెడ్డి 2004 ఎన్నికలకు ఏడాది ముందు పాదయాత్ర చేశారు. 1,467 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. దాదాపు ఎన్నికల యాత్ర మాదిరిగా సాగిన పాదయాత్ర ప్రజల్లో ఆయనకు జనాదరణ పెంచింది. పాదయాత్ర సందర్భంగా వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తు ఇస్తానని, పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తానని ప్రజలకు హామీలనిస్తూ యాత్ర చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు నినాదం కరువుతో సాగు సంక్షోభంలో ఉన్న రైతులను బాగా ఆకట్టుకుంది. ప్రాజెక్టులు పూర్తి చేస్తానన్న హామీ కూడా వారిని ఆయన పట్ల మొగ్గేటట్లు చేసింది. విద్యుత్తు ఉద్యమంలో కలిసి పనిచేసిన వామపక్షాలతో సీట్ల సర్దుబాటు చేసుకొని వైఎస్ రాజశేఖరరెడ్డి 2004 ఎన్నికల ముంగిటకొచ్చారు.

శాసనసభలోకి తెలంగాణా రాష్ట్ర సమితి ఆగమనం

తెలుగుదేశం పార్టీ నుంచి బయటకొచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. 'తెలంగాణా రాష్ట్ర సమితి' పార్టీని ఏర్పాటు చేసి, 2004 ఎన్నికల్లో పోటీకి దిగారు. తెలంగాణా ప్రాంతంలో కేవలం 54 స్థానాల్లోనే పోటీచేసి 26 స్థానాల్లో (50 శాతంపైన సీట్లలో) విజయం సాధించారు. టిఆర్ఎస్ పార్టీ 23,90,940 (6.68 శాతం) ఓట్లు సంపాదించింది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర డిమాండ్‌తో 26 మంది సభ్యులతో శాసనసభలో ప్రవేశించి సంచలనం కలిగించింది. ఇది తెలంగాణా రాష్ట్ర సాధన డిమాండ్‌కు ఊపిరి పోసినట్లయింది. కాంగ్రెస్ 234 స్థానాలకు పోటీ చేసి 185 స్థానాల్లో విజయం సాధించింది. ఈ పార్టీ 1,37,93,461 (38.56 శాతం) ఓట్లు సంపాదించి అధికారంలోకి వచ్చింది. టిడిపి 267 స్థానాల్లో పోటీచేసి 47 స్థానాల్లో మాత్రమే గెలిచింది. 1983లో తెలుగుదేశం ఆవిర్భవించిన తరువాత తెలుగుదేశం పార్టీకి సీట్లు ఇంత కనిష్ట స్థాయికి ఎప్పుడూ పడిపోలేదు. అయితే ఆ పార్టీకి 1,34,44,168 (37.59 శాతం) ఓట్లు లభించాయి. ఓట్ల పరంగా కేవలం మూడు లక్షల ఓట్లు (ఒక శాతం లోపు) మాత్రమే తేడా ఉన్నా సీట్ల సంఖ్యలో భారీ వ్యత్యాసం వచ్చింది. ఇక 14 స్థానాల్లో పోటీ చేసిన సిపిఐ(ఎం) 9 స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి 6,56,721 (1.84 శాతం) ఓట్లు లభించాయి. ఆ పార్టీ పక్షాన తమ్మినేని వీరభద్రం, ఎం.ఏ. గఫూర్ వంటి సీనియర్ నేతలు ఎన్నికయ్యారు. సిపిఐ 12 స్థానాల్లో పోటీ చేసి 6 సీట్లలో గెలిచింది. ఆ పార్టీకి 5,45,867 (1.53 శాతం) ఓట్లు పొందింది. 27 స్థానాల్లో పోటీ చేసిన బిజెపికి 2 సీట్లు లభించాయి. 9,42,008 (2.63 శాతం) ఓట్లు లభించాయి. ఎంఐఎంకు 4 స్థానాల్లో గెలిచింది. 3,75,165 ఓట్లు సంపాదించింది. జనతాపార్టీ 2 స్థానాల్లో, ఎస్‌పి 1 స్థానంలో గెలుపొందాయి. ఇండిపెండెంట్లు 872 మంది పోటీ చేసి 11 మంది నెగ్గారు. వీరికి 23,39,436 (6.57 శాతం) ఓట్లు లభించాయి.


వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ఎన్. చంద్రబాబునాయుడు
గుండ మల్లేష్
కె. చంద్రశేఖరరావు
నోముల నరసింహయ్య
సిహెచ్ వెంకటరెడ్డి

ముఖ్యమంత్రిగా వైఎస్, ప్రతిపక్ష నేతగా చంద్రబాబు

ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి 2004 మే 14 పదవీప్రమాణ స్వీకారం చేశారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు ఎన్నికయ్యారు. మూడో పెద్ద పార్టీగా ఆవిర్భవించిన తెలంగాణా రాష్ట్ర సమితి శాసనసభా పక్ష నేతగా కె. చంద్రశేఖరరావు , సిపిఎం పక్ష నేతగా నోముల నరసింహయ్య, సిపిఐ నేతగా గుండా మల్లేష్ ఎన్నికయ్యారు. వైఎస్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తాను పాదయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తు ఇచ్చే ఫైలుపై సంతకం చేశారు. ఈ పథకం నేటికీ కొనసాగుతోంది. అయితే ఆయన పాలనలో కొన్ని వివాదాలు, విమర్శలు చుట్టుముట్టాయి. 2006లో తన ఆస్తిగా పేర్కొన్న 1600 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించారు. చట్టాన్ని అతిక్రమించి అంతభూమిని కలిగి ఉన్నందుకు ప్రతిపక్షాలు వైఎస్ రాజీనామాకు డిమాండ్ చేశాయి.

2004 లో పార్టీల బలాబలాలు

పార్టీ	పోటీ	గెలుపు	ఓట్లు	శాతం
కాంగ్రెస్	234	185	1,37,93,461	38.56
తెలుగుదేశం	267	47	1,34,44,168	37.59
టిఆర్ఎస్	54	26	23,90,940	6.68
సిపిఐ(ఎం)	14	09	6,56,721	1.84
సిపిఐ	12	06	5,45,867	1.53
బిజెపి	27	02	9,42,008	2.63
ఎంఐఎం	07	04	3,75,125	1.05
బిఎస్‌పి	160	01	4,40,719	1.23
జెపి	37	02	3,06,347	0.86
ఎస్‌పి	19	01	0,95,416	0.27

ఇసికి పోటాపోటీ ఫిర్యాదులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అధికార పార్టీ వైసిపికి కొందరు పోలీస్ అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు టిడిపి ఫిర్యాదు చేసింది. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నేతలు పి కృష్ణయ్య, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, సురేష్ సచివాలయంలో శుక్రవారం సిఇఒను కలిసి వినతిపత్రం అందజేశారు. వైసిపికి విశ్వాసపాత్రులుగా ఒంగోలు సిఐ భక్తవత్సల రెడ్డి, అర్బన్ సిఐ ఎం లక్ష్మణ్, చిత్తూరు సిఐ గంగిరెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. పొన్నూరు తమ పార్టీ అభ్యర్థిపై తప్పుడు వార్తలను పత్రికలో ప్రచురింపజేసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో రాష్ట్రానికి చెందిన 30 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, పోలీంగు రోజు అక్కడ జరిగే పరీక్షలను వాయిదా వేయించాలని కోరారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు తగిన ఏర్పాట్లు చేయడం లేదంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి వర్ల లేఖ రాశారు. జగన్ అధికార దాహానికి నాడు దళిత బిడ్డ, నేడు బిసి బిడ్డలను బలి చేసేందుకు కుట్ర చేస్తున్నారని టిడిపి బిసి సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, వడ్డెర సేవా సంఘం అధ్యక్షులు మల్లెల ఈశ్వరరావు టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో విమర్శించారు.

వైసిపి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైసిపిపై దుష్ప్రచారానికి పాల్పడుతున్న టిడిపి సోషల్ మీడియా విభాగంపై చర్యలు తీసుకోవాలని వైసిపి కోరింది. ఈ మేరకు సిఇఒ ఎంకె మీనాను ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు నారాయణమూర్తి, లీగల్ సెల్ నాయకులు శ్రీనివాసరెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. టిడిపి సోషల్ మీడియా విభాగం యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, రీల్స్ ద్వారా వైసిపిపై దుష్ప్రచారం చేస్తోందని వివరించారు. టిడిపి అధినేత చంద్రబాబును ఇందుకు బాధ్యుల్ని చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

జనసేన

జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై భీమవరం సభలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాకు జనసేన ఫిర్యాదు చేసింది. సిఇఒను కలిసిన వారిలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి శివశంకర్, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ఉన్నారు.

సంపాదకీయం

కార్పొరేట్ ధన దాహం!

భారత్‌తో సహా అనేక వెనుకబడిన దేశాల్లో బహుళజాతి కార్పొరేట్ సంస్థ నెస్లే విక్రయించే పిల్లల ఆహార ఉత్పత్తుల్లో చక్కెర శాతం ఎక్కువగా వుందన్న విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయంగా ఫుడ్స్ అండ్ బెవరేజెస్ రంగంలో అతిపెద్ద వాటిలో ఒకటైన నెస్లే తయారుచేసి, వివిధ దేశాల్లో విక్రయిస్తున్న దాదాపు 150 పిల్లల ఆహార ఉత్పత్తులను బెల్జియం లేబరేటరీలో పరీక్షించారు. ఆరు మాసాల శిశువులకు ఉపయోగించే అన్ని సెరిలాక్ ఉత్పత్తుల్లో భారత్‌లో ఒక్కో ప్యాకెట్‌లో అదనంగా 2.7గ్రాముల చక్కెర వున్నట్లు తేలింది. ఇథియోపియా, థాయిలాండ్‌ల్లో విక్రయించే ఉత్పత్తుల్లో దాదాపు ఆరు గ్రాముల మేర చక్కెర వుందని స్విస్ ఎన్‌జిఓ పబ్లిక్ అండ్ ఇంటర్నేషనల్ బేబీ ఫుడ్ యాక్షన్ నెట్‌వర్క్ నివేదిక వెల్లడించింది. అదే సమయంలో బ్రిటన్, జర్మనీల్లో విక్రయించే ఉత్పత్తుల్లో ఎలాంటి అదనపు చక్కెరలు లేవు. అంటే బహుళజాతి సంస్థల ఉత్పత్తుల్లో సంపన్న దేశాలకు ఒకలా పేద దేశాల్లో మరో విధంగా ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తున్నాయనీ, కార్పొరేట్ ధన దాహానికి భారత్ వంటి వెనుకబడిన దేశాల పిల్లల ఆరోగ్యం బలైపోతోందని తేటతెల్లమవుతోంది. కొన్నేళ్ల క్రితం మన దేశంలో వివాదాస్పదమైన మ్యాగీ నూడిల్స్ కూడా నెస్లే సంస్థ ఉత్పత్తే కావడం గమనార్హం. నెస్లే కంపెనీకి అంతర్జాతీయంగా తక్కువ, మధ్య తరగతి ఆదాయం గల దేశాల్లోనే ఈ విక్రయాలు ఎక్కువగా వున్నాయి. కేవలం బ్రెజిల్, భారత్‌లోనే 40శాతం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం. భారత్‌లో 2022 సంవత్సరంలో రూ.20వేల కోట్ల విలువ చేసే సెరిలాక్ ఉత్పత్తులను నెస్లే విక్రయించిందంటే నాసి రకం ఉత్పత్తితో ఎంతగా లాభాలార్జించిందో!

పిల్లలకు ఉద్దేశించిన ఏ ఆహార ఉత్పత్తుల్లోనూ అదనపు చక్కెరను అనుమతించరాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసినప్పటికీ, భారత రెగ్యులేటర్లు మాత్రం బేబీ ఫుడ్‌లో అదనంగా సుక్రోజ్, ఫ్రక్టోజ్ పరిమిత మొత్తంలో కలిపేందుకు అనుమతించడం దారుణం. ఇప్పటికే భారత్ 'మధుమేహానికి రాజధాని'గా పేరుగాంచింది. రెండేళ్లలోపు పిల్లలకు వారి ఆహారంలో అదనపు ఉప్పు లేదా చక్కెర ఇవ్వరాదని, అందువల్ల వారు అనేక వ్యాధులకు గురవుతారని నిపుణులు అంటున్నారు. భారత్‌లో ఈ తరహా ముప్పు బాగా ఎక్కువగా వుందని, దాంతో పిల్లల్లో ఊబకాయం పెరుగుతోందని ప్రభుత్వ సర్వేల్లో వెల్లడైంది కూడా. ఇటీవల బోర్నవిటా ఉత్పత్తులపైనా వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో తాజాగా స్విస్ ఎన్‌జిఓ నివేదికలోని విషయాలపై లోతైన దర్యాప్తు సాగాలి. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐని అందుకు ఆదేశించినట్టు వార్తలొచ్చాయి. అయితే వారి పరిశీలన, దర్యాప్తుపై విశ్వసనీయత కొరవడుతోంది. మ్యాగీ నూడిల్స్‌ను తొలుత నిషేధించి, కొంత కాలం తరువాత ఏవేవో వివరణలిచ్చి నెస్లే తిరిగి అమ్ముకోవడానికి ప్రభుత్వం అనుమతించిన విషయాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా తూతూమంత్రంగానే జరుగుతుందన్న సందేహాలు కలుగుతున్నాయి.

బహుళజాతి సంస్థల ధన దాహానికి పసిపిల్లల ఆరోగ్యం బలికారాదంటూ పలు వర్ధమాన దేశాలు నాసిరకం ఉత్పత్తుల కట్టడికి చర్యలు చేపట్టాయి. చిలీలో ఏర్పడిన వామపక్ష ప్రభుత్వం జంక్‌ఫుడ్‌కు సంబంధించిన అడ్వర్టైజ్‌మెంట్లపై భారీగా పన్నులు వేయడంతోపాటు ప్యాకెట్లపై హెచ్చరికలు ముద్రించాలని నిబంధనలు విధించింది. పర్యవసానంగా గడచిన సంవత్సరన్నర కాలంలో అటువంటి పదార్థాల వినియోగం 25 శాతం తగ్గింది. తాము నిర్దేశించిన పరిమితికి లోబడే చక్కెర ఉండాలని సింగపూర్ ప్రభుత్వం పెప్సికో, కోకాకోలా కంపెనీలకు నిబంధన విధించింది. అంత భారీ బహుళజాతి కంపెనీలు కూడా ఆ దేశంలో ఆ నిబంధనలు అమలు చేయకతప్పడం లేదు. అందుకని అవి ఎంత చిన్న దేశాలైనా ప్రజల ఆరోగ్యంపట్ల శ్రద్ధతో ఆంక్షలు విధిస్తే ఎంతపెద్ద కంపెనీలైనా వాటిని ఉల్లంఘించడానికి వీల్లేదు. సార్వభౌమాధికారం శక్తి అది. ప్రపంచంలో రెండవ అతి పెద్ద జనాభాగల సర్వసత్తాక గణతంత్ర భారత దేశంలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణమైన రీతిలోనే ఆహార ఉత్పత్తులుండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

సందర్భం

మన భవిష్యత్తుకు
మనమే రూపురేఖలు దిద్దుకోవాలి.
- విలియం షేక్‌స్పియర్,
ప్రపంచ ప్రసిద్ధ నాటక రచయిత.

ఇంటర్వ్యూ

అవినీతికి మూలం బిజెపి

ఎన్నికల బాండ్ల పథకాన్ని కోర్టులో సవాల్ చేసిన ఏకైక పార్టీ సిపిఎం. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా), పిఎంఎల్‌ఎ (ప్రివెన్షన్ ఆఫ్ మనీ ల్యాండరింగ్ యాక్ట్) లాంటి చట్టాలను రద్దు చేయాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యల్ని నిరోధించాలని సిపిఎం ఎన్నికల మ్యానిఫెస్టోలో పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్యానికి 2024 ఎన్నికలు ఎందువల్ల కీలకమైనవో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి... ఫ్రంట్‌లైన్ ప్రతినిధి టి.కె.రాజాలక్ష్మికి వివరించారు.

సాధారణ ఎన్నికలపై సిపిఎం, వామపక్షాల వైఖరి ఏమిటి?

పదేళ్ల మోడీ పాలనలో ఈ దేశ లౌకిక ప్రజాస్వామిక రిపబ్లిక్ ఉనికికే ముప్పు వాటిల్లిన తరుణంలో ఎన్నికలు జరుగుతున్నాయి. రాజ్యాంగానికి మూల స్తంభాలైన లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సమాఖ్య వ్యవస్థ, సామాజిక న్యాయాల్ని కూల్చుతున్న తీరును భారతదేశం చూస్తున్నది. పార్లమెంట్‌లో ఆధిక్యత, రాజ్యాధికారాలను దుర్వినియోగపర్చడం ద్వారా శ్రామికుల హక్కుల్ని హరించేందుకు, అసమాన భారతాన్ని సృష్టించేందుకు, ప్రజల్ని మత ప్రాతిపదికన విభజించి, విషపూరిత మతతత్వ భావజాలాన్ని రుద్దడానికి...నిరంకుశ, మతతత్వ మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలను ఉపయోగిస్తున్నది. ఈ దేశ ప్రజలమైన మనం ఓటు ద్వారా రాజ్యాంగం నిర్దేశించిన భారత రిపబ్లిక్ యొక్క లౌకిక, ప్రజాస్వామిక లక్షణాన్ని రక్షించగలమా లేదా అనేది ఈ ఎన్నికల ఫలితాలు నిర్ణయిస్తాయి. కాబట్టి ఈ ఎన్నికలకు ప్రాధాన్యత ఏర్పడింది. భారత రిపబ్లిక్ లౌకిక, ప్రజాస్వామిక లక్షణాన్ని...అసహన, ద్వేషపూరిత, హింస ఆధారిత నిరంకుశ, ఫాసిస్ట్ హిందూత్వ రాజ్యంగా మార్చడానికి బిజెపి చేస్తున్న ప్రయత్నానికి వ్యతిరేకంగా భారతదేశ రక్షణ కోసమే ఈ ఎన్నికలు.

అవినీతిని సమర్థించేందుకే 'ఇండియా' బ్లాక్ ఐక్యంగా వుందన్న బిజెపి వైఖరిపై మీ స్పందన ఏమిటి?

ఇది హాస్యాస్పదమైన ఆరోపణ. 'ఇండియా' కూటమిలోని కొన్ని పార్టీల నాయకులపై సిబిఐ, ఇ.డి, ఐ.టి సంస్థలు అవినీతి కేసులు బనాయించినప్పుడు సదరు నాయకులు బిజెపిలో చేరిన వెంటనే ఆ ఆరోపణలన్నీ మాయమవుతాయి. దేశంలో అవినీతికి మూలం మోడీ నాయకత్వంలోని బిజెపి అనేది వాస్తవం.

వామపక్షాలు, వాటి ఎన్నికల ఎత్తుగడలు, బిజెపి ఓటమి లక్ష్యంలో తమ వంతు పాత్రను పోషిస్తాయా? కేరళలో వామపక్షాలు, కాంగ్రెస్ మధ్య పోటీ, పశ్చిమ బెంగాల్‌లో త్రిముఖ పోటీ ఉంది. ఇవి, బిజెపిని ఓడించే లక్ష్యాన్నెలా నెరవేరుస్తాయి?

భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, భారత రిపబ్లిక్ లౌకిక ప్రజాస్వామిక స్వభావాన్ని కాపాడేందుకు, బిజెపిని ఓడించే లక్ష్యంతో ఇటీవల 'ఇండియా' వేదిక, ఢిల్లీ లోని రామ్ లీలా మైదానంలో భారీ ప్రదర్శన నిర్వహించింది. ఈ వేదిక లోని కొన్ని పార్టీల మధ్య వైరుధ్యాలున్నాయి. అయితే అలాంటి వైరుధ్యాలు కొత్తేమీ కాదు. ముఖ్యంగా ఇలాంటి వైరుధ్యాల కారణంగానే బిజెపి బలహీనపడి, ఎన్నికల్లో ఓటమి పాలైంది. రాజకీయాలంటే కూడికలు, తీసివేతలు మాత్రమే కాదన్న విషయం గుర్తుంచుకోవాలి. కేరళలో సిపిఎం నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని యుడిఎఫ్ మధ్యనే పోటీ నెలకొన్న ఫలితంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలవడం లేదు. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బిజెపికి మాత్రమే లబ్ధి చేకూర్చుతుంది. త్రిముఖ పోటీలోని వామపక్షాలు-కాంగ్రెస్‌ల కలయిక బిజెపి, తృణమూల్ కాంగ్రెస్‌లను ఎదుర్కొంటుంది. ఈ త్రిముఖ పోటీ, బిజెపి లాభపడకుండా అడ్డుకుంటుంది. ఢిల్లీలో, ఇతర చోట్ల ఆప్, కాంగ్రెస్‌ల మధ్య అవగాహన ఉన్నప్పటికీ పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు విడిగా పోటీ చేస్తున్నాయి. ప్రతి రాష్ట్రంలోనూ బిజెపి ఓటమికి ఎన్నికల సర్దుబాట్లు జరుగుతున్నాయి.

జెడి(యు), ఆర్‌ఎల్‌డి, పల్లవి పటేల్ అప్నాదళ్, ప్రకాష్ అంబేద్కర్ విబిఎల నిష్క్రమణ, ఎన్‌సిపి లోని చీలికను మీరు తిరోగమనంగా చూస్తారా? విపక్షాల కూటమి ఎంత వరకు పుంజుకుంటుంది?

'ఇండియా' బ్లాక్ నాయకులంతా కలిసి (చాలా ముఖ్యం అయినప్పటికీ) వుంటేనే ఈ వేదిక ఐక్యంగా వున్నట్టు కాదు. భారతదేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న ప్రజల మధ్య ఐక్యతే ఈ వేదిక ఐక్యతలోని ముఖ్యమైన అంశం. దీనిని ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో చూశాం. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలన్న ప్రజల ఆకాంక్షే, ఎమర్జెన్సీ ప్రతిఘటనను బలోపేతం చేసి, అన్ని పార్టీల నాయకులు ఏకం అయ్యేలా ఒత్తిడి తెచ్చింది. ఆ దృష్టితో చూస్తే, 'ఇండియా' బ్లాక్ క్షేత్రస్థాయి నుంచి పుంజుకుంటుంది. "భారత్ ఐక్యంగా ఉంటుంది, 'ఇండియా' గెలిస్తుంది" అనే ప్రజాదరణ పొందిన నినాదమే దీనికి నిదర్శనం.

'ఇండియా' బ్లాక్‌కు ఒక ఉమ్మడి మ్యానిఫెస్టోను తీసుకొచ్చే అవకాశం ఉందా? అత్యంత ధనికుల పైన, సంపద పైన పన్నులు వెయ్యాలనీ, వారసత్వ పన్ను విధించాలనీ...ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలనే సూచనలు మీ మ్యానిఫెస్టోలో చేశారు. ప్రభుత్వ రంగ పెట్టుబడుల ఉపసంహరణ గురించి ప్రస్తావించారు. మీ భాగస్వామ్య పార్టీలు వీటిని అంగీకరించకపోవచ్చేమో?

'ఇండియా' బ్లాక్ లోని పార్టీలకు ఎవరి మ్యానిఫెస్టోలు వారికి వుండడం సహజం. ఎన్నికలు సమీపించే సమయానికి కేంద్రంలో ఏర్పడబోయే ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వం చేపట్టే కనీస ప్రాథమిక చర్యలతో ఒక ఉమ్మడి ఎజెండాను విడుదల చేస్తారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్, 1999లో ఎన్డీయే లేదా 2004లో యుపిఎ ప్రభుత్వాలు ఏర్పడినపుడు జరిగిన విధంగానే ఇప్పుడూ రూపొందిస్తారు. ఆ యా పార్టీలకు, కొన్ని సమస్యలపై కొన్ని వైఖరులు ఉన్నప్పటికీ 'ఇండియా' బ్లాక్ లోని పార్టీలన్నీ కలిసి ఒక అంగీకారానికి వచ్చిన కనీస ఉమ్మడి ఒప్పందం ఒకటి ఉంటుంది.

ఇ.డి చర్యల్ని నిరోధించాలని, పిఎంఎల్‌ఎ, ఉపా చట్టాల్ని రద్దు చేయాలని మీ పార్టీ మ్యానిఫెస్టోలో పిలుపునిచ్చింది. ఈ రెండు చట్టాల్ని యుపిఎ పాలనలో మరింత కఠినతరం చేశారని మీ పార్టీ గుర్తించింది. అవినీతిని, తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు మాత్రమే ఈ చట్టాల్ని వినియోగిస్తున్నట్టు బిజెపి చెప్తున్నది. ఈ చట్టాల దుర్వినియోగం గురించి మాత్రమే 'ఇండియా' కూటమి ఆందోళన చెందుతున్నదా? లేక దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు వాటిని తొలగించాలని కోరుకుంటున్నదా?

మోడీ ప్రభుత్వం తెచ్చిన సవరణల ద్వారా ఈ రెండింటినీ ఆయుధాలుగా ఉపయోగించారు కాబట్టి ఇ.డి చర్యల్ని నిరోధిస్తూ, పిఎంఎల్‌ఎ, ఉపా చట్టాలను రద్దు చేయాలని సిపిఎం పిలుపునిచ్చింది. ఈ రెండు చట్టాలు (బెయిల్ పొందడానికి) అనాగరికమైన నిబంధనలు కలిగి ఉన్నాయి. ఇవి రెండూ కలిసి న్యాయశాస్త్ర సూత్రాన్ని, న్యాయాన్నందించే ప్రాథమిక నియమాన్ని తలకిందులు చేశాయి. ఈ నిబంధనలు అమల్లోకి వచ్చేంతవరకు, నేరం రుజువు అయ్యేంతవరకు ఒక వ్యక్తి నిర్దోషి అని మనకు న్యాయశాస్త్రం తెలియజేసింది. కాని నేడు, ఒక వ్యక్తి తాను నిర్దోషి అని రుజువు చేసుకునేంత వరకు, దోషిగానే ఉంటాడు. ఈ కారణంగానే ఎలాంటి అభియోగాలు రుజువు కాకుండానే ఎంతోమంది జైళ్లలో మగ్గుతున్నారు. భీమా కోరేగావ్ కేసులో వలె ఛార్జిషీట్ వేయకుండానే అనేకమంది సంవత్సరాల తరబడి నిర్బంధంలో ఉంటున్నారు. అందుకే ఈ అనాగరిక చట్టాలు పోవాలి. ఇవి ప్రజాస్వామ్య విరుద్ధమైనవి, ఫాసిస్ట్ విధానాలకు అనుకూలమైనవి.

అవినీతిని, తీవ్రవాదాన్ని ఎలా ఎదుర్కోవాలో చాలా విస్తృతంగా చర్చించారు. అవసరమైతే చట్టాల్ని రూపొందించవచ్చు. కానీ గత పదేళ్ళలో లోక్‌పాల్‌ను ఏర్పాటు చేయడంలో ఉద్దేశపూర్వకంగానే ఎందుకు తిరస్కరించిందో, ఎందుకు విఫలమైందో బిజెపి చెప్పాలి.

దేశంలో 2024 ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతాయా? ఈ సవాల్‌ను ఎదుర్కోవడంలో ప్రతిపక్షాల వ్యూహం ఏమిటి?

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్న దాంట్లో కీలకమైన అంశం అందరికీ సమాన అవకాశాలను కల్పించడమే. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేయడం ద్వారా దానికి ఇప్పటికే తీవ్ర విఘాతం కలిగింది. ఇది బిజెపికి భారీ లబ్ధిని చేకూర్చింది. ఎన్నికల బాండ్లతో పాటు ఎలాంటి లెక్కలు, ఆడిట్ లేని, ఏమాత్రం పారదర్శకత లేని "పి.ఎం.కేర్స్" నిధులున్నాయి. ఇది ప్రధాని ఆధ్వర్యంలో ఒక ప్రైవేట్ నిధిగా ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిధి కింద 10 వేల కోట్ల రూపాయలున్నట్లు సమాచారం. ఆ విధంగా బిజెపి అమితమైన లబ్ధి పొందుతున్నది.

ప్రధాని మోడీ అయోధ్యలోని రామమందిరాన్ని సందర్శించినపుడు కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై చేసిన వ్యాఖ్యలను చూసినట్లయితే...మత విభజనలను తీవ్రం చేసేందుకేనని తెలుస్తుంది. అయితే భారత ఎన్నికల కమిషన్ దాని గురించి ఏ మాత్రం పట్టించుకున్నట్లు లేదు. సోషల్ మీడియాపై ఆధిపత్యం కలిగి వున్న, మీడియాను తన గుప్పెట్లో ఉంచుకున్న బిజెపి బాగా లబ్ధి పొందుతున్నది.

ఎన్నికల బాండ్ల పథకం ద్వారా నిధులను తీసుకోబోమని మీ పార్టీ ప్రకటించింది. దానికి కారణం ఏమిటి?

2017లో ఎన్నికల బాండ్ల పథకాన్ని ఆర్థిక బిల్లులో భాగంగా చట్టవిరుద్ధంగా, రహస్యంగా పార్లమెంట్ ముందుకు తెచ్చినప్పుడు సిపిఎం వ్యతిరేకించింది. పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా ఇతరులతో కలిసి నేను రాజ్యసభలో ప్రతిపక్షాన్ని నడిపించాను. ఎన్నికల బాండ్లనేవి రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేయడంగా పరిగణించి, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ఈ ప్రక్రియ ద్వారా నిధులను సమకూర్చుకునే పార్టీ సిపిఎం కాదని ప్రకటించాం.

ఎన్నికల బాండ్ల నిషేధం అందరికీ సమాన అవకాశాల కల్పనకు హామీ ఇస్తుందా? లెక్కల్లో చూపించని డబ్బు కూడా భారీగానే ఉందని వస్తోంది.

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమన్న సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించాలి. అయితే ఇంతకు ముందే ఈ తీర్పు వచ్చి వుండాల్సింది. పథకం వివరాలు మూడు అంశాలను స్పష్టంగా నిర్ధారించాయి. ఎ) ఇ.డి, సి.బి.ఐ, ఐ.టి లాంటి ఏజెన్సీల దుర్వినియోగం ద్వారా దోపిడీకి పాల్పడటం. బి) భారీ విరాళాలకు ప్రతిఫలంగా క్విడ్ ప్రో కో పద్ధతిలో (నీకు ఇంత నాకు అంత) ప్రాజెక్టులు, అడ్డంకుల తొలగింపులు మంజూరుచేసే ఒప్పందాలు జరగడం. సి) అనేక సంస్థలు తమ ఆస్తులు, అప్పుల పట్టికలో చూపిన లాభాల కంటే అనేక రెట్లు ఎన్నికల బాండ్లు కొనడంతో భారీగా మనీ ల్యాండరింగ్‌కు పాల్పడ్డాయి. ఈ మూడు అంశాలపై వీలైనంత త్వరలో స్వతంత్ర సంస్థల ద్వారా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని సిపిఎం కోరుతున్నది.

ఆదాయపు పన్నుల శాఖ మీ పార్టీకి నోటీసులు పంపడం దైనందిన చర్యల్లో భాగమా లేక వేధించే ఉద్దేశమా?

సిపిఎం త్రిస్సూర్ జిల్లా కమిటీ బ్యాంక్ ఖాతాను స్తంభింపజేయడం, ఎన్నికల సమయంలో పార్టీని వేధించేందుకు తీసుకున్న ముందస్తు చర్య. ఈ ఖాతా వివరాలు రాష్ట్ర స్థాయిలో ఏకీకతం చేయబడిన దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ ఖాతాల్లో భాగంగా ఉంది. ఇవి జాతీయ స్థాయిలో ఆదాయ పన్నుల శాఖకు, భారత ఎన్నికల కమిషన్‌కు చట్ట ప్రకారం సమర్పించడం జరుగుతుంది. వాటిని వారి వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. సంవత్సరం పొడవునా ఎలాంటి ఆక్షేపణలూ వ్యక్తం కాలేదు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభంలో ఇలా జరగడం రాజకీయ ప్రేరేపితంగా అర్థం చేసుకోవాలి. త్రిస్సూర్ నియోజకవర్గంలో బిజెపి పోటీ చేయడం యాదృచ్ఛికమా? ఖాతా స్తంభింపచేయడాన్ని ఖండిస్తూ...ఎన్నికల సమయంలో ఇలాంటి చర్యలకు అనుమతించి, ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాల కల్పనకు ఎలా విఘాతం కలిగిస్తారని అడుగుతూ భారత ఎన్నికల కమిషన్‌కు లేఖ కూడా రాశాం. ★

వ్యాఖ్య

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఉధృతం

డమాస్కస్‌లో తమ రాయబార కార్యాలయంపై జరిగిన దాడికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయిల్‌పై డజన్ల కొద్ది క్షిపణులు, డ్రోన్లు కురిపించింది. ఇక ఇజ్రాయిల్ ఏప్రిల్ మొదటి తేదీన ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి చేసి పదమూడు మంది ప్రాణాలు తీసింది. అత్యున్నత హోదాగల ఇద్దరు ఇరాన్ విప్లవ సైనిక గార్డులు కూడా మరణించిన వారిలో వున్నారు. ఈ దాడి 1961 నాటి వియన్నా ఒప్పందాన్ని ఉల్లంఘించడమే. దేశాల దౌత్య సంబంధాలను నిర్దేశించే ఈ ఒప్పందంతో పాటు రాయబార కార్యాలయాల సంబంధాలపై 1963 వియన్నా ఒప్పందాన్ని కూడా ఈ చర్య అతిక్రమించింది. దౌత్య కార్యాలయాల ప్రాంగణాలపై ఎలాంటి దాడి జరపరాదని ఈ నిబంధనలు స్పష్టంగా నిషేధిస్తున్నాయి. కనుక ఇజ్రాయిల్ చర్యతో పశ్చిమాసియాలోని అత్యంత ఉద్రిక్త పరిస్థితికి అగ్గి ముట్టించినట్టయింది. అక్కడ సంఘర్షణలకు ఆజ్యం పోసింది.

పశ్చిమాసియాలో దుండగీడు రాజ్యంగా వ్యవహరిస్తోంది ఇజ్రాయిల్. పాలస్తీనాపై దాని జాతి హత్యాకాండ మొదలై ఇప్పటికి ఆరు మాసాలు దాటుతోంది. 34,000 మందికి పైగా పాలస్తీనియన్లు హతులైనారు. వారిలో అత్యధికులు స్త్రీలూ, పిల్లలే. ఇజ్రాయిల్ దాడులు కేవలం గాజా ప్రాంతానికే పరిమితమై లేవు. పశ్చిమ తీరంలోనూ వందలమంది పాలస్తీనియన్లకు గురిపెట్టి మరీ ప్రాణాలు బలిగొన్నది. సిరియా, లెబనాన్, ఇరాక్‌లకూ ఈ దాడిని విస్తరించింది. ఇజ్రాయిల్ ఇంత విచ్చలవిడిగా నిస్సంకోచంగా వ్యవహరిస్తున్నదంటే అమెరికా, నాటో కూటమి సర్వవిధాల బీరుపోకుండా వత్తాసునివ్వడమే కారణం. స్టాక్‌హోంలోని శాంతి పరిశోధనా సంస్థ (ఎస్‌ఐపిఆర్‌ఐ) అంచనాల ప్రకారం 2019-2023 మధ్య ఇజ్రాయిల్ ఆయుధాలలో 69 శాతం అమెరికా నుంచే దిగుమతి చేసుకుంది. నిజానికి డమాస్కస్‌లో ఇరాన్ దౌత్య కార్యాలయంపై దాడి చేసేందుకు అమెరికా ఆయుధాలనే ఇజ్రాయిల్ ఉపయోగించుకుంది. నిజానికిది అమెరికా ఆయుధ ఎగుమతి నియంత్రణ చట్టం నిబంధనలకు వ్యతిరేకం. ఈ ఆయుధాలను కేవలం న్యాయమైన ఆత్మరక్షణకే ఉపయోగించాలని ఆ నిబంధనలు చెబుతున్నా అమెరికా పట్టించుకోలేదు.

ఆపైన ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో రష్యా ప్రతిపాదించిన ప్రకటనను బలపర్చేందుకు కూడా అమెరికా బ్రిటన్, ఫ్రాన్స్ నిరాకరించాయి. ఆఖరుకు భారత ప్రభుత్వం కూడా ఈ దాడిపై కేవలం ఆందోళన వ్యక్తం చేసిందే తప్ప ఖండించేందుకు సిద్ధం కాలేకపోయింది. ఈ విధమైన నిష్క్రియా ప్రియత్వమే ఇజ్రాయిల్‌కు కొమ్ములు తెచ్చింది. అది ఇరాన్‌ను దాడికి లక్ష్యంగా చేసుకోవడం ఇదేమీ మొదటిసారి కాదు. ఇరాన్‌పై అనేకసార్లు డ్రోన్లతో దాడికి దిగింది. ఆ దేశ భూభగంలో హత్యలకూ సైబర్ దాడులకూ పాల్పడింది. 2024 జనవరిలో ఇరాన్ లోని ఒక నగరంలో లోతుగా బాంబులు పాతి వంద మందికి పైగా ప్రజలు మరణించడానికి కారణమైంది. అగ్రశ్రేణి శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు హత్యగావించబడ్డారు. ఇరాన్ అణుబాంబు తయారు చేయకుండా అడ్డుకోవాలనే సాకుతో సాగిన ఈ కవ్వింపు చర్యలన్నిటికీ అమెరికా ఆశీస్సులతో జరిగినవే.

> **ఇరాన్ క్షిపణి దాడులపై అమెరికా, యూరోపియన్ యూనియన్, నాటో వంటి వాటి ప్రతిస్పందన మరోసారి వాటి కపటత్వాన్ని బహిర్గతం చేసింది. ఇరాన్ క్షిపణులు లక్ష్యాలను ఛేదించకుండా విఫలం చేయడంలో అమెరికా, బ్రిటన్, జోర్డాన్ ప్రధాన పాత్ర వహించాయి. తమ చెక్కుచెదరని నేస్తమైన ఇజ్రాయిల్‌కు మద్దతు నిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. పైకి మాత్రం ఆ ప్రాంతాన్ని మరింత విస్తృతమైన యుద్ధంలోకి దించే మరే విధమైన తదుపరి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశాడు. అయితే ఇజ్రాయిల్‌ను కేవలం ప్రకటనలతో బెదిరింపులతో లొంగదీయడం కుదిరేపని కాదు. దాని దురాక్రమణ చర్యలు, వలసవాద విస్తరణ చర్యల నుంచి ఇజ్రాయిల్ వత్తాసుదారులందరూ విడగొట్టుకోవడం విస్తృతమైన ప్రజా ఒత్తిడితోనే సాధ్యం.**



PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

తమ సంస్థకు సంబంధించినంత వరకూ ఇరాన్ అణుబాంబు కలిగి వున్నట్టు చెప్పే సమాచారం గానీ, సంకేతాలు గానీ ఏవీ లేవని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాసీ తాజాగా ఏప్రిల్ 14నే ప్రకటించారు. అయితే ఈ అంచనా అమెరికాకు గానీ, ఇరాన్‌కు గానీ పట్టదు. ఏదో విధంగా ఇరాన్‌ను కల్లోల పర్చడమే వాటి లక్ష్యం. ఎందుకంటే పశ్చిమాసియాలో వాటి ఆధిపత్యానికి ప్రధాన సవాలుదారుగా వున్న దేశం అదే.

బెంజమిన్ నెతన్యాహు ఉద్దేశపూర్వకంగానే యుద్ధాన్ని ఎగదోస్తున్నాడు. హమాస్‌ను అణచివేయడంలో ఆయన విఫలం కావడం తప్ప ఇందుకు వేరే కారణం లేదు. దాన్ని నిర్మూలించడమే లక్ష్యమంటూ ఆయన పాలస్తీనియన్లపై మారణకాండ ప్రారంభించాడు. కానీ ఇప్పటి వరకూ బందీలను విడిపించడంలోనూ ఆయన కృతకృత్యం కాలేకపోయారు. అవినీతికీ, అసమర్థతకూ మారుపేరుగా తయారైన నెతన్యాహు పాలనపై విసుగెత్తివున్న ఇజ్రాయిలీల ఆగ్రహం మరింత పెరగడానికి ఇవన్నీ దారితీశాయి. ఆయన రాజీనామా చేయాలంటూ వేలు లక్షల మంది ఇజ్రాయిలీలు నిరంతరాయంగా నిరసనలు తెల్పుతూనే వున్నారు. ఒకసారి ఈ యుద్ధం ముగిస్తే ఇక తాను అధికారంలో కొనసాగడం కష్టమని నెతన్యాహుకు బాగా తెలుసు.

అమెరికా పశ్చిమాసియాలో మోసపూరిత పాత్ర పోషిస్తున్నది. మంటలు చల్లార్చడానికి వచ్చినట్టు నటిస్తూ వాస్తవంలో అగ్నికి ఆజ్యం పోసే పాత్ర నిర్వహిస్తున్నది. అమెరికా మిత్రదేశాలైన బ్రిటన్, వంటివి యుద్ధ విరమణకోసం జోక్యం చేసుకోవాలంటే ఆయా దేశస్తుల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. అవి ఇజ్రాయిల్‌కు ఆర్థిక మద్దతు, ఆయుధ సరఫరాలు నిలిపివేయడం ద్వారా ఈ పనిచేయొచ్చు. కానీ ఇజ్రాయిల్ వాటికి నమ్మకమైన మిత్ర దేశం. పశ్చిమాసియాలో వాటి పట్టు నిలబెట్టుకోవడానికి అదే సాధనంగా వుంది. మరో వైపునుంచి చూస్తే అతి త్వరలోనే ఎన్నికలు ఎదుర్కోవాల్సిన ఈ దేశాలలో ప్రజల నుంచి వచ్చే నిరసనలను విస్మరించలేవు కూడా. అందుకే ఇజ్రాయిల్ అదుపు అంటూ ఏదో అభినయిస్తున్నాయి.

ఇరాన్ క్షిపణి దాడులపై అమెరికా, యూరోపియన్ యూనియన్, నాటో వంటి వాటి ప్రతిస్పందన మరోసారి వాటి కపటత్వాన్ని బహిర్గతం చేసింది. ఇరాన్ క్షిపణులు లక్ష్యాలను ఛేదించకుండా విఫలం చేయడంలో అమెరికా, బ్రిటన్, జోర్డాన్ ప్రధాన పాత్ర వహించాయి. తమ చెక్కుచెదరని నేస్తమైన ఇజ్రాయిల్‌కు మద్దతు నిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. పైకి మాత్రం ఆ ప్రాంతాన్ని మరింత విస్తృతమైన యుద్ధంలోకి దించే మరే విధమైన తదుపరి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశాడు. అయితే ఇజ్రాయిల్‌ను కేవలం ప్రకటనలతో బెదిరింపులతో లొంగదీయడం కుదిరేపని కాదు. దాని దురాక్రమణ చర్యలు, వలసవాద విస్తరణ చర్యల నుంచి ఇజ్రాయిల్ వత్తాసుదారులందరూ విడగొట్టుకోవడం విస్తృతమైన ప్రజా ఒత్తిడితోనే సాధ్యం. అన్ని దేశాలు కూడా దానికి సైనిక రక్షణ, భద్రతాపరమైన లావాదేవీలు నిలిపివేయాలి. ఇజ్రాయిల్ జాతి హత్యాకాండ యుద్ధాన్ని కొనసాగిస్తున్న వారందరిని అంతర్జాతీయ న్యాయస్థానంలో విచారించి శిక్షించాలి. అన్నిటికన్నా ముఖ్యంగా పాలస్తీనా రాజ్యాన్ని, 1967కు పూర్వమున్న దాని తూర్పు జెరూసలెం రాజధానిని గుర్తించాలి. తక్షణ కాల్పుల విరమణ, ఆక్రమిత ప్రాంతాలన్నిటినుంచి ఇజ్రాయిల్ ఉపసంహరణతో ఈ ప్రక్రియ ప్రారంభం కావాలి.

పశ్చిమాసియాలో లక్షల మంది భారతీయులు జీవిస్తున్నారు. యుద్ధం ప్రజ్వరిల్లితే వారి జీవితాలే ప్రమాదంలో పడతాయి. భారత ప్రభుత్వం చురుగ్గా జోక్యం చేసుకోవాలి. వారి క్షేమంగా బయటపడేలా చూడాలి. ఇవేవి జరగాలన్నా- పాలస్తీనియన్లకు మన మద్దతు ఫణం పెట్టి ఇజ్రాయిల్ స్నేహం కోసం పాకులాడే విధానం తలకిందులుగా మారాలి. ఈ పూర్వ రంగంలో మన దేశ నిర్మాణ కార్మికులను ఇజ్రాయిల్‌కు పంపడం అత్యంత ప్రమాదభరతమైన పని. దాన్ని తక్షణం ఆపేయాలి. ఇజ్రాయిల్ కజ్జాకోరు పోకడలను నిర్ద్వంద్వంగా ఖండించి దాంతో రక్షణ భద్రతా ఒప్పందాలను రద్దు చేసుకుని వాటినుంచి వైదొలగాలి. పాలస్తీనాకు సంఘీభావంగా దృఢ వైఖరి తీసుకోవాలి.

ఇది రాస్తున్న సమయంలో ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతిస్పందన తెల్పుతానని ఇజ్రాయిల్ ప్రతిజ్ఞ వెలువడింది. అయితే అది ఏ రూపంలో వుండేది ఇంకా తెలియలేదు. తమ రాయబార కార్యాలయంపై ఇజ్రాయిల్ దాడికి సమాధానంగానే క్షిపణి దాడులు జరిపామని, ఇక అది ముగిసి పోయినట్టే భావిస్తున్నానని ఇరాన్ ప్రకటించింది. ఇజ్రాయిల్ మరిన్ని దాడులకు పాల్పడితే ఊరుకోబోనని హెచ్చరించింది. సంయమనం పాటించవలసిందని, మరింత పెరగకుండా చూడాలనీ యావత్ అంతర్జాతీయ సమాజం ఇరు దేశాలకు విజ్ఞప్తి చేసింది. అయితే ఇదంతా ఇజ్రాయిల్ పైన, దాని ప్రధాన వత్తాసుదారుడైన అమెరికా మీద ఆధారపడి వుంటుంది.

(ఏప్రిల్17 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

★

కవిత్వం

రైతున్నాడా..?

కరిగిపోతున్న కాలం వెంట
పరుగులు పెడుతున్నాడు
గిట్టుబాటు లేని గింజల మధ్య
బిక్కుబిక్కుమంటూ కూర్చున్నాడు
చేయూత లేక విధి వెక్కిరిస్తే
సాగిలపడి మొక్కుతున్నాడు
అసలు రైతున్నాడా..!!
వెలసిపోయిన ఆకాశం వైపు
మసకబారిన బ్రతుకు వైపు
కళ్ళు తేలేస్తూ చూస్తున్నాడు
పుచ్చిపోయిన కంకి మొదళ్ళు నుంచి
రాలిపడుతున్న పిందెలా
ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు
చినుకు రాని చింత తలపైనెత్తుకుని
కునుకు లేని రాత్రుల్ని గడుపుతున్నాడు
పచ్చగుండాల్సిన సెలకల్లో
గులక రాళ్ళు శబ్దం చేస్తుంటే
చెవులు మూసిపట్టి కూర్చున్నాడు
ఇంతకూ రైతున్నాడా..!!
విరిగిన నాగళ్ళు చెంత కూర్చుని
మొద్దుబారిన కొడవళ్ళతో
ఎండమావుల్ని నరుకుతున్నాడు
ఆపన్నహస్తం మడుచుకున్నాక
హస్తవాసి కొండెక్కిన దీపమైనాక
ఏ దారీ లేని ఒంటరి గమ్యంలో
ఒక్కడే తరలిపోతున్నాడు
ఇంతకూ రైతున్నాడా..!!
రైతుంటే ఆచూకీ తెలపండని
నేలకొరిగిన కంకి
పదే పదే అడుగుతోంది
చెదిరిపోయిన ధాన్యరాశి
అన్ని దిక్కులా వెతుకుతోంది
పంట మోహం ఎరుగని భూమి
కన్నీటి పర్యంతమైంది
ఇంతకూ రైతున్నాడా..!!

- నరెద్దుల రాజారెడ్డి,
సెల్ : 9666016636

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

భారత వస్త్ర ఎగుమతుల్లో తిరోగమనం

- కోవిడ్ నాటి కంటే అధ్వానం
- ఎక్స్‌పోర్టర్స్ ఆందోళన

న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత వస్త్ర ఉత్పత్తులు వెలవెలబోతున్నాయి. వరుసగా రెండో ఏడాదిలోనూ టెక్స్‌టైల్ ఎగుమతులకు డిమాండ్ తగ్గింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లోనూ వస్త్ర ఎగుమతులు తిరోగమనాన్ని చవిచూశాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తలు వస్త్ర రంగాన్ని దెబ్బతీస్తున్నాయి. మరోవైపు ప్రపంచ దేశాల ఉత్పత్తులతో పోటీపడేలా భారత్ ఈ రంగానికి మద్దతును ఇవ్వడం లేదనేది ఆ రంగం పారిశ్రామిక వర్గాల ప్రధాన విమర్శ. గడిచిన 2023-24లో టెక్స్‌టైల్ ఎగుమతులు 34.4 బిలియన్ డాలర్ల (రూ.2.86 లక్షల కోట్లు)కు పరిమితమయ్యాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే ఒక్క బిలియన్ డాలర్లు (రూ.83వేల కోట్లు)లేదా 3 శాతం పతనాన్ని చవి చూశాయి. ముఖ్యంగా 2021-22లోని 41 బిలియన్ డాలర్ల (రూ.3.41 లక్షల కోట్లు)ఎగుమతులతో పోల్చితే గతేడాది 16.3 శాతం క్షీణత చోటు చేసుకుందని టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ కథనంలో వెల్లడించింది.

టెక్స్‌టైల్ రంగంలోకి పత్తినూలు, బట్టలు, తయారు చేసిన వస్తువులు, చేనేత ఉత్పత్తులు వస్తాయి. 2023-24లో పత్తి నూలు ఎగుమతులు మాత్రం 740 మిలియన్ డాలర్లకు పెరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన నిర్యట్ పోర్టల్ డేటా వెల్లడించింది. మొత్తం వస్త్ర ఎగుమతుల్లో ఉత్తర అమెరికాకు 11 బిలియన్ డాలర్లు, ఆ తర్వాత యూరప్‌కు 10 బిలియన్ల, పశ్చిమాసియా, నార్త్ ఆఫ్రికాకు కలిపి 4 బిలియన్ల ఎగుమతులు నమోదయ్యాయి.

"మొత్తం పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. ముఖ్యంగా ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో నెలకొన్న మాంద్యంతో వినియోగదారుల విశ్వాసం తగ్గింది. ఎర్ర సముద్ర సంక్షోభం కారణంగా సముద్ర సరుకు రవాణా దాదాపు 100 శాతం పెరిగింది. ఎయిర్ కార్గో ద్వారా సరుకులను రవాణా చేయాలనే డిమాండ్ కారణంగా విమాన సరుకులు 200 శాతం వరకు పెరిగాయి. కాగా.. గడిచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లోనూ ఎగుమతుల తగ్గుదల చోటు చేసుకోవడాన్ని సరిదిద్దుకోవాల్సి ఉంది." అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఒ) వైస్ ప్రెసిడెంట్ ఇస్రార్ అహ్మద్ అన్నారు. మొత్తం వస్త్ర ఎగుమతుల్లో 42 శాతం వాటా కలిగిన రెడీమేడ్ వస్త్రాల విభాగంలో 10 శాతం పతనం చోటు చేసుకుంది. మొత్తం ఎగుమతుల్లో కీలక వాటా కలిగిన తిరుపూర్ పరిశ్రమలు కరోనా నాటి కంటే గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని తిరుపూర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ రాజా ఎం షణ్ముగం అన్నారు. యూరప్‌లో నెలకొన్న ఆర్థిక మాంద్యంతో డిమాండ్ తగ్గడం ఈ క్షీణతకు కారణమన్నారు. ఉత్పత్తి, ఎగుమతి సామర్థ్యాలను పెంచడానికి ప్రభుత్వ మద్దతు అవసరమన్నారు. టెక్స్‌టైల్ రంగానికి కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ పథకాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ బకాయిల చెల్లింపుల కోసం ఆరు నెలల పాటు మారటోరియం విధించాలని కోరారు.

మిమ్స్ ఉద్యోగుల పోరాట విజయం

- సమస్యల పరిష్కారానికి యాజమాన్యం హామీ
- నేటి నుంచి విధులకు హాజరు

అభివాదం చేస్తున్న కార్మికులు, ఉద్యోగుల సంఘం నాయకులు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

సమస్యల పరిష్కారం కోరుతూ సుమారు 80 రోజులుగా మిమ్స్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన పోరాడిన మిమ్స్ ఉద్యోగులు విజయం సాధించారు. అనేక నిర్బంధాలు, కేసులు, అరెస్టులను ఎదుర్కొని 14 రోజుల పాటు జైలుకు వెళ్లి వచ్చిన కార్మికులు చివరకు తమ సమస్యలను పరిష్కరించుకోగలిగారు. సిఐటియు ప్రతినిధులు, జిల్లాకు చెందిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో చర్చల్లో పలు సమస్యల పరిష్కారానికి యాజమాన్యం హామీ ఇచ్చింది. ఇందులో ప్రధానంగా ఏటా 7.5శాతం వేతనాలు పెంపు, డిఎలు అమలు, కాంట్రాక్టు వర్కర్స్‌కు చట్ట రావాల్సినవన్నీ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించింది. బదిలీలు, వేధింపులు లేకుండా ఏమైనా సమస్యలుంటే కమిటీ ఆధ్వర్యాన చర్చించేందుకు, కార్మికులు, ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈనేపథ్యంలో ఉద్యోగులంతా శనివారం నుంచి విధులకు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా కెఎల్‌పురంలోని ఎస్‌పిఆర్ భవనంలో శుక్రవారం మిమ్స్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జైలు నుంచి విడుదలై వచ్చిన ఉద్యోగులను, సిఐటియు నాయకులను ఉద్యోగులు, కార్మికులు అభినందించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టివి రమణ, ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణ రావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, జిల్లా కార్యదర్శి ఎ.జగన్మోహన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.సుధారాణి, జిల్లా కమిటీ సభ్యులు కె. రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ ALLAHABAD
గాంధీనగర్ బ్రాంచి : డి.నెం. 26-2-44, నూతన్ టవర్స్, ఆంధ్రరత్న రోడ్డు, గాంధీనగర్, విజయవాడ - 520003

స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
APPENDIX- IV-A" (రూల్ 6(2) & 8 (6) కి గాను నిబంధనలతో చూడుడు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోబడిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్ వారికి శ్రీ మంచికలపూడి శ్రీను తండ్రి : శ్రీ రామారావు & శ్రీమతి మంచికలపూడి అనిత, భర్త : శ్రీ మంచికలపూడి శ్రీను గార్లు ది. 18-07-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 36,85,223/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) [illegible] 09-05-2024న [illegible] 1) శ్రీ మంచికలపూడి శ్రీను, తండ్రి : శ్రీ రామారావు, డి.నెం. 36-8-46/1, నెహ్రూ నగర్, బిఖామచి సెంటర్, లబ్బీపేట, మొఘల్‌రాజపురం, విజయవాడ - 520010. ఎన్టీఆర్ జిల్లా (ఎ.పి). 2) శ్రీ మంచికలపూడి శ్రీను, తండ్రి : శ్రీ రామారావు, ఫ్లాట్ నెం. 2, వార్డు నెం. 57, బ్లాక్ నెం. 6, వెంకట సాయి ఎన్‌క్లేవ్, 2-బిహెచ్‌కె, మూడవ అంతస్తు, డి.నెం. 57-6-2, ఆర్.ఎస్.నెం. 109/1బి, 110/11, పాత పోస్టాఫీస్ రోడ్డు, పటమట, విజయవాడ - 520010, ఎన్టీఆర్ జిల్లా, (ఎ.పి). **కో-అప్లికెంట్ : 1) శ్రీమతి మంచికలపూడి అనిత,** భర్త : శ్రీ మంచికలపూడి శ్రీను, డి.నెం. 36-8-46/1, నెహ్రూ నగర్, బిఖామచి సెంటర్, లబ్బీపేట, మొఘల్‌రాజపురం, విజయవాడ - 520010. ఎన్టీఆర్ జిల్లా (ఎపి). **2) శ్రీమతి మంచికలపూడి అనిత,** భర్త : శ్రీ మంచికలపూడి శ్రీను, ఫ్లాట్ నెం. 2, వార్డు నెం. 57, బ్లాక్ నెం. 6, వెంకట సాయి ఎన్‌క్లేవ్, 2-బిహెచ్‌కె, మూడవ అంతస్తు, డి.నెం. 57-6-2, ఆర్.ఎస్.నెం. 109/1బి, 110/11, పాత పోస్టాఫీస్ రోడ్డు, పటమట, విజయవాడ - 520010, ఎన్టీఆర్ జిల్లా, (ఎ.పి).

ఈ వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తియొక్క నిర్ధిష్ట వివరాలు క్రింద ఇవ్వబడినవి.

స్థిరాస్థి వివరములు

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా (ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా), విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, పటమట ఎస్.ఆర్.ఓ, విజయవాడ టౌన్, విజయవాడ -10, పటమట, పాత పోస్టాఫీస్ రోడ్డు, పటమట గ్రామం, ఆర్.ఎస్.నెం. 109/1, సబ్ డివిజన్ ఆర్.ఎస్.నెం. 109/1బి, 110/11 వద్ద 804.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం :** నల్లూరి చక్రధరరావు గారి ఆస్తి, **పడమర :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **ఉత్తరం :** నల్లూరి సుధారాణి గారి ఆస్తి. పై **నాలుగు సరిహద్దుల మధ్య 804.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి 1/16వ వంతు అవిభక్త జాయింట్ షేర్ అనగా 50.24 చ॥గ॥లు లేదా 42.01 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము** మరియు

షెడ్యూల్-బి : పైన తెల్పిన షెడ్యూల్-ఎ ఆస్తి, పాత అసిస్‌మెంట్ నెం. 35653/14, తర్వాత అసిస్‌మెంట్ నెం. 274764, ప్రజెంట్ అసిస్‌మెంట్ నెం. 1073138554, డోర్ నెం. 57-6-2 వద్ద నిర్మించిన 'వెంకట సాయి ఎన్‌క్లేవ్' నందు మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 2కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** బాల్కనీ, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** బాల్కనీ.

ఇంతకముందు తాకట్టు రుణభారాలు : లేవు	రిజర్వుధర : రూ. 40,11,000/-
ధరావత్తు : 4,12,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఈ-వేలం తేది మరియు సమయం : 09-05-2024 - ఉ. 11 గం. నుండి సా. 4 గం.లకు	
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB6814625493	

బిడ్డరు దారులు సంబంధిత సర్వీసు ప్రొవైడర్ MSTC Ltd వారి వెబ్‌సైట్‌ను సందర్శించి (www.mstcecommerce.com) వేలం నందు పాల్గొదలచినవారు టెక్నికల్ సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ వారి నెంబరు 033-22901004 మరియు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లు సర్వీసు ప్రొవైడర్లు హెల్ప్‌డెస్క్‌నందు అందుబాటులో కలవు. రిజిస్ట్రేషన్‌సౌలభ్యం కొరకు MSTC Ltd Mail ID : ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్థితిని తెలుసుకొనుటకు ఈ క్రింది Email ID : ibapifin@mstcecommerce.com వారిని సంప్రదించగలరు.

ఆస్తి వివరాలు, ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు https://ibapi.in ను సంప్రదించవలసిన వారు మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు : 18001025026, 011-41106131.

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబరు ఉపయోగించి వెబ్‌సైట్ https://ibapi.in మరియు www.mstcecommerce.com నందు సంప్రదించగలరు.

తేది : 19-04-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ ఇండియన్ బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గవర్నర్‌పేట బ్రాంచి -01451, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 520002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, గవర్నర్‌పేట బ్రాంచి, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ -520002, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : శ్రీమతి పోకూరి సుజాత,** భర్త : రంగారావు గారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 2,05,39,130.47/- (అక్షరాలా రెండు కోట్ల ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల నూట ముప్పై రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 31-01-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది. 18-04-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట ఇఎబి బ్రాంచి వారికి ది. 29-01-2024 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 2,05,39,130.47/- (అక్షరాలా రెండు కోట్ల ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల నూట ముప్పై రూపాయల నలభై ఏడు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీమతి పోకూరి సుజాత మరియు శ్రీ పోకూరి రంగా రావు గారి పేరిట ఏ.పి. కృష్ణా జిల్లా, వై.ఎస్.ఆర్. తాడిగడప మున్సిపాలిటీ, కానూరు, చలసాని హరి వీధి, సూపర్ బజార్ రోడ్డు, పోలీస్‌స్టేషన్ దగ్గర, రెవిన్యూ వార్డు నెం. 13, ఆర్.ఎస్.నెం. 251/2సి, డి.నెం. 6-688, 6-689 వద్ద మొత్తం 406 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ + 4 (పెంట్ హౌస్) అప్పర్ ఫ్లోర్స్ రెసిడెన్షియల్ కమర్షియల్ బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** బి.కె.డి.బి. ప్రసూనాంబ & ఇతరుల ఆస్తి, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** సింహాద్రి వీరాస్వామి గారి ఆస్తి, **ఉత్తరం :** నాదెళ్ళ వెంకట నాగేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి.

తేది : 18-04-2024 సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Home Finance
రిజిష్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కూర్ల కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్) ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, ఆంధేరి కూర్ల రోడ్, ఆంధేరి ఈస్ట్, ముంబయి-400059
బ్రాంచ్ ఆఫీసు: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డోర్ నెం.5-37-155, 4/15 బ్రాడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002

ఏదైతే,
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత /సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబరు	ఆస్తి వివరణ/ స్వాధీనం చేసుకొన్న తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులోని మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పుట్ల సురేష్ (రుణగ్రహీత), పుట్ల దివ్యతేజ (సహ-రుణగ్రహీత), LHGTR00001413105	డోర్ నెం.10-93 అంబేద్కర్‌విగ్రహం, స్టువర్ట్‌పురం, కంకటపాలెం, బాపట్ల, గుంటూరు, డోర్ నెం.43/2 గుంటూరు ఆంధ్రప్రదేశ్-522317 (రిఫరెన్స్ LAN No. LHGTR00001413105). సరిహద్దులు: ఉత్తరం:పంచాయతీ రోడ్డు, దక్షిణం: గుజ్జర్లమూడి శేఖరరావు, తూర్పు:పుట్ల బుల్లియ్య ఆస్తి, పడమర: కత్తి వరప్రసాద్ ఆస్తి./ స్వాధీనతా తేదీ: 16-ఏప్రిల్, 2024	16-12-2023 Rs. 8,93,772/-	గుంటూరు -బి

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: ఏప్రిల్ 20, 2024 అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నా శాలై, సైదాపేట్, చెన్నై-600 015,
మరియు దీని ఒక బ్రాంచి: హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఎ, ప్లాట్ నం.: 43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-IV **స్వాధీనతా ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఏదైతే, క్రింది సంతకందారు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అదికారి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినయోగించుకొని, అధీకృత అధికారిచేత డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలను/హామీదారులును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూలు 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనం చేసుకున్నారు.** సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్ట యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్దవహించవలసిందిగా కోరబడుచున్నది. ప్రత్యేకించి రునగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుప రాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కు ఇందు దిగువ పేర్కొన్నట్లు మొత్తాలను దానిపై వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ - రుణగ్రహీత/హామీదారుల పేరు/లోన్ అకౌంట్ నెం.	డిమాండ్ నోటీసు తేది & మొత్తాలు	స్వాధీనతా తేది
1	**1. గంగిరెడ్డి విజయ్‌కుమార్, తండ్రి గంగిరెడ్డి సత్యనారాయణ, 2. శ్రీమతి కల్పన గంగిరెడ్డి, 3. శ్రీమతి అన్నపూర్ణ గంగిరెడ్డి, భర్త గంగిరెడ్డి సత్యనారాయణ. నివాసం:** డోర్ నం.4-121, మంతాడ, మంతాడ గ్రామపంచాయతి, వుయ్యూరు, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521256. **ఎల్ఎఎన్ నం. ఎపి/విడబ్ల్యుడి/బిఇఎన్‌జడ్/ఎ000000519& ఎపి/విడబ్ల్యుడి/విజెడిఎ/ ఎ000000181.**	**20.11.2023 & రూ.18,73,840/- (రూపాయలు పద్దెనిమిది లక్షల డెబ్బై మూడు వేల ఎనిమిది వందల నలభై మాత్రమే) మరియు 07.10.2023 నాటికి వడ్డీతోసహా.**	**18.04.2024**
	సెక్యూర్డ్ అసెట్ (స్తిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ వుయ్యూరు పరిధిల్లో కృష్ణా జిల్లా, వుయ్యూరు, మంతాడ గ్రామపంచాయతి వద్దగల ఆర్.ఎస్.నం.123/2, ఆర్.ఎస్.నం.123, సబ్-డివిజన్‌లో పాత డోర్ నం.4-137, & ప్రస్తుత డోర్ నం.4-121తో 145చ.గ.ల పూర్తి విస్తీర్ణపు ల్యాండ్‌లో నిర్మించిన ఆర్‌సిసి భవనం మొత్తం. సరిహద్దులు: తూర్పు: గంగిరెడ్డి వెంకట కృష్ణా రావు, దక్షిణం: పంచాయత్ రోడ్డు, పడమర: గంగిరెడ్డి వేంకటేశ్వర రావుకు చెందిన సైటు, ఉత్తరం: సింగంశెట్టి వేంకటేశ్వర రావుకు చెందిన సైటు.		
2.	**1. శ్రీ నాగ సూర్య ప్రసున అడవి, 2. శ్రీ దేవేంద్ర రావు అడవి, తండ్రి వీర రాఘవ రావు అడవి, నివాసం:** డోర్ నం.: 3-88-6, పూర్ణిమ థియేటర్ దగ్గర, పెయ్యేరు, ముదినెపల్లి మండలం, కృష్ణా జిల్లా, ఎపి-521325. **ఎల్ఎఎన్ నం.-ఎపి/విడబ్ల్యుడి/విజెడిఎ/ ఎ000000099 & సిఒ/సిపిసి/సిపిఓఎఫ్/ఎ000000568).**	**20.11.2023 & రూ. 19,43,464/- (రూపాయలు పందొమ్మిది లక్షల నలభై మూడు వేల నాలుగు వందల అరవై నాలుగు మాత్రమే) 07.10.2023నాటికి వడ్డీతోసహా.**	**16.04.2024**
	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ ముదినెపల్లి పరిధుల్లో కృష్ణా జిల్లా, ముదినెపల్లి మండలం, పెయ్యేరు గ్రామ పంచాయతి వద్దగల ఆర్.ఎస్.నం.326/1లో అసెస్మెంట్ నం.506, డోర్ నం.4-167తో 0.50సెంట్ల ల్యాండ్‌నకుగాను 242చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తుతో ఆర్‌సిసి భవనము మరియు ల్యాండ్ మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: ఎగ్జిక్యూంట్ యొక్క మిగతా సైటు, పడమర: వేములపల్లి వెంకట రావుకు చెందిన సైటు, ఉత్తరం: పందిరి ప్రసాద్ రావుకు చెందిన సైటు.		
3.	**1. శ్రీ వీర వేంకటేశ్వర రావు పాతపాటి, 2. శ్రీమతి గాయత్రి పాతపాటి, నివాసం:** డోర్ నం.: 2-108, బల్లిపర్రు, నందమూరు, కృష్ణా, ఆం.ప్ర.-521369. **ఎల్ఎఎన్ నం.: ఎపి/విడబ్ల్యుడి/విజెడిఎ/ఎ000000326.**	**20.12.2023 & రూ.10,14,354/- (రూపాయలు పది లక్షల పద్నాలుగు వేల మూడు వందల యాభై నాలుగు మాత్రమే) మరియు 30.11.2023 నాటికి వడ్డీతోపాటు.**	**18.04.2024**
	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి): అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు కృష్ణా జిల్లా, పెదాన మండలం, బల్లిపర్రు గ్రామం& గ్రామపంచాయతి, డోర్ నం.2/108లో గల ఆర్.ఎస్.నం.154లో ఆర్‌సిసి దాబా& ఎసిసి షెడ్‌తోపాటు 121.0చ.గ.లు లేదా 101.64చ.మీ.ల విస్తీర్ణపు సైటు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: సంగ బాలా సౌర్య ఆస్తి, ఉత్తరం: దోమతోటి వసంత రావు ఆస్తి.		
4.	**1. శ్రీ నాగరాజు మందెపుడి, తండ్రి భాస్కర రావు, 2. శ్రీ విజయ కుమారి మందెపుడి, నివాసం:** డోర్ నం.5-18, నిడమర్రు, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఎ.పి.-522503. **ఎల్ఎఎన్ నం. (ఎపి/విడబ్ల్యుడి/బిఇఎన్‌జడ్/ఎ000000510 & ఎపి/విడబ్ల్యుడి/విజెడిఎ/ ఎ000000225.**	**08.01.2024 & రూ. 4,34,607/- (రూపాయలు నాలుగు లక్షల ముప్పై నాలుగు వేల ఆరు వందల ఏడు మాత్రమే) 26.12.2023న వడ్డీతోసహా.**	**18.04.2024**
	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి): నిడమర్రు గ్రామం& పంచాయతి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఎస్.ఆర్.ఓ మంగళగిరి పరిధిలో, ఆం.ప్ర. వద్దగల డి.నం.198/3 లో డోర్ నం.5-18తో 181చ.గ.ల ల్యాండ్‌లో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: పంచాయత్ బజార్, పడమర: మందెపుడి సామ్యూలుకు చెందిన సైటు, ఉత్తరం: మందెపుడి చిట్టిబాబుకు చెందిన సైటు, దక్షిణం: మందెపుడి సామ్యూలుకు చెందిన సైటు.		
5.	**1. శ్రీ పోతుగంటి నాగ రాజు, తండ్రి నాగేశ్వర రావు, 2. శ్రీమతి పోతుగంటి లక్ష్మి, నివాసం:** డోర్ నం.1-55/7, క్రోస్సూర్ గ్రామం, మార్కెట్ యార్డు దగ్గర, క్రోసూర్, క్రోసూర్ మండలం, గుంటూరు జిల్లా, ఏ.పి.-522410. **ఎల్ఎఎన్ నం. ఎపి/జిఎన్‌టి/జిఎన్‌టిఆర్/ ఎ000000057.**	**05.01.2024 & రూ. 7,84,601/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల ఒకటి మాత్రమే), 22.12.2023నాటికి వడ్డీతోసహా.**	**18.04.2024**
	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి): అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు గుంటూరు జిల్లా, నరసారావుపేట్ రీజియన్ జిల్లా, ఎస్ఆర్ఓ క్రోసూర్, క్రోసూర్ మండలం, క్రోసూర్ గ్రామం, క్రోసూర్ గ్రామ పంచాయతి ఏరియా, అసెస్మెంట్ నం.584, పాత డోర్ నం.1-55/1, కొత్త డోర్ నం.1-55/7, డోర్ నం.584లో గల 96.8చ.గ.లు లేదా 81.31చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న ఆర్‌సిసి భవనము మరియు ల్యాండ్ మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఆర్‌సిసి 450చ.అ.లు, తూర్పు: పంచాయతి సిసి రోడ్డు, దక్షిణం: పంచాయత్ బజార్, పడమర: పంచాయత్ బజార్, ఉత్తరం: ధీకొండ విజయ లక్ష్మికు చెందిన ఇల్లు.		
6	**1. శ్రీ రాజేశ్ గొట్టిపాటి, తండ్రి సూర్యనారాయణ గొట్టిపాటి, 2. శ్రీమతి గీతా గొట్టిపాటి, 3. శ్రీ సూర్యనారాయణ గొట్టిపాటి, తండ్రి గొట్టిపాటి బాలకోటయ్య, నివాసం:** డోర్ నం.3-15-1, తుల్లూరు, గుంటూరు జిల్లా, ఎపి-522237. **ఎల్ఎఎన్ నం. ఎపి/విడబ్ల్యుడి/బిఇఎన్‌జడ్/ఎ000000055& ఎపి/విడబ్ల్యుడి/విజెడిఎ/ఎ000000202.**	**08.01.2024 & రూ.20,42,179/- (రూపాయలు ఇరువై లక్షల నలభై రెండు వేల నూటా డెబ్బై తొమ్మిది మాత్రమే) & 26.12.2023న వడ్డీతోపాటు**	**18.04.2024**
	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి): ఐటం నం.1- గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ తుల్లూరు పరిధిల్లో 152.8చ.గ.లు లేదా 127.75చ.మీ.ల విస్తీర్ణంతో గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ తుల్లూరు పరిధిలో, తుల్లూరు రూరల్ మండలం, తుల్లూరు గ్రామం& గ్రామపంచాయతి, డోర్ నం.76/ఎ2, బ్లాక్ నం.3 వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: షెడ్యూలు: తూర్పు: యు. రామారావు& జె. వేంకటేశ్వర రావు ఆస్తి, పడమర: కె. చంద్ర శేఖర్ & కె. శశాంక్ ఆస్తి, ఉత్తరం: జి. బాల కోటయ్య యొక్క మిగతా ఆస్తి, దక్షిణం: ఎ. వెంకట రావు ఆస్తి. **ఐటెం నం.2-** గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ తుల్లూరు పరిధిల్లో 44చ.గ.లు లేదా 36.78చ.మీ.ల విస్తీర్ణంతో గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ తుల్లూరు పరిధిలో తుల్లూరు రూరల్ మండలం, తుల్లూరు గ్రామం& గ్రామపంచాయతి, బ్లాక్ నం.3, డోర్ నం.76/ఎ2 వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: షెడ్యూలు: తూర్పు: పంచాయత్ రోడ్డు, పడమర: జి. సూర్యనారాయణ ఆస్తి (ఐటెం నం.1), ఉత్తరం: జి. బాల కోటయ్య & జె. మురళి ఆస్తి, దక్షిణం: జె. వేంకటేశ్వర రావు ఆస్తి.		
7	**1. శ్రీ సాంబశివ ప్రసాద్ కాయల, తండ్రి నాగేంద్ర రావు, 2. శ్రీమతి లత కాయల, భర్త సాంబ శివ ప్రసాద్, నివాసం:** డోర్ నం.3-85, కాయల లొంప, వేటపాలెం మెయిన్ సెంటర్, వేటపాలెం, చీరాల ఎస్.డి. బాపట్ల జిల్లా, ఏ.పి.-523187. **ఎల్ఎఎన్ నం. ఏపి/జిఎన్‌టి/సిహెచ్‌ఆర్ఎల్/ఎ000000037**	**05.01.2024 & రూ.15,42,638/- (రూపాయలు పదిహేను లక్షల నలభై రెండు వేల ఆరు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) 18.12.2023 నాటికి వడ్డీతోసహా.**	**18.04.2024**
	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి): అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు బాపట్ల జిల్లా, ఎస్ఆర్ఓ చీరాల, వేటపాలెం మండలం, నాయనపల్లి గ్రామం, నాయనపల్లి గ్రామపంచాయతి ఏరియా, బ్లాక్ నం.1, అసెస్మెంట్ నం.142, డోర్ నం.1-137, సర్వే నం.120లో గల 130చ.గ.లు లేదా 108.69చ.మీ.ల విస్తీర్ణంతో నిర్మించిన మొదటి అంతస్తు నిర్మాణపు 432చ.అ.ల ఆర్‌సిసి భవనము నిర్మించిన 832చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించిన ఆర్‌సిసి భవనము మరియు ల్యాండ్ యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: కరణం కోటయ్య ఆస్తి& ఉమ్మడి దారి, పడమర: అందె గీతా మల్లికకు చెందిన ఆస్తి, ఉత్తరం: కొటికలపుడి లక్ష్మినారాయణకు చెందిన ఆస్తి, దక్షిణం: కాయల లతకు చెందిన ఆస్తి.		
8	**1. శ్రీ స్వామి మణికంఠ గంధం, 2. శ్రీ శివాజి గంధం, తండ్రి సత్యనారాయణ, నివాసం:** డోర్ నం.:8-178-1డి, హనుమాన్ నగర్, రామవరప్పాడు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి-521108. **ఎల్ఎఎన్ నం. ఎపి/విడబ్ల్యుడి/బిఇఎన్‌జడ్/ఎ000000477 & ఎపి/విడబ్ల్యుడి/ విజెడిఎ/ఎ000000209**	**08.01.2024 & రూ.16,03,990/- (రూపాయలు పదహారు లక్షల మూడు వేల తొమ్మిది వందల తొంబై మాత్రమే) 26.12.2023నాటికి వడ్డీతోసహా.**	**16.04.2024**
	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ గునడాలా పరిధిలోని కృష్ణా జిల్లా, విజయవాడ, రామవరపాడు గ్రామం& గ్రామపంచాయతి వద్దగల ఆర్.ఎస్.నం.93/2లో అసెస్మెంట్ నం.6241, డోర్ నం.12-217/ఎఫ్ఎఫ్-2 గల ల్యాండ్ యొక్క 193.6చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 27.65చ.గ.ల విడదీయలేని ల్యాండ్ భాగంతోపాటు "ఫణీంద్ర రెసిడెన్సీ"గా పిలువబడు భవనము యొక్క మొదటి అంతస్తులోని 850చ.అ.ల విస్తీర్ణంతో ఫ్లాట్ నం.2 మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: జి. రాఘవ రెడ్డి& ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం: టి. తాయారుకు చెందిన ఆస్తి, దక్షిణం: కె. పద్మావతికు చెందిన ఆస్తి, ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: కె. పద్మావతికి చెందిన ఆస్తి, పడమర: ఫ్లాట్ నం.01, ఉత్తరం: టి. తాయారు కు చెందిన ఆస్తి.		

తేది: 20.04.2024, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గవర్నర్‌పేట బ్రాంచి -01451, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 520002

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, గవర్నర్‌పేట బ్రాంచి, డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ -520002, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : శ్రీ కర్లపాలెం రవి కిరణ్,** తండ్రి : రామకృష్ణ గారు ది. 29-01-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 15,47,897.36/- (అక్షరాలా పదిహేను లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 31-01-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది. 18-04-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట ఇఎబి బ్రాంచి వారికి ది. 29-01-2024 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 15,47,897.36/- (అక్షరాలా పదిహేను లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఏడు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ కర్లపాలెం రవికిరణ్ గారి పేరిట ఆంధ్రప్రదేశ్, విజయవాడ, నున్న, పవర్ గ్రిడ్ దగ్గర, గుణదల రోడ్డు, ఆర్.ఎస్.నెం. 722/2ఎ వద్ద మహేశ్వరి హైట్స్ అపార్ట్‌మెంట్ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 301, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 18-04-2024 సం/- అధీకృత అధికారి,
స్థలం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

Case No. OA 82/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Between:
State Bank of India, Stressed Assets Recovery Branch (SARB), Vijayawada. Rep.by it's Chief Manager .... Applicant
And:
Sri Vege Srikanth ... Defendant

SUMMONS BY PAPER PUBLICATION

To:
Defendant: Sri Vege Srikanth, S/o. V. Ramachandra Rao, H.No.9-61, Ramakrishnapuram, Pedavutupalli, Unguturu Mandal, Krishna District, Andhra Pradesh - 521286.

WHEREAS, **OA 82/2024** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **27/05/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.53,62,818/-** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **27-05-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 19th April, 2024

Sd/- Signature of the Officer
Authorized to issue summons

KLM AXIVA FINVEST LTD
4వ అంతస్తు, డో.నం.1871ఎ24, విఎమ్ ప్లాజా, సివిల్ లైన్ రోడ్డు, పాలరివట్టొం కొచ్చిన్-682025, ఫోన్ : 7558865300

వేలం నోటీసు

22.04.2024న దిగువ పేర్కొన్న శాఖల క్రింద తనఖా వస్తువులను క్రమబద్ధమైన పద్ధతిలో వేలం వేయాలని కెఎల్‌ఎమ్ ఆక్సివ ఫైన్‌వెస్ట్ లిమిటెడ్ నిర్ణయించుకుంది, తిరిగి చెల్లింపు లేదా పునరుద్ధరణకు ఆసక్తిగల వినియోగదారులు వడ్డీతో వేలానికి ముందు సంబంధిత శాఖలలో సంప్రదించగలరు. అయితే, పైన పేర్కొన్న కారణాల వల్ల వేలం విఫలమైతే, ఎలాంటి తదుపరి నోటీసు లేకుండా వేలం నిర్వహించే స్థలానికి వేలం వాయిదా వేయడానికి ఆపరేటర్లకు పూర్తి అధికారం ఉంటుంది. కెఎల్‌ఎమ్ ఆక్సివ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్., విఎమ్ ప్లాజా, సివిల్ లైన్ రోడ్డు, పాలరివట్టోమ్.

2వ వేలం తేది మరియు సమయం: 25.04.2024, ఉ.10.00 గం. వేలం సెంటర్ : శ్రీకృష్ణ నిలయం, ఒకటవ అంతస్తు, బ్యాంక్ ఆఫ్ బరోడా పైన, గవర్నరుపేట, ఏలూరు రోడ్డు, కృష్ణ-520002 (కృష్ణాజిల్లా) భవానీపురం, 202303980100147 202303980100168 202303980100283 202303980100219 202303980100213 202303980100183 202303980100176 202303980100243 202303980100162 202303980100158 202303980100211 **గన్నవరం,** 202306170100060 202306170100077 202306170100101 202306170100113 202306170100228 202306170100288 202306170100294 202306170100297 202306170100298 202306170100006 **గవర్నర్‌పేట,** 202304020100150 202304020100186 **కంకిపాడు,** 202304100100363 202304100100365 202304100100427 202304100100671 202304100100674 202304100100695 202304100100799 202304100100825 202304100100857 202304100100917 202304100101062 202304100101092 202304100100536 202304100100559 202304100100574 **మచిలీపట్నం,** 202304200100333 202304200100661 202304200100673 202304200100700 202304200100712 202304200100844 202304200100869 202304200100895 202304200100905 202304200100523 202304200100501 202304200100529 202304200100564 202304200100577 **పోరంకి,** 202303990100178 202303990100421 202303990100491 202303990100281 202303990100315 202303990100287 **రాజుపేట,** 202304880100459 202304880100464 **ఉయ్యూరు** 202303850100282 202303850100738 202303850100742 202303850100759 202303850100760 202303850100418 202303850100421 202303850100394 202303850100361 202303850100433 202303850100437 202303850100440 202303850100439 202303850100465 202303850100462.

2వ వేలం తేది మరియు సమయం : 25.04.2024, మ.02.00 గం. వేలం సెంటర్ : బాంబే హోసరీస్ అండ్ ఫంక్షన్ బిల్డింగ్ యొక్క ఒకటవ అంతస్తులో డో.నం.14-2-1,2,3, స్టేడియం వద్ద, జి.టి.రోడ్డు, పోతూరివారి తోట, గుంటూరు-522001 (గుంటూరు జిల్లా) గుంటూరు లాలాపేట, 202304110100011 202304110100072 202304110100168 202304110100117 202304110100109 202304110100127 202304110100134 202304110100135 202304110100131 202304110100128 **మాచవరం,** 202304160100370 **మంగళగిరి,** 202304290100416 202304290100375 202304290100372 202304290100394 202304290100335 202304290100452 202304290100448 202304290100464 202304290100318 202304290100459 202304290100476 **రేపల్లె** 202305050100757 202305050100935 202305050100940 202305050100944 202305050100520 202305050100540 202305050100539 202305050100541 202305050100543 202305050100545 202305050100544 202305050100522 202305050100555 202305050100529 202305050100568.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923KL2010PLC039179
యూనిట్ నం.301-315, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, సంప్రదించాల్సిన నం.022-68194000/022-66211000, శాఖ : విజయవాడ

విక్రయం కం వేలం నోటీసు

క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటైజేషన్ ఆండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మేము ఈ విక్రయ నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొన్న విధంగా బకాయిని చెల్లించమని వారికి సలహా ఇవ్వడమైనది. విఫలమైతే సెక్యూరిటైజేషన్ ఆండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క రూల్ 8 యొక్క సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4) నియమాల క్రింద బకాయిల రికవరీ కొరకు క్రింద పేర్కొన్న తేది దిగువ వివరణలో పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తి వివరణాత్మక పబ్లిక్ వేలం ద్వారా విక్రయించబడును, అలాగే పేర్కొన్న చట్టం క్రింద క్ర.సం.1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులకు వేలం నోటీసు ఇవ్వడమైనది.

క్ర. సం	లోన్ ఎకౌంట్ నంబరు	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు	స్థిరాస్తి వివరణ	స్వాధీనతా తేది	బకాయి మొత్తం రూ.లో	రిజర్వు ధర మరియు ఇఎమ్‌డి మొత్తం రూ.లో	ఆస్తి తనిఖీ తేదీ	వేలం తేది మరియు సమయం
1	MLAP 003100 5191	మల్లెల వాసవి మరియు మల్లెల శేషయ్య	ఆర్.ఎస్.నం.110/1ఎ, మూల్యాంకనం నం.215, డో.నం.2-15, పినపాక పంచాయతీ జి కొండూరు మండలం, పి.ఓ.పినపాక, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్-521228	14-03-2024	Rs. 5,96,236/-	Rs. 10,91,340/- & Rs. 2,72,835/-	25-04-2024	21-05-2024 till 03:00PM

వేలం ప్రదేశం : మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 27-1-139, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, చల్లపల్లి బంగ్లా వద్ద, ధనలక్ష్మి బ్యాంక్ పైన, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002.

షరతులు మరియు నిబంధనలు : 1. ఉద్దేశించిన బిడ్డర్లు వేలంలో పాల్గొనేందుకు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్"కు అనుకూలంగా డిడి ద్వారా డబ్బును డిపాజిట్ చేయాలి. **2.** విజయవంతమైన బిడ్డర్ తన/ఆమెకు అనుకూలంగా అమ్మకంపై నిర్ణయం తీసుకున్న వెంటనే బిడ్ మొత్తంలో 25 శాతం చెల్లించాలి మరియు సేల్ కమ్యూనికేషన్ తేదీ నుండి 15 రోజులలోపు మిగిలిన అమ్మకం ధరను జమ చేయాలి. **3.** విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులను అమలు చేయడంలో డిఫాల్ట్ అయినట్లయితే లేదా ఏదైనా పద్ధతిలో విక్రయ నిబంధనలకు కట్టుబడి ఉండటంలో విఫలమైతే, ఇప్పటికే జమ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు అతను/ఆమె అటువంటి జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమ్ కలిగి ఉండరు. **4.** ఏదైనా కారణం వల్ల, పబ్లిక్ వేలం రోజున, రిజర్వ్ ధర కార్యరూపం దాల్చకపోతే, ఆ తర్వాత అనుకూలమైన తేదీలో సంబంధిత ఆస్తితో వ్యవహరించడానికి రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారులు మరియు సాధారణ ప్రజలకు తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందం కొరకు పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంది. **5.** విక్రయం "ఎక్కడ ఆధారం ఉందో" మరియు "ఆధారం ఉన్నట్లే" ఉంటుంది, ఆసక్తి ఉన్న వ్యక్తులు ఆస్తి యొక్క శీర్షిక మరియు క్లెయిమ్‌లు/గవర్నమెంట్ నుండి బకాయిల/ ఆస్తిని ప్రభావితం చేసే సెమీ గవర్నమెంట్ శాఖ ఏదైనా ఉంటే, వారి స్వతంత్ర విచారణలు చేయాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/బిడ్‌దారులు మాత్రమే భరించాలి. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో సహా అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. **6.** అధీకృత అధికారి తన అభీష్టానుసారం ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన/విక్రయానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం చెప్పకుండానే అన్ని లేదా ఏవైనా బిడ్‌లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి హక్కు కలిగి ఉన్నారు. **7.** ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి ఉద్దేశించిన బిడ్డరుదారు వేలం తేదీకి ముందు కార్యాలయ సమయాల్లో కంపెనీ వద్ద ఉన్న ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చు. 8. పైన వివరించిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని, వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు కొరకు ఆఫర్ చేయడానికి ప్రజలకు ఆహ్వానం మాత్రమేనని దయచేసి గమనించండి.

తేది: 20.04.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్., తరపున

మీ కోసం

చేపముక్కలకు కొద్దిగా ఉప్పు కలిపి డీప్ ఫ్రిజ్‌లో ఉంచితే ఒకదానికొకటి అంటుకోకుండా ఉంటాయి.

జీవన సౌరభం

మర్యాదగా వినడం, వివేకంతో సమాధానమివ్వడం, ప్రశాంతంగా ఆలోచించడం, నిష్పాక్షికంగా నిర్ణయం తీసుకోవడం.. ప్రతి వ్యక్తికి అవసరం.

చెట్టమ్మ... చెట్టు

చెట్టమ్మ... చెట్టు... నీవే మాకు దిక్కు
మాకు చల్లటి నీడను ఇచ్చే చెట్టు
పక్షులకు గూడును ఇచ్చే చెట్టు
ఇంటికి కలపను ఇచ్చే చెట్టు
పూలు, పండ్లను ఇచ్చే చెట్టు
పిల్లలకు కర్ర బొమ్మలను ఇచ్చే చెట్టు
రాయడానికి కాగితాలు ఇచ్చే చెట్టు
రోగాలకు ఔషధాలను ఇచ్చే చెట్టు
గాలితో మనిషికి ప్రాణము ఇచ్చే చెట్టు
కాలుష్యాన్ని తగ్గించె చెట్టు
వర్షాలను
కురిపించె చెట్టు
ప్రకృతికి
అందాన్నిచ్చే చెట్టు
పర్యావరణాన్ని
పరిరక్షించే చెట్టు
చెట్టమ్మ.. చెట్టు.. నీవే మాకు దిక్కు...

- ఎం.వెంకట సుప్రజ,
7వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
నర్సింహుల పల్లి, పెద్దపల్లి జిల్లా.

లెక్క కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన బొమ్మలను అంకెలుగా గణించి లెక్క చేశాం.

చివరి వరుస సమాధానం మీరు రాబట్టండి.



జవాబు : 35

నేను గీసిన బొమ్మ

- జి.వేద సాయి శ్రీ,
9వ తరగతి,
అరవింద మోడల్ స్కూలు,
మంగళగిరి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కారు చీకటి బతుకుల 'క్రాంతి'పథం!

గౌరవం, అవకాశాలకు ఎవరు అర్హులు? అంటే.. ప్రతి ఒక్కరూ అని మాత్రం సమాధానం చెప్పలేం. పేద, ధనిక తారతమ్యం పక్కనబెడితే.. కులం, మతం, లింగం ఆధారంగా ఎవరో ఒకరు ఎప్పుడో ఒకప్పుడు అర్హులు కాకుండా పోతున్నారు. తమ పుట్టుకే ఒక అవమానకర పరిస్థితుల్లో జరిగిన వారికైతే ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అలా రెడ్ లైట్ ఏరియాలో పుట్టిన ఆడపిల్లలకు అందరిలా జీవించాలన్నా వారికి గౌరవం, అవకాశాలు దొరకవు. ప్రతి చోటా అవమానాలే ఎదురౌతాయి. సెక్స్ వర్కర్ పిల్లలుగా ఆ ఆడపిల్లలు ఎక్కడికి వెళ్లినా ఛీత్కారాలే ఎదురవుతాయి. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలనే 'క్రాంతి' అనే స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తోంది. కనీసం బడి ముఖం కూడా చూడని పిల్లలు, ఇప్పుడు ఆ సంస్థ నీడలో విదేశీ యూనివర్శిటీల్లో చదువుతున్నారు.

'క్రాంతి'లో థియేటర్ టీచర్ తన విద్యార్థులను ఉద్దేశించి, ఓ క్లాస్ నిర్వహిస్తున్నారు. 'పిల్లలూ, మీరంతా గట్టిగా కళ్లు మూసుకొని, ఏ పరిస్థితుల్లోనైనా మీరు 'నో(వద్దు)' అని చెప్పారా? గుర్తు చేసుకోండి' అని అడిగారు. 'ఆ తరువాతి సెషన్‌లో ప్రతి విద్యార్థి ఆ సందర్భాన్ని చెప్పాలి' అని కూడా అన్నారు. అందరి పరిస్థితి ఏమో గాని, ఆ బృందంలో ఉన్న సంధ్యకి మాత్రం 'తన వంతు వస్తే ఎలా?' అని లోలోపల తెగ మదనపడిపోతోంది. రెండక్షరాల ఆ పదాన్ని పలకడం తనకెంత కష్టమైందో గుర్తు చేసుకుంది. ఎన్నిసార్లు ప్రయత్నించినా తాను ఎంతలా ఓడిపోయిందో జ్ఞాపకం వచ్చి దు:ఖం కట్టలు తెంచుకుంది.

తనని తాను ద్వేషించుకుంది

ఈ చిన్న పదం పలకడానికి ఆ అమ్మాయికి ఎందుకంత కష్టమైంది? తను ముంబయి 'కామాటిపుర' ప్రాంతానికి చెందిన సెక్స్‌వర్కర్ కూతురు. కూతురుని స్కూలుకు పంపించాలని ఆ తల్లి ఎంతో ఆశపడింది. కానీ సంధ్యకు స్కూల్లో అడ్మిషన్ దొరకలేదు. ఎంతో బతిమాలితే సీటు వచ్చినా, తన వృత్తాంతం తెలిసి, టీచర్లు, స్నేహితులు తనని దూరం పెట్టారు. అసహ్యించుకున్నారు. ఆ పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవంటే.. తనకీ పరిస్థితి తీసుకొచ్చిన తన తల్లిని, ఆమె కూతురిగా పుట్టినందుకు తనని తాను విపరీతంగా ద్వేషించుకునేంతగా!

'నో' అని అనేక సార్లు చెప్పాను

టీచర్ క్లాసులో అడిగిన ప్రశ్నతో సంధ్యకు గతం తాలూకు చేదు జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదలాడాయి. వాటినుంచి తేరుకుని టీచర్ రాగానే 'నో' అని గట్టిగా అరిచి మరీ చెప్పింది. ఆ శబ్దానికి తరగతి గదిలోని పిల్లలందరూ ఆశ్చర్యపోయారు. 'నేను 'నో' ఒక్కసారి కాదు.. అనేకసార్లు చెప్పాను. నాపై అత్యాచారం జరిగిన ప్రతిసారీ 'నో' అని చెబుతూనే ఉన్నాను' అంటూ సంధ్య బిగ్గరగా ఏడుస్తూ చెప్పింది.

ఆ రోజు తరువాత సంధ్య మళ్లీ ఎప్పుడూ గతాన్ని తల్చుకుని ఏడ్వలేదు. 'క్రాంతి'లో ఇదొక భాగం. ఆశ్రయం పొందిన పిల్లలందరూ సెక్స్ వర్కర్ల కుటుంబాలకు చెందినవాళ్లే. బాల్యం నుంచి వారు ఆత్మన్యూనతా భావంతో పెరిగి ఉంటారు. ఆ భయాన్ని పోగొట్టేలా 'క్రాంతి' నిర్వాహకులు థియేటర్ కార్యక్రమాలు, థెరపీ సెషన్లు నిర్వహిస్తూ వారిలో నెలకొన్న ఆత్మన్యూనతా భావాన్ని పోగొడతారు.

తన చుట్టూ ఏర్పడిన భయానక వాతావరణంతో స్కూలు విద్యనే ద్వేషించిన సంధ్య ఇప్పుడు విదేశాల్లో ఎంఎ చదువుతోంది. సంధ్య లాంటి ఎంతోమంది క్రాంతి ద్వారా ఇతర దేశాల్లో ఉన్నత విద్య చదువుతున్నారు.

కమోడ్‌లో తలపెట్టారు ...

'అమ్మ నన్ను స్కూల్లో చేర్పించేందుకు అబద్ధమాడింది. సెక్స్ వర్కర్ కూతురుని అని చెబితే అవమానిస్తారని ఇళ్లల్లో పనిచేసుకుంటానని చెప్పింది. అయితే ఎన్నో రోజులు ఆ విషయం దాగలేదు. మొదట్లో నా ఒంటి ఛాయను బట్టి 'నల్ల కాకి' అని పిలిచేవారు. అమ్మ గురించి తెలిశాక ఈ వేధింపులు మరింత ఎక్కువయ్యాయి. ఒకరోజు నా స్నేహితులు బాత్రూమ్ కమోడ్‌లో నా తలపెట్టి గట్టిగా అదిమారు. 'నువ్వు ఇక్కడి నుంచే వచ్చావు. ఇదే నీ స్థలం' అంటూ నిందించారు.

'నేను అర్హురాలిని' అనేవాడు

పది, పదహారు సంవత్సరాల మధ్య నేను అనేకసార్లు అత్యాచారానికి గురయ్యాను. ఈ విషయం ఎవరికి చెప్పినా నమ్మేవారు కాదు. నాపై దాడి చేసిన వ్యక్తి 'నువ్వు దీనికి అర్హురాలివి' అనేవాడు. నా గతం నన్ను ఎంతో దిగజార్చింది. అందుకే నేను మా అమ్మని, నా గతాన్ని ఎంతో ద్వేషించేదాన్ని' అంటూ గతాన్ని గుర్తు చేసుకున్న సంధ్య, తండ్రిని తీసుకుని అమ్మ నుంచి దూరంగా వెళ్లిపోయింది. అనారోగ్యంతో ఉన్న నాన్నకు వైద్యం చేయించేందుకు చెత్త ఎత్తే పనులు కూడా చేసింది. మొదట కాస్త గౌరవంగా చూసిన యజమాని, తన గతం తెలుసుకుని ఒకసారి అనుచితంగా ప్రవర్తించాడు. 'నా గతం, నన్ను ఎవరైనా సొంతం చేసుకోవచ్చని చెబుతుంది. అందుకే క్రాంతికి వచ్చాక నాలో బలంగా నాటుకుపోయిన ఒక్క ప్రశ్నకు సమాధానం వెతికాను. 'ఎవరు దేనికి అర్హులు' అనే అంశంపై పనిచేయడం ప్రారంభించాను.

'క్రాంతి'లో విద్యాభ్యాసంతో పాటు సాంస్కృతిక కళల్లో కూడా శిక్షణ ఇస్తున్నారు. 'అనాథ పిల్లల కోసం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తామని చెప్పినప్పుడు చాలామంది గృహయజమానులు సంతోషంతో ఒప్పుకున్నారు. అయితే, ఆ పిల్లలు వేశ్యాగృహాల నుంచి వచ్చిన వారని తెలిసిన వెంటనే ఇల్లు ఖాళీ చేయమని చెప్పేవారు. ఈ పరిస్థితి మాకు ఎన్నోసార్లు వచ్చింది. సమాజంలో అనాథ పిల్లలకు దొరికే సానుభూతి కూడా ఈ పిల్లలకు లభించదు. ఇప్పుడు ఆ పిల్లలే ఉన్నత విద్య చదువుతుంటే గర్వంగా ఉంటుంది' అని క్రాంతి నిర్వాహకులు ఆనందంతో చెబుతున్నారు. 'క్రాంతిలో చేరిన పిల్లలు శారీరకంగా, మానసికంగా శక్తి వంతులుగా తయారు చేయడమే మా లక్ష్యమని' ఆ మిత్రద్వయం ముక్తకంఠంతో చెబుతోంది.

2011 నుంచి 'క్రాంతి' కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రాబిన్ చౌరాసియా, బానీ వేర్వేరు స్వచ్ఛంద సంస్థలను నిర్వహించేవారు. వారి ఉమ్మడి ఆలోచనల ఫలితంగానే 'క్రాంతి' ఏర్పడింది. దాని ద్వారా నిరాదరణకు, నిరాశ్రయానికి గురయ్యే వేశ్యాగృహాల ఆడపిల్లల జీవితాలు బాగు చేయాలని కంకణం కట్టుకున్నారు. ఎన్నో ప్రయత్నాల తరువాత సెక్స్ వర్క్ కుటుంబాల్లో చైతన్యం తీసుకొచ్చారు. అలా క్రాంతి ద్వారా మొదట లబ్ధి పొందింది శ్వేత. స్కూలు విద్య కూడా నోచుకోని ఆ అమ్మాయి విదేశాల్లో చదివి, ఇప్పుడు క్రాంతిలోనే వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తోంది. శ్వేత విజయకథ తెలుసుకున్న సంధ్య కూడా ఇప్పుడు ఆ మార్గంలోనే ప్రయాణిస్తోంది. సెక్స్ వర్కర్ల విషాద జీవితాన్ని ప్రపంచమంతా తెలియజేసే లక్ష్యంతో ఈ పిల్లలు నిర్వహించే 'లాల్ బట్టీ ఎక్స్‌ప్రెస్' కళారూపం దేశవిదేశాల్లో విశేష ఆదరణ పొందింది. సమాజంలో సంధ్య, శ్వేత లాంటి ఆడపిల్లలు ఎంతోమంది. ప్రోత్సాహం ఇస్తే ఏ పరిస్థితుల నుంచైనా బయటపడతారు.



'మందిర'గా సన్నీలియోన్

ఆర్.యువన్ దర్శకత్వంలో బాలీవుడ్ నటి సన్నీ లియోన్ 'మందిర' అనే సినిమా సినిమా చేస్తున్నారు. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జావేద్ రియాజ్ ఈ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు .తాజాగా ఈ సినిమా నుంచి సన్నీ లియోన్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసారు.



నేడు 'భజే వాయు వేగం' టీజర్

యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ మీద కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న తాజా సినిమా 'భజే వాయు వేగం'. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి.కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శుక్రవారం చిత్రబృందం ఈ సినిమా టీజర్ అనౌన్స్ మెంట్ చేసింది. శనివారం మధ్యాహ్నం టీజర్ విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది.

'మనమే' టీజర్ వచ్చేసింది!

శర్వానంద్ హీరోగా శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో రాబోతున్న చిత్రం నుండి తాజాగా టీజర్ విడుదలైంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో శర్వ 35వ సినిమాగా 'మనమే' టైటిల్‌తో ఈ సినిమా రాబోతుంది. కృతిశెట్టి ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. చిత్ర కథ అంతా లండన్, యూరప్‌లోనే జరిగినట్లుగా టీజర్ చూస్తే అర్థమౌతోంది. హీరో, హీరోయిన్ లైఫ్‌లోకి ఒక బాబు వస్తే ఏం జరుగుతుంది? ఇంతకీ బాబుకు హీరోకు ఏదైన సంబంధం ఉందా? బాబు ఫ్లాష్ బ్యాక్ ఏంటి అనే దానిపై సినిమా కథ ఉండబోతున్నట్లు టీజర్‌లో చూపించారు. షూటింగ్ త్వరగా పూర్తి చేసి ఈ వేసవిలోనే సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు..

'కృష్ణమ్మ' సెకండ్ సింగిల్ విడుదల

హీరో సత్యదేవ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కృష్ణమ్మ'. వి.వి.గోపాల కృష్ణ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌లో వస్తున్న ఈ సినిమాను కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తున్నారు. కొరటాల శివ సమర్పిస్తున్నారు. అతిరా రాజీ హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి చిత్రబృందం సెకండ్ సింగిల్ విడుదల చేశారు. 'థీమ్ ఆఫ్ వెంజెన్స్' పేరుతో ఈ సాంగ్ విడుదలైంది. 'చూపుల్లో శూన్యం సుడిలో హృదయం పైపైనే మౌనం ఎదలో మథనం' అంటూ సాగిన ఈ పాటను అనంత్ శ్రీరామ్ రాశారు. కాలభైరవ కంపోజిషన్‌లో దీలిపు, కాలభైరవ కలిసి పాడారు. ఈ సినిమాను మే 3న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

'ఏ 3 లేబుల్స్ బ్యానర్‌లో కొత్త చిత్రం

టోని కిక్, సునీత మారస్యార్ హీరో హీరోయిన్లుగా 'ఏ'3 లేబుల్స్ బ్యానర్‌పై శుక్రవారం కొత్త ప్రాజెక్టు ప్రారంభమైంది. బుల్లెట్ బండి లక్ష్మణ్ దర్శకత్వంలో గిరీష్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి చిన్నికృష్ణ క్లాప్ కొట్టారు. ఏఐ ప్లెక్స్ ప్రదీప్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. రచయిత వెలిగొండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఏ 3 లేబుల్స్ బ్యానర్‌పై ప్రదీప్, గిరీష్ గారు కలిసి సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. ఈ కథలోని అరవై సీన్స్‌ను నేను విన్నాను. రామ్, లక్ష్మణ్ కలిసి చేసిన ఆల్బమ్స్ సౌతిండియాలోనే సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. వారి ఆల్బమ్‌లోని అల్లా హే అల్లా అనే పాటను కథగా మార్చి సినిమా తీస్తున్నారు. ఈ మూవీ పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను' అని చిన్ని కృష్ణ ఈ కార్యక్రమంలో మాట్లాడారు.

త్వరలో 'మ్యాడ్ స్క్వేర్'

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రూపొందించిన 'మ్యాడ్' చిత్రం 2023 అక్టోబరులో విడుదలై విజయం సాధించింది. తాజాగా ఆ చిత్రానికి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్'ని రూపొందిస్తున్నారు. 'మ్యాడ్'తో రచయిత-దర్శకుడిగా పరిచయమైన కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ బాధ్యతలు కూడా తీసుకున్నారు. 'మ్యాడ్'లో నటించి మెప్పించిన యువ కథానాయకులు నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం ఈ సీక్వెల్ కోసం మళ్ళీ నటిస్తున్నారు. కథానాయికల వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. ఇటీవల ఈ సినిమా ప్రారంభోత్సవానికి సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు కె.వి. అనుదీప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

చెన్నైకు లక్నో చెక్

- అర్ధసెంచరీలతో మెరిసిన డికాక్, రాహుల్
- ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు

లక్నో: చెన్నై సూపర్ కింగ్స్‌కు లక్నో సూపర్ జెయింట్ చెక్ పెట్టింది. వరుసగా రెండు మ్యాచుల్లో గెలిచి ఫుల్ జోష్‌లో ఉన్న చెన్నైకు శుక్రవారం లక్నో కళ్లెం వేసింది. భారత్‌రత్న అటల్‌బిహారి వాజ్‌పేయి స్టేడియంలో శుక్రవారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 176పరుగులు చేయగా.. లక్నో జట్టు 19 ఓవర్లలో 2వికెట్లు కోల్పోయి 180పరుగులు చేసి సునాయాసంగా ఛేదించింది. లక్నో ఓపెనర్లు డికాక్(54), కెఎల్ రాహుల్(82) తొలి వికెట్‌కు 134పరుగుల భారీ భాగస్వామ్యాన్ని గెలుపులో కీలకపాత్ర పోషించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కెఎల్ రాహుల్‌కు లభించింది. అంతకుముందు చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లు తొలుత తడబడ్డా.. చివర్లో చెలరేగాడు. 33 పరుగులకే ఓపెనర్లను కోల్పోయిన చెన్నై కోలుకోలేదు. శివం దూబే(3)ను స్టొయినిస్ తొలి బంతికే బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత వచ్చిన ఇంప్యాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ(0) భారీ షాట్ ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. దాంతో, 90 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన చెన్నై కష్టాల్లో పడింది. చెన్నై 5 వికెట్లు కోల్పోయాక ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(57), ధోనీ(28) ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగారు. దీంతో చెన్నై జట్టు గౌరవప్రద స్కోర్ చేసింది. లక్నో బౌలర్లు కృనాల్ పాండ్యకు రెండు, మొహిసిన్, యశ్ ఠాకూర్, రవి బిష్ణోయ్, స్టొయినీస్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో లక్నో ధాటిగానే ఇన్నింగ్స్‌ను ఆరంభించింది. ఓపెనర్లు గట్టి పునాది వేసినా లక్ష్యానికి చేరువయ్యే క్రమంలో ఓపెనర్లు ఇద్దరూ ఔటయ్యారు. ఆ తర్వాత పూరన్(19), స్టొయినీస్(8) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి మ్యాచ్‌ను ముగించారు. దీంతో ఈ సీజన్‌లో లక్నో జట్టు నాల్గో విజయాన్ని సాధించి పాయింట్ల పట్టికలో ఐదోస్థానానికి ఎగబాకింది.

కెఎల్ రాహుల్ (82)

స్కోర్‌బోర్డు...

చెన్నై సూపర్‌కింగ్స్ ఇన్నింగ్స్: రహానే (బి)కృనాల్ పాండ్య 36, రచిన్ రవీంద్ర (బి)మొహిసిన్ ఖాన్ 0, గైక్వాడ్ (సి)కెఎల్ రాహుల్ (బి)యశ్ ఠాకూర్ 17, జడేజా (నాటౌట్) 57, శివమ్ దూబే (సి)కెఎల్ రాహుల్ (బి)స్టొయినీస్ 3, సమీర్ రిజ్వి (స్టంప్)కెఎల్ రాహుల్ (బి)కృనాల్ పాండ్య 1, మొయిన్ అలీ (సి)ఆయుష్ బడోని (బి)రవి బిష్ణోయ్ 30, ధోనీ (నాటౌట్) 28, అదనం 4, (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 176పరుగులు. **వికెట్ల పతనం:** 1/4, 2/33, 3/68, 4/87, 5/90, 6/141 **బౌలింగ్:** హెన్రీ 3-0-26-0, మొహిసిన్ ఖాన్ 4-0-37-1, యశ్ ఠాకూర్ 4-0-45-1, కృనాల్ పాండ్య 3-0-16-2, రవి బిష్ణోయ్ 4-0-44-1, స్టొయినీస్ 2-0-7-1

లక్నో సూపర్‌జెయింట్స్ ఇన్నింగ్స్: డికాక్ (సి)ధోని (బి)ముస్తాఫిజుర్ 54, కెఎల్ రాహుల్ (సి)జడేజా (బి)పథీరణ 82, పూరన్ (నాటౌట్) 19, స్టొయినీస్ (నాటౌట్) 8, అదనం 13. (19 ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 180 పరుగులు. **వికెట్ల పతనం:** 1/134, 2/161 **బౌలింగ్:** దీపక్ చాహర్ 3-0-26-0, దేశ్‌పాండే 4-0-42-0, ముస్తాఫిజుర్ 4-0-43-1, జడేజా 3-0-32-0, పథీరణ 4-0-29-1, మొయిన్ అలీ 1-0-5-0

గురి తప్పని ఈషా

25మీ. స్పోర్ట్స్ పిస్టల్ క్వాలిఫికేషన్

న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ ట్రయల్స్‌లో 19ఏళ్ల ఈషా సత్తా చాటింది. డా. కర్ణి సింగ్ రేంజ్‌లో శుక్రవారం జరిగిన మహిళల 25మీ. స్పోర్ట్స్ పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈషా 294పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. హాంగ్జౌ వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో నాలుగు పతకాలతో సత్తా చాటిన విషయం తెలిసిందే. ఇక సిమ్రన్‌ప్రీత్ కౌర్ ర్యాపిడ్‌లో 295పాయింట్లతో సహా మొత్తం 583పాయింట్లతో రెండోస్థానంలో నిలువగా.. మను బకర్, అభిన్యా పాటిల్ ఆ తర్వాతి స్థానాలో ఉన్నారు. ఇక పురుషుల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో భావేష్ షెకావత్(580పాయింట్లు) టాప్‌లో ఉండగా.. ఆ తర్వాత విజయ్‌వీర్ సిద్ధూ(579), అనీష్ భన్వాలా(578) టాప్-3లో నిలిచారు. ఇక పురుషుల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఫైనల్ శనివారం జరగనుంది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన నలుగురికి ఒలింపిక్స్ బెర్తులు దక్కనున్నాయి.

అమన్‌కు పారిస్ బెర్త్ గల్లంతు

బిష్కెక్(కజకిస్తాన్): భారత స్టార్ రెజ్లర్ అమన్ షెహ్రావత్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యాడు. ఆసియా ఒలింపిక్ రెజ్లింగ్ క్వాలిఫికేషన్ పోటీల్లో శుక్రవారం జరిగిన 57కిలోల విభాగం క్వాలిఫికేషన్ రౌండ్‌లో అమన్ 0-10 పాయింట్లతో స్థానిక ఆటగాడు ముక్త్రోర్లీ చేతిలో ఓడాడు. అంతకుముందు అమన్ కొరియాకు చెందిన సాంగ్వాన్ కిమ్ చేతిలో 11-1పాయింట్ల ఓటమిపాలవ్వడంతో సెమీస్ ఆశలు గల్లంతయ్యాయి. టోక్యో ఒలింపిక్స్‌లో అమన్ ఏడోస్థానంలో నిలిచాడు. ఇక 74కిలోల విభాగంలో జైదీప్ కజకిస్తాన్‌కు చెందిన ఓరోజోబెక్ చేతిలో 2-2తో సమంగా నిలిచాడు.

గుకేశ్, వైశాలి గెలుపు

క్యాండిడేట్ చెస్ ఛాంపియన్‌షిప్



టొరంటో(కెనడా): ఫిడే క్యాండిడేట్ చెస్-2024లో డి. గుకేశ్ తన హవాను కొనసాగిస్తున్నాడు. శుక్రవారం జరిగిన 12వ రౌండ్ పోటీలో డి. గుకేశ్, మహిళల విభాగంలో ఆర్ వైశాలి ప్రత్యర్థులపై విజయం సాధించారు. దీంతో గుకేశ్, నెపొంనిచ్చి, నకమురలతో కలిసి సంయుక్తంగా 7.5పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. మహిళల విభాగంలో వైశాలి.. అన్నా ముజ్‌చౌక్‌ను ఓడించింది. 12వ రౌండ్ తర్వాత నెపొంనిచ్చె, నకముర, గుకేశ్(7.5పాయింట్లు), కరునా(7), ప్రజ్ఞానంద(6), విదిత్(5), ఫిరోజియా(4.5), అబసోవ్(3) ఉన్నారు.

ఐపిఎల్‌లో నేడు

ఢిల్లీ × సన్‌రైజర్స్

వేదిక: ఢిల్లీ; రా.7.30గం॥లకు

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	7	6	1	12	0.67
కోల్‌కతా	6	4	2	8	1.39
చెన్నై	7	4	3	8	0.52
సన్‌రైజర్స్	6	4	2	8	0.50
లక్నో	7	4	3	8	0.12
ఢిల్లీ క్యాపిటల్స్	7	3	4	6	-0.07
ముంబయి	7	3	4	6	-0.13
గుజరాత్	7	3	4	6	-1.30
పంజాబ్‌కింగ్స్	7	2	5	4	-0.25
బెంగళూరు	7	1	6	2	-1.18

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

బిజెపి కుయుక్తులతో మళ్లీ చీలిన కేరళ కాంగ్రెస్

కొట్టాయం : కేరళలో ఉనికి చాటుకునేందుకు బిజెపి పదేపదే కుయుక్తులకు పాల్పడుతోంది. అప్రజాస్వామిక రీతుల్లో పార్టీలను ముక్కలు చేసే విద్యలో ఆరితేరిన బిజెపి తాజాగా 'కేరళ కాంగ్రెస్' ను ముక్కలు చేసింది. ఇటీవల కేరళ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బయటకు వచ్చిన సజి మంజకడంబిల్ నేతృత్వంలోని నాయకులతో వేరు కుంపటి పెట్టించింది. దీంతో సజి తదితరులు కేరళ కాంగ్రెస్ డెమోక్రటిక్ పేరుతో కొత్త పార్టీ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎకు మద్దతు ఇస్తామని ప్రకటించారు. శుక్రవారం కొట్టాయంలో జరిగిన సమావేశంలో పార్టీ చైర్మన్‌గా సాజి మంజకడంబిల్‌ను నియమించారు. అలాగే, వర్కింగ్ చైర్మన్‌గా దినేష్ కర్తాను, వైస్ చైర్మన్‌గా బాలు జి వల్లికర, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ ఉరులి కున్నంను నియమించారు.

శరత్ చంద్రారెడ్డి స్టేట్‌మెంటు రికార్డుకు కోర్టు అనుమతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సౌత్ గ్రూప్‌లో కీలక పాత్ర పోషించిన అరబిందో కంపెనీ డైరెక్టరు శరత్ చంద్రారెడ్డి స్టేట్‌మెంటును రికార్డు చేసేందుకు సిబిఐకి రౌస్ అవెన్యూ కోర్టు (ట్రయల్ కోర్టు) అనుమతినిచ్చింది. సిఆర్‌పిసి సెక్షన్ 164 కింద శరత్ చంద్రారెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని సిబిఐ శుక్రవారం ట్రయల్ కోర్టులో అప్లికేషన్ దాఖలు చేసింది. త్వరలోనే శరత్ చంద్రారెడ్డి స్టేట్‌మెంటును సిబిఐ రికార్డు చేయనుంది. సిసిటివి కెమెరా ముందు సిఆర్‌పిసి సెక్షన్ 164 కింద కేవలం సాక్షిగా మాత్రమే శరత్ వాంగ్మూలం రికార్డు చేయనున్నట్లు తెలిసింది. ఈ కేసు విచారణలో పూర్తిస్థాయిలో దర్యాప్తు సంస్థలకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సిబిఐకి శరత్ చంద్రారెడ్డి తెలిపినట్లు సమాచారం.

తెలంగాణ ఆడిట్ అడ్వైజరీ బోర్డ్ సభ్యులుగా ఎం.వేణుగోపాలరావు

ప్రజాశక్తి-హైదరాబాద్

సీనియర్ జర్నలిస్ట్ ఎం. వేణుగోపాలరావు తెలంగాణ స్టేట్ ఆడిట్ అడ్వైజరీ బోర్డ్ (ఎస్ఎఎబి) సభ్యులుగా నియమితులయ్యారు. 2024-26 రెండేళ్లపాటు ఆయన సభ్యులుగా కొనసాగనున్నారు. ఈమేరకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) తెలంగాణ అధికారి పి. మాధవి గురువారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు, వృధా ఖర్చులు, ఇతర లోపాలను సమీక్షిస్తూ ఈ బోర్డు తగిన సిఫార్సులను ప్రభుత్వానికి చేయనుంది. ఆయా రంగాల్లో నిష్ణాతులను బోర్డు సభ్యులుగా కాగ్ నియమిస్తుంది. సీనియర్ జర్నలిస్ట్ అయిన ఎం.వేణుగోపాలరావు ప్రజాశక్తిలో సుదీర్ఘ కాలం పనిచేశారు. ఎస్ఎఎబి సభ్యులుగా నియమితులైన వేణుగోపాలరావుకు ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, సిజిఎం వై.అచ్యుత్‌రావు అభినందనలు తెలిపారు.

చంద్రబాబు తరపున కుప్పంలో భువనేశ్వరి నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిఎస్ మునిరత్నంలతో కలిసి పట్టణ తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని చంద్రబాబు తరపున నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొద్దాం : భువనేశ్వరి

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొద్దామని భువనేశ్వరి అన్నారు. ర్యాలీలో ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు ఎంతో కష్టపడ్డారని, పెట్టుబడులు పెట్టేందుకు ఎంతోమంది పెట్టుబడిదారులు ముంచుకొచ్చారని వివరించారు. వైసిపి పాలనలో పెట్టుబడులు రాకపోగా వేధింపుల వల్ల ఉన్న పరిశ్రమలు తరలిపోతాయన్నారు. వైసిపి నేతల దోపిడీకి అడ్డుపడిన టిడిపి కార్యకర్తలను దారుణంగా చంపేశారని ఆరోపించారు. వైసిపి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. అన్ని ప్రాంతాల ప్రజలూ వైసిపి పాలనలో నలిగిపోయారని,. జగన్ పాలన నుంచి విముక్తి కోరుతున్నారని అన్నారు. నామినేషన్‌కు బయలుదేరినప్పుడు యువత, నిరుద్యోగులు, మహిళలు, వికలాంగులు, రైతులు వచ్చి నామినేషన్ ఫీజు ఇచ్చారని తెలిపారు.

ఇజ్రాయిల్ డ్రోన్ల దాడి

(మొదటి పేజీ తరువాయి)

దాడుల చక్రాన్ని ఆపాల్సిన సమయం ఆసన్నమైందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ స్పష్టం చేశారు. అయితే ఇరాన్‌పై జరిగిన తాజా దాడిని ఆయన ప్రకటనలో ప్రస్తావించలేదు. ఎలాంటి ప్రతీకార చర్యలనైనా సరే ఖండించాల్సిందేనని అన్నారు. ఇటలీలోని కాప్రి దీవిలో జరుగుతున్న జి-7 విదేశాంగ మంత్రుల సమావేశంలో పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.

ఎయిర్ ఇండియా విమానాల సస్పెన్షన్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెచ్చరిల్లిన నేపథ్యంలో టెల్ అవీవ్‌కు విమానాల రాకపోకలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. ఏప్రిల్ 30వరకు ఈ రద్దు నిర్ణయం కొనసాగుతుందని తెలిపింది. ఇప్పటికే టిక్కెట్ బుక్ చేసుకున్నవారికి రీ షెడ్యూల్ చేయడానికి లేదా టిక్కెట్ రద్దు చేసుకోవడానికి ఒకసారి అవకాశం ఇస్తున్నట్లు ప్రకటించింది.

మోడీ హయాంలో ప్రశ్నార్థకంగా మారిన ఇసి నిష్పాక్షికత

- సీతారాం ఏచూరి విమర్శ

కొజికోడ్: ఎన్నికల ర్యాలీల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాలు చేస్తున్నా, ఎన్నికల సంఘం పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ఆయన గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మతాన్ని తురుపుముక్కగా వాడుతూ ప్రధానే స్వయంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్నారని అన్నారు. ప్రధాని విద్వేషపూరిత వ్యాఖ్యల గురించి నిర్దిష్ట సమాచారాన్ని, ఆధారాలను ఎన్నికల సంఘానికి చేసిన ఫిర్యాదులో సిపిఎం పేర్కొందని, అయినా, ఇప్పటి వరకు కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఏచూరి తెలిపారు. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతను ప్రశ్నార్థకం చేస్తోందన్నారు. పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించాలంటే ఎన్నికల సంఘం తటస్థ పాత్ర చాలా అవసరమని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, మతోన్మాద చర్యలను తిప్పికొట్టడంలో వామపక్షాలు సమర్థవంతమైన పాత్ర నిర్వహిస్తున్నాయని అన్నారు. దేశ ప్రయోజనాల రీత్యా కేంద్రంలో బిజెపిని గద్దె దించి, వామపక్షాలను బలోపేతం చేయాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు.

"పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించడం ఎన్నికల సంఘం విధి అని రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంటోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి యథేచ్ఛగా ఉల్లంఘనలకు గురవుతున్నా ఇసి మౌనంగా ఉంటే, ఎన్నికల్లో పారదర్శకత, స్వేచ్ఛ ఇంకెక్కడుంటుంది. అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు ఉండవు." అని ఏచూరి అన్నారు. బీహార్‌లోని నెవడాలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ, ప్రతిపక్షాలు 'సనాతన ధర్మానికి వ్యతిరేకం' , రామనవమిని కూడా వ్యతిరేకిస్తారంటూ విద్వేషం వెళ్లగక్కారు. ఆయన వ్యాఖ్యలు ఎన్నికల నియమావళికి విరుద్ధం. ప్రధాని మతతత్వ, విభజన రాజకీయాలకు పదును పెడుతుంటే ఎన్నికల సంఘం ప్రేక్షక పాత్ర వహిస్తోందని ఏచూరి విమర్శించారు.

. దేశంలో స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు అయిన తరువాత కూడా నిరుద్యోగం అత్యధికంగా ఉంది, పట్టభద్రుల్లో నిరుద్యోగిత 42 శాతానికి చేరింది. ధరల పెరుగుదలతో ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యమైన ఈ రెండు అంశాలపై బిజెపి తన మేనిఫెస్టోలో ఒక్క ముక్క కూడా పేర్కొనలేదని ఏచూరి విమర్శించారు.



కేరళలో పాలక్కడ్ నుంచి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి విజయరాఘవన్‌కు మద్దతుగా నిర్వహించిన ప్రచార సభలో ప్రసంగిస్తున్న సీతారాం ఏచూరి

ఎన్నికల బాండ్లపై ఇడి స్పందించదేం?

కేంద్రంలో బిజెపి కనుసన్నల్లో పని చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలు వ్యవహరిస్తున్న తీరుపై సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల బాండ్ల (ఇబి)కు సంబంధించిన కేసులను దర్యాప్తు చేయటానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ఎందుకు ఉపయోగించటం లేదని ఏచూరి ప్రశ్నించారు. ఒక జాతీయ ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. ఎన్నికల బాండ్ల విషయంలో మనీలాండరింగ్ అక్రమాలు జరిగియాన్నది చాలా స్పష్టంగా తెలుస్తోందని, ఇందుకు అనేక కేసులు ఉదాహరణగా ఉన్నా ఇడి పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. కొన్ని కంపెనీలు తాము సంపాదించిన లాభాల కంటే చాలా రెట్లు అధికంగా ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశాయని, మరికొన్ని అవి నష్టాలు పాలైనా..బాండ్లను కొనుగోలు చేశాయని ఆయన తెలిపారు. లాభాల్లేని కంపెనీలకు, నష్టాలు పాలైన కంపెనీలకు ఎన్నికల బాండ్లు కొనేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయా? దర్యాప్తు చేయడానికి ఈ చిన్న ప్రశ్న సరిపోదా? అయినా కూడా ఇడి ఎందుకు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఏచూరి నిలదీశారు. ఫిబ్రవరి 15న సుప్రీంకోర్టు ఈ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసిన విషయం విదితమే.

చెన్నయ్‌లోని ఒక పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన అనంతరం సిరా చుక్క చూపిస్తున్న ఎంకె స్టాలిన్ దంపతులు

చెన్నయ్‌లో ఓటేసిన స్టాలిన్ దంపతులు

- ఓటు వేయడానికి వచ్చి వడదెబ్బకు ముగ్గురు మృతి

ప్రజాశక్తి- చెన్నయ్ ప్రతినిధి

తమిళనాడులో శుక్రవారం లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పాండిచ్చేరి సహా 40 లోక్‌సభ స్థానాలకు ఉదయం 7 నుంచి సాయంత్రం ఏడు గంటల వరకూ పోలింగ్ జరిగింది. రాత్రి ఏడు గంటలకు 72.09 శాతంగా పోలింగ్ నమోదైంది.

చెన్నయ్ మెట్రోపాలిటిన్ సిటీలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధురైలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు రామకృష్ణ దంపతులు, ఎంపి అభ్యర్థి సు.వెంకటేశన్, దిండిగల్ సిపిఎం అభ్యర్థి ఆర్.సచ్చిదానందన్ ఓటు వేశారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా తన హక్కు వినియోగించుకున్నారు. దక్షిణ చెన్నయ్‌లో తమిళనాడు మాజీ గవర్నర్, ఎంపి అభ్యర్థి తమిళసై సౌందర్యరాజన్ ఓటు వేశారు. రాష్ట్రంలో పోలింగ్ సందర్భంగా వడదెబ్బకు ముగ్గురు వృద్ధులు మృతి చెందారు. కల్లకుర్చి, తిరుమని, సేలంలలో ఈ ఘటనలు చోటు చేసుకున్నారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఒక మహిళ ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 950 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పాండిచ్చేరిలో ఒక్క ఎంపి సీటుకు అత్యధికంగా 26 మంది పోటీలో నిలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా 68,321 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి సత్యప్రద సాహు తెలిపారు.

భయం..భయంగా బస్తర్ పోలింగ్

రాయ్‌పూర్ : భద్రతాదళాల కాల్పుల్లో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన బస్తర్‌లో శుక్రవారం పోలింగ్ భారీ బందోబస్తు మధ్య జరిగింది. అనూహ్యంగా జరిగిన సంఘటన షాక్ నుండి స్థానిక గిరిజనులు ఇంకా కోలుకోలేదు. అయినా లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో ఓటు వేయడానికి పోలీస్ పహారా మధ్య బస్తర్‌లోని అనేక ప్రాంతాల్లో గిరిజనులు పోలింగ్‌స్టేషన్లకు వచ్చారు. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతం కావడంతో ఉదయం ఏడు గంటలకు బస్తర్‌లో పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ ముగిసే సమయానికి 64శాతానికి పైగా ఓట్లు పోల్‌అయినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో 66శాతానికి పైగా ఓట్లు పోల్ అయ్యాయి.

నిజానికి ప్రభుత్వ యంత్రాంగం పోలింగ్ ప్రక్రియను ప్రతిష్టగా తీసుకుంది. కాల్పుల సంఘటనకు ముందు, ఆ తరువాత కూడా పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాయి. పోలింగ్ ప్రక్రియను బహిష్కరించాలని చాలారోజుల క్రితమే మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఆమేరకు కరపత్రాలు పంపిణీ చేశారు. అయితే. కాంకర్ కాల్పుల తరువాత స్థానికంగా ఎక్కడ చూసినా పోలీసులు, భద్రతాదళాలే కనిపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి

ఇంకా షాక్‌లోనే...

భద్రతా దళాలు కాల్పులు సృష్టించిన భయోత్పాతం నుండి గిరిజనులు ఇంకా కోలుకోలేదు. ఏం జరిగింది... ఎలా జరిగిందన్నదానిపై పూర్తిస్థాయి స్పష్టత రాలేదు. నాలుగురోజుల తరువాత కూడా సంఘటన గురించి నోరుతెరచి మాట్లాడటానికి స్థానిక గిరిజనులు సిద్ధపడటంలేదు. పోలింగ్ రోజు కూడా అదే పరిస్థితి. కాల్పుల్లో మృతి చెందిన వారికి సంబంధించిన పూర్తిస్థాయి సమాచారం ఇంకా స్థానిక గిరిజనులకు చేరలేదు. పోలీస్ అధికారులు కూడా మరణించిన అందరి వివరాలను వెల్లడించలేదు. మరోవైపు సంఘటన స్థలంలో 50 నుండి 70 మందిదాకా మావోయిస్టులు ఉన్నట్లు చెబుతున్నారు. సంఘటన స్థలంలో దొరికింది 29 మృత దేహాలే కావడంతో మిగిలిన వారు ఏమయ్యారన్న ఆందోళన స్థానిక కుటుంబాల్లో నెలకొంది. బస్తర్ అంతా భారీ సంఖ్యలో భద్రతా దళాలు మొహరించి ఉండటం, పెద్ద ఎత్తున నిఘా దళాలు సంచరిస్తుండటంతో వారి కళ్లు కప్పి తప్పించుకోవడం అసాధ్యమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఏ క్షణంలో ఏ వార్త వినాల్సివస్తుందోనన్న అందోళన స్థానికంగా నెలకొంది.

బలగాల మోహరింపు....

కొన్ని సంవత్సరాల క్రితం 25 వేలగా ఉన్న భద్రతా దళాలు ప్రస్తుతం దాదాపుగా లక్షమందికి చేరినట్లు కొద్దిరోజుల క్రితం బస్తర్ ఐజి పి.సుందర్‌రాజ్ చెప్పిన విషయం తెలిసిందే. మావోయిస్టులపై చర్యలు తీసుకోవడమే వీరి ప్రధాన పని. పోలింగ్ ప్రశాంత నిర్వహణ కోసం ఎన్నికల కమిషన్ కూడా భారీ ఏర్పాట్లు చేసింది. ఆంధ్రప్రదేశ్,తెలంగాణలతో పాటు సమీప ప్రాంతాల నుండి భారీ ఎత్తున అదనపు దళాలను బస్తర్‌కు తరలించింది. ఈ లోక్‌సభ నియోజకవర్గంలో 11 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మొత్తం 1961 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ పర్యవేక్షణ కోసం ఏడు హెలికాప్టర్లను వినియోగించారు. అన్ని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద కూడా బిఎస్‌ఎఫ్ దళాలను మొహరించారు. వీరుగాక 300 కంపెనీల రాష్ట్ర పోలీసులు, 350 కంపెనీల సిఐఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్ దళాలు కూడా ఎన్నికల విధుల్లో ఉన్నాయి. (వీరందరూ కలిపి 60వేల మందికన్నా పైనే) ఇవిగాక సాధారణంగా జరిగే పోలీస్ పెట్రోలింగ్, డ్రోన్లతో నిఘా యథావిధిగా కొనసాగాయి.

పాలస్తీనా పూర్తి సభ్యత్వానికి మళ్లీ మోకాలడ్డిన అమెరికా

- భద్రతా మండలి తీర్మానాన్ని వీటో చేసిన వైనం
- పలు దేశాల ఖండన

న్యూయార్క్ : ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనాకు పూర్తి సభ్యత్వ గుర్తింపునిచ్చే తీర్మానాన్ని అమెరికా వీటో చేసింది. పాలస్తీనా అభ్యర్థన మేరకు 192 దేశాలతో కూడిన ఐరాస జనరల్ అసెంబ్లీ ఆమోదించి పంపిన తీర్మానంపై శుక్రవారం భద్రతామండలిలో ఓటింగ్ నిర్వహించగా 15 మంది సభ్యులకు 12 మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. బ్రిటన్, మరో దేశం ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. అమెరికా ఈ తీర్మానాన్ని వీటో చేసింది. ఈ విషయంలో తాను ఎక్కడ ఒంటరిపాటు అవుతానోనన్న దాంతో అమెరికా భద్రతా మండలిలోని రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చి ఓటింగ్‌కు అవి గైర్హాజరయ్యేలా చూసుకుంది. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతకు అమెరికా వత్తాసు పలుకుతోందనడానికి ఇది మరొక నిదర్శనం. రెండు దేశాల ఏర్పాటే పాలస్తీనా సమస్యకు పరిష్కారం అన్న సూత్రానికి అనుకూలమని చెప్పే అమెరికా, ఇప్పుడీ తీర్మానాన్ని వీటో చేయడం దాని ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని పాలస్తీనా లిబరేషన్ అథారిటీ విమర్శించింది.

అమెరికా వీటో చేయడాన్ని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి కట్జ్ స్వాగతించగా అనేక దేశాలు తీవ్రంగా ఖండించాయి. అమెరికా వీటోచేయడాన్ని దారుణమైన దూకుడు చర్యగా పాలస్తీనా అభివర్ణించింది. ఈ చర్యతో పాలస్తీనా ప్రాంతాన్ని మరింత అగాధంలో నెట్టేవేసిందని పాలస్తీనా అథారిటీ అధ్యక్షులు మహ్మద్ అబ్బాస్ కార్యాలయం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా చర్యను అనైతికమని, అసమర్ధనీయమని ఖండించింది. తీర్మానం ఆమోదించకపోయినా ఇదేమీ తన సంకల్పాన్ని నీరుగార్చలేదని ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనా రాయబారి రియాద్ మన్సూర్ వ్యాఖ్యానించారు. తమ ప్రయత్నాలను ఆపు చేయబోమన్నారు. పాలస్తీనా దేశం ఏర్పడడం అనివార్యమన్నారు. ఇది వాస్తవమన్నారు. ఖతార్, ఈజిప్ట్, టర్కీలు కూడా అమెరికా చర్యను తీవ్రంగా ఖండించాయి. పాలస్తీనాకు తాము అండగా వుంటామని ప్రకటించాయి. తీర్మానం విషయంలో ఇంతకన్నా భిన్నంగా వుంటుందని తాము ఊహించలేదని పేర్కొన్నాయి.

భద్రతా మండలి తీర్మానాన్ని వీటో చేస్తున్న అమెరికా దౌత్యవేత్త

ప్రశాంతంగా తొలి దశ

(మొదటి పేజీ తరువాయి)

విభజించారు. అందులో ఒకటి ఇన్నర్ మణిపూర్ లోక్‌సభ నియోజకవర్గం కాగా, రెండోది అవుటర్ మణిపూర్ లోక్‌సభ నియోజకవర్గం. తొలి విడతలో ఇన్నర్ మణిపూర్ లోక్‌సభ స్థానానికి పోలింగ్ నిర్వహించారు.

నాగాలాండ్‌లోని ఆరు జిల్లాల్లో జీరో ఓటింగ్

నాగాలాండ్‌లోని ఏకైక లోక్‌సభ స్థానానికి శుక్రవారం ఒకే దశలో పోలింగ్ జరిగింది. అయితే, ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ నేపథ్యంలో కొన్ని ప్రాంతాల ప్రజలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. దీంతో నాగాలాండ్‌లోని ఆరు జిల్లాల్లో జీరో ఓటింగ్ నమోదైంది. ఫ్రాంటియర్ నాగాలాండ్ టెరిటరీ (ఎఫ్ఎన్‌టి)ని ఏర్పాటు చేయాలని తూర్పు నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ (ఈఎన్‌పిఒ) 2010 నుంచి డిమాండ్ చేస్తున్నది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనిపై స్పందించకపోవడంపై ఏడు గిరిజన సంఘాలతో కూడిన ఈ సంస్థ లోక్‌సభ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చింది. ఎన్నికల ప్రచారం కోసం ఏ రాజకీయ పార్టీని అనుమతించబోమని పేర్కొంది. అలాగే 20 అసెంబ్లీ సీట్లున్న ఆరు జిల్లాల్లో పబ్లిక్ ఎమర్జెన్సీ ప్రకటించింది. కాగా, ఈ ఆరు జిల్లాల్లో సుమారు నాలుగు లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. దీంతో 738 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతోపాటు భారీగా బందోబస్తు ఉంచారు. అయితే తూర్పు నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ (ఈఎన్‌పిఒ) నిరసన పిలుపునకు ఆరు జిల్లాల ప్రజల మద్దతిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌కు సంఘీభావంగా శుక్రవారం ఇంట్లోనే ఉండిపోయారు. దీంతో మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆరు జిల్లాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఓటింగ్ నమోదు కాలేదని ఎన్నికల అధికారి తెలిపారు.

నేవీ నూతన చీఫ్‌గా దినేష్ త్రిపాఠి

న్యూఢిల్లీ : నేవీ చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం నేవీ చీఫ్‌గా ఉన్న అడ్మిరల్ ఆర్ హరి కుమార్ ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. భారత ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ఇదే ఏడాది మే 31న రిటైర్ కానున్న నేపథ్యంలో ఆర్మీలో మరిన్ని మార్పులు చేపట్టనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ప్రస్తుతం త్రిపాఠి నేవీ వైస్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. ఆర్ హరికుమార్ అనంతరం నేవీలో సీనియర్ అధికారి దినేష్ త్రిపాఠినే కానుండటంతో ఆయనను నేవీ చీఫ్‌గా నియమించినట్లు వారు పేర్కొన్నారు. 1964 మే 15న జన్మించిన ఆయన 1985 జులై 1న భారత నేవీ ఎగ్జిక్యూటివ్ విభాగంలో చేరారు. రేవాలోని సైనిక్ స్కూల్, ఖడక్వాస్లాలోని ఎన్‌డిఎ పూర్వ విద్యార్థి అయిన త్రిపాఠి.. నావల్ వార్ కాలేజ్ గోవాతో పాటు అమెరికాలోనూ వివిధ కోర్సులు పూర్తి చేశారు. కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్‌లో నిపుణుడిగా పేరుగాంచిన ఆయన వివిధ హోదాల్లో సేవలందించారు. వైస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు వెస్టర్న్ నావల్ కమాండ్‌కు ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఐఎన్ఎస్ వినాస్‌కు కమాండర్‌గానూ వ్యవహరించారు.

దినేష్ త్రిపాఠి

'దూరదర్శన్' కాషాయీకరణ

- రంగు మారిన డిడి న్యూస్ కొత్త లోగో
- తప్పుబడుతున్న నెటిజన్లు
- బిజెపి ప్రచార మాధ్యమంగా మారిందని ఆరోపణలు

న్యూఢిల్లీ : మోడీ సర్కారు హయాంలో ప్రతి రంగమూ కాషాయీకరణ మయం అవుతున్నది. ఇప్పటికే విద్య కాషాయీకరణను మొదలు పెట్టిన మోడీ ప్రభుత్వం.. అందుకు తగిన విధంగా సిలబస్‌లలో మార్పులు, చేర్పులు చేస్తూ వస్తున్నది. ఇప్పుడు దేశ ప్రజలు వీక్షించే ప్రభుత్వ ప్రసార దూరదర్శన్ ఛానెల్ పైనా బిజెపి సర్కారు కన్ను పడింది. డిడి న్యూస్ కొత్త లోగో కాషాయ రంగును సంతరించుకున్నది. ప్రభుత్వ ఆధీనంలో నడిచే ఈ వార్తా ఛానెల్ సోషల్ మీడియా పోస్ట్‌లో కొత్త లోగోను ఆవిష్కరించింది.

అయితే, డిడి న్యూస్ కలర్ మార్పు చాలా మందికి నచ్చటం లేదు. దీంతో ప్రభుత్వ తీరుపై పలువురు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొందరు నెటిజన్లు అయితే ఈ కలర్ నచ్చలేదనీ, మోడీ సర్కారు ఉద్దేశపూర్వకంగానే ఎన్నికల సమయంలో ఇలాంటి మార్పులు చేస్తున్నదని ఆరోపిస్తున్నారు. ఇది ప్రభుత్వ ప్రసార మాధ్యమాన్ని 'కాషాయీకరించటం' అని అభివర్ణించారు.

ఈ అంశంపై ప్రసార భారతి మాజీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జవహర్ సిర్కార్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. తాను దూరదర్శన్ కాషాయీకరణ పట్ల ఆందోళనను వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. దూరదర్శన్.. పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ ప్రసార భారతి విభాగాలలో ఒకటి. మరొకటి ఆల్ ఇండియా రేడియో.

గత నెలలో దూరదర్శన్ నేషనల్ ప్రతిరోజూ ఉదయం 6.30 గంటలకు అయోధ్యలోని రామ మందిరంలో జరిగే హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తుందని తెలిపింది. కాగా, కేంద్రంలోని మోడీ సర్కారు.. దూరదర్శన్‌ను బిజెపి పార్టీ ప్రసార, ప్రచార మాధ్యమంగా వాడుకుంటున్నదనే ఆరోపణలూ ఇప్పటికే ఉన్నాయి. ఆ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా వచ్చిన 'కేరళ స్టోరీ' చిత్రాన్ని ఈనెలలో దూరదర్శన్ ప్రసారం చేయటాన్ని నెటిజన్లు ఉదహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని దూరదర్శన్‌లో ప్రసారం చేయటంపై కేరళ సీఎం పినరయి విజయన్ సైతం తప్పుబట్టారు. ఈ చిత్ర ప్రసారం లోక్‌సభ ఎన్నికల సమయంలో మత ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తుందనీ, ప్రభుత్వ ప్రసార సంస్థ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. ఈ సినిమా పోలరైజేషన్‌ను ప్రేరేపించిందని విజయన్ తెలిపారు.

బాలుడిపై హిందీ టీచర్ లైంగిక వేధింపులు

- కర్ణాటకలోని గిరిజన పాఠశాలలో దారుణం

మైసూరు : 17 ఏళ్ల పదో తరగతి విద్యార్థిపై హిందీ టీచర్ లైంగిక వేధింపులకు పాల్పడిన దారుణం కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలో చోటుచేసుకుంది. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం బాధిత విద్యార్థి బిఆర్ హిల్స్‌లో గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకుంటున్నాడు. ఈ నెల 5 రాత్రి విద్యార్థి చదువుకుంటుండగా, తన ఇంటికి రావాలని హిందీ టీచర్ అరుణ్‌కుమార్ విద్యార్థికి మరో టీచర్ ద్వారా కబురు పంపాడు. దీంతో అరుణ్‌కుమార్ ఇంటికి విద్యార్థి వెళ్లాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న టీచర్ విద్యార్థిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. తరువాత రోజు అంటే ఈ నెల 6న పరీక్ష రాసిన అనంతరం ఈ విషయాన్ని విద్యార్థి వార్డెన్‌కు చెప్పడంతో ఆయన అధికారులకు సమాచారం అందించారు. దీంతో అరుణ్‌కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత విద్యార్థికి పరిహారం కింద రూ.లక్ష అందజేశారు.

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థుల జాబితా

న్యూఢిల్లీ : 18వ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేస్తున్న సిపిఎం అభ్యర్థుల జాబితాను పార్టీ సెంట్రల్ కమిటీ కార్యాలయం శుక్రవారం విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం దేశవ్యాప్తంగా 52 స్థానాల్లో సిపిఎం అభ్యర్థులు పోటీ చేస్తున్నారు

క్రమ సంఖ్య	రాష్ట్రం/యుటి	నియోజకవర్గం	అభ్యర్థి పేరు
1	అండమాన్ నికోబార్	అండమాన్ నికోబార్ ద్వీపాలు	డి.అయ్యప్పన్
2.	ఆంధ్రప్రదేశ్	అరకు(ఎస్‌టి)	పి.అప్పలనర్స
3.	అస్సాం	బర్పేట	మనోరంజన్ తలుక్దర్
4.	బీహార్	ఖగరియా	సంజయ్‌కుమార్
5.	జార్ఖండ్	రజ్మహల్(ఎస్‌టి)	గోపెన్ సోరెన్
6.	కర్ణాటక	చిక్కాబళ్లాపూర్	ఎంపి మునివెంకటప్ప
7.	కేరళ	కాసరగోడ	ఎంవి బాలకృష్ణన్ మాస్టర్
8.		కన్నూర్	ఎంవి జయరాజన్
9.		వడకం	కెకె శైలజా టీచర్
10.		కోజికోడ్	ఎలమరం కరీం
11.		పోన్నాని	కె.ఎస్.హంస
12.		మలప్పురం	వి వసీఫ్
13.		అలథోర్(ఎస్‌సి)	కె.రాధాకృష్ణన్
14.		పాలక్కడ	ఎ.విజయరాఘవన్
15.		ఛలకుడీ	సి.రవీంద్రనాథ్
16.		ఎర్నాకులం	కె.జె.శైన్ టీచర్
17.		ఇడుక్కి	జోయస్ జార్జ్
18.		అలప్పుజ	ఎఎం అరిఫ్
19.		పథంమిథట్ట	టిఎం థామస్ ఐజాక్
20		కొల్లాం	ఎం. ముకేశ్
21.		అట్టింగల్	వి జోయ్
22.	మహారాష్ట్ర	హింగోళి	విజయ్ గభనే
23.	పంజాబ్	జలంధర్ (ఎస్‌సి)	పురుషోత్తమ్ లాల్‌బిల్గా
24.	రాజస్థాన్	సికాం	ఆమ్రా రామ్
25.	తమిళనాడు	మధురై	సు వెంకటేశన్
26.		దిండిగల్	ఆర్.సచిదానందం
27.	తెలంగాణ	భువనగిరి	ఎండి జహంగీర్
28.	త్రిపుర	త్రిపుర ఈస్ట్(ఎస్‌టి)	రాజేంద్ర రెంగ్
29.	వెస్ట్ బెంగాల్	జల్‌పైగురి(ఎస్‌సి)	దెవ్‌రాజ్ వర్మన్
30.		కృష్ణానగర్	ఎస్.ఎం. సాది
31.		డుమ్ డుమ్	సుజన్ చక్రవర్తి
32.		జాదవ్‌పూం	శ్రీజన్ భట్టాచార్యా
33.		కొల్‌కత్తా దక్షిణ్	సైరా సాహా హలీం
34.		హౌరా	సబ్యాసి ఛట్టర్జీ
35.		శ్రీరాంపూర్	దీప్సితా ధర్
36.		హూగీ	మోనోదీప్ ఘోష్
37	.	తమ్లుక్	సయాన్ బెనర్జీ
38.		బనుకుర	నిలంజన్ దాస్‌గుప్తా
39.		విష్ణుపూర్(ఎస్‌సి)	సితల్ కైబర్త
40.		బర్ధమాన్ పుర్బా(ఎస్‌సి)	నిరబ్ ఖాన్
41.		అసంసోల్	జహనారా ఖాన్
42.		ముర్షిదబాద్	ఎండి. సలీమ్
43.		రాణాఘాట్(ఎస్‌సి)	అలకేశ్ దాస్
44.		బర్ధమాన్-దుర్గాపూర్	సుకృతి గోషల్
45.		బోలాపూర్ (ఎస్‌సి)	శయమలి ప్రధాన్
46.		బరక్‌పూర్	దేవ్‌దత్ ఘోష్
47.		బసిర్‌ఘాట్	నిరపదా సర్దార్
48.		డైమెండ్ హర్బర్	ప్రతిక్ ఉర్ రహ్మాన్
49.		మథురపూర్(ఎస్‌సి)	డా. శరత్ చంద్ర హల్దార్
50.		జర్‌గ్రామ్(ఎస్‌టి)	సోనామణి తుడు
51.		అరంబాగ్(ఎస్‌టి)	విప్లవ్‌కుమార్ మెయిత్రా
52.	ఒడిషా	భువనేశ్వర్	సురేష్‌చంద్ర పాణిగ్రాహి

హెడ్‌క్వార్టర్స్ వీడి వెళ్లొద్దు

- కార్యదర్శులు, హెచ్‌ఒడిలకు ప్రభుత్వం ఆదేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉన్నతాధికారులు ఎవరూ పాలనా ప్రధాన కేంద్రాన్ని వీడి వెళ్లరాదంటూ సాధారణ పరిపాలనశాఖ సర్క్యులర్ జారీ చేసింది. అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతోపాటు శాఖాధిపతులు కూడా ముందస్తు సమాచారం, అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ వీడి వెళ్లరాదని ఆ ఆదేశాల్లో పేర్కొంది. కార్యదర్శుల నుంచి ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల వరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అనుమతి తీసుకోవాలని, శాఖాధిపతులు తమ శాఖల కార్యదర్శుల నుంచి అనుమతి తీసుకోవాలని ఆ సర్క్యులర్‌లో తెలిపింది.

సిపిఎం అభిమాని వీరంరాజు మృతి

- నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు

ప్రజాశక్తి-పంగులూరు (బాపట్ల జిల్లా)

సిపిఎం అభిమాని జొన్నలగడ్డ వీరంరాజు (70) శుక్రవారం మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన చికిత్స పొందుతూ గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. వీరంరాజు చిన్నప్పటి నుంచి వామపక్ష భావజాలం కలవారు. బాపట్ల జిల్లా పంగులూరు మండలం బైటమంజులూరు గ్రామం ఆయన స్వగ్రామం. వీరంరాజుకు భార్య వెంకటరమణ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండో కుమార్తె పద్మ.. ప్రజాశక్తి దినపత్రిక 'స్నేహ' డెస్క్‌లో సబ్‌ఎడిటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అల్లుడు అనిల్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. శనివారం బైటమంజులూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వీరంరాజు మృతికి ప్రజాశక్తి ఎడిటర్ బి. తులసీదాస్, సిజిఎం వై. అచ్యుతరావు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ జారీలో సందిగ్ధత తొలగించాలి

- సిఇఒకు బొప్పరాజు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియలో అధికారుల మధ్య నెలకొన్న సందిగ్ధత తొలగిస్తూ స్పష్టమైన సూచనలు చేయాలని ఎన్నికల కమిషన్‌కు ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఎపిజెఎసి అమరావతి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాను ఎపిజెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రతినిధుల బృందం పలిశెట్టి దామోదర్, కె రమేష్‌కుమార్, వివి మురళీకృష్ణనాయుడు కలిసి వినతిపత్రం అందజేశారు. రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, అవి నిరూపణ కాకపోయినప్పటికీ నిజాయతీగా పనిచేసే ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం కోల్పోయే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్లను వారి సొంత నియోజకవర్గంలో ఏర్పాటు చేసి ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేయానికి వీలుగా మే నెల మొదటి వారంలో స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రకటించి, వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పించాలని సిఇఒను కోరారు.

ఓటుతోనే దేశం పటిష్టం : బంగూర్ సిమెంట్

హైదరాబాద్ : పారిశ్రామిక సంస్థలు సాధారణంగా ఓటు హక్కు వినియోగంపై పెద్దగా పట్టించుకోవు. కానీ బంగూరు సిమెంట్ ప్రజలను ఓటు వేయడానికి ప్రోత్సహిస్తూ వినూత్నమైన మల్టీమీడియా ప్రచారాన్ని ప్రారంభించినట్లు పేర్కొంది. 'ఓట్ సాలిడ్.. దేశ సాలిడ్' అనే సందేశంతో దీన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపింది. తన వెబ్‌సైట్‌లో ఓట్ కా వచన్ బటన్ ద్వారా ఓటు వేయాలని చేసిన ప్రతిజ్ఞలకు.. వారి తరుపున తాము సామాజిక కార్యక్రమాలకు ప్రతీ ప్రతిజ్ఞకు ఒక్క కిలో సిమెంట్‌ను విరాళంగా ఇవ్వనున్నామని పేర్కొంది.

ప్రయివేటుకు మాంగనీస్ ధారాదత్తం

- పర్యావరణ పరిరక్షణ గాలికి
- ఆందోళనలో ప్రజానీకం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లాలో నిక్షిప్తమైవున్న మాంగనీస్ గనులను కారు చౌకగా ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతోంది. పర్యావరణ పరిరక్షణ పూర్తిగా గాలికి వదిలేసింది. దీంతో, ఓవైపు గనుల దోపిడి, మరోవైపు కాలుష్యంతో ప్రజానీకం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జిల్లా గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం, నెల్లిమర్ల, రాజాం, తెర్లాం మండలాలు మాంగనీస్ గనులకు పెట్టింది పేరు. ఇక్కడి భూగర్భంలో నిక్షిప్తమైవున్న గనులకు ప్రపంచ స్థాయిలో మంచి డిమాండ్ ఉంది. ఎపిలో మాంగనీస్ గనులనేసరికి ఈ ప్రాంతాలే గుర్తుకు వస్తాయి. గడిచిన 50ఏళ్ల క్రితం నుంచి సుమారు 30బ్లాకుల్లో మాంగనీస్ తవ్వకాలు జరుగుతున్నాయి. దేశ, విదేశాల్లో వీటిని వినియోగిస్తున్నారు. ఇనుము, కాపర్ వంటి రకరకాల లోహాలను కరిగించడంతోపాటు వివిధ రకాల తయారీకి మాంగనీస్ ఎంతో దోహదపడుతుంది. ఈ ప్రాంతంలోని మాంగనీస్ అత్యంత నాణ్యతగా ఉండడంతో సెయిల్, గెయిల్ వంటి ప్రభుత్వ రంగ స్టీల్‌ప్లాంటులకు కేటాయించాలన్న ఉద్దేశంతో ఈ ప్రాంతంలోని సుమారు రెండు దశాబ్దాల కితం ఇక్కడి మాంగనీస్ గనులను కొత్తగా లీజుకు ఇవ్వకుండా నిలిపివేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సహజ వనరుల లీజు పద్ధతిని పెట్టుబడిదారులకు మరింత సులభతరం చేసి, ఓపెన్ బిడ్ రూపంలో కేటాయిస్తోంది. ఈ క్రమంలో ఎపి ఎంఎంసి (ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ కనస్ట్రక్షన్) 1966ను సరళతరం చేసి, 2022 మార్చి 14న ఎపి ఎంఎంఎఆర్‌ను విడుదల చేసింది. ఇందులో భాగంగా జిఒ నెంబర్ 30, 14లను తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే విజయనగరం జిల్లాలోని వివిధ మండలాల్లోవున్న మాంగనీస్ గనులను వివిధ ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టింది. 56లక్షల మెట్రిక్ టన్నులు మాంగనీస్ గల గిరివిడి మండలం దేవాడ బ్లాక్‌ను మహాలక్ష్మీ మినరల్స్ అనే ప్రైవేట్ కంపెనీ దక్కించుకుంది. జిల్లాలోని సుమారు 19మాంగనీస్ బ్లాకులను ఆర్‌బిఎస్-ఎస్‌డి-2, మోర్ ఎల్లాయిస్ వంటి కంపెనీలు దక్కించుకుంది. 2022 నవంబర్ 22న కొండపాలెం బ్లాక్ తవ్వకాలకు డిసెంబర్ 21న అధికారులు ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులు తీవ్ర అభ్యంతరం తెలిపిన సంగతి తెలిసిందే. గరిడివి మండలం దేవాడ బ్లాక్ తవ్వకాలపైనా ఇప్పట్లో ఆందోళన వ్యక్తమైంది. జిల్లా అత్యంత వెనుకబడి ఉన్నందున స్టీల్, ఫెర్రో ఎల్లాయిస్ వంటి పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో ఏర్పాటుచేసి, వాటికి స్థానికంగావున్న మాంగనీస్ గనులను కేటాయించాలని ఈ గ్రామాల్లోని ప్రజలు, కార్మికులు డిమాండ్ చేశారు. నివాసాలకు కేవలం 500మీటర్ల దూరంలో తవ్వకాలు చేపడితే కాలుష్య సమస్య ఎదుర్కోవాల్సివస్తుందని, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయని కూడా స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని అధికారులు చెప్పినప్పటికీ ఆచరణలో అటువంటి చర్యలేవీ కనిపించడం లేదు. మరోవైపు తవ్వకాలకు అనుమతులు చకచకా ఇచ్చేస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం, గతంలో చంద్రబాబు ప్రభుత్వం బిజెపి విధానాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నాయని, ప్రస్తుత ఎన్నికల్లో పాలకపార్టీలకు బుద్ధిచెప్పాలని జనం చర్చించుకుంటున్నారు.

మాంగనీస్ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

అత్యంత విలువైన, నాణ్యమైన మాంగనీస్ గనులు నిక్షిప్తమైవున్న చీపురుపల్లి నియోజకవర్గంలో స్టీల్, ఫెర్రోఎల్లాయిస్ తదితర మాంగనీస్ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. తద్వారా విజయనగరం జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంది. వలసలు నివారించవచ్చు. ఇక్కడి విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల ఈ ప్రాంతం మరింత దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కోవాల్సివస్తుంది.

- అంబళ్ల గౌరినాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి

బిజెపికి ఊడిగం చేస్తున్న టిడిపి, వైసిపి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి- ఆలూరు (కర్నూలు)

ఆలూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

ఆంధ్రప్రదేశ్‌కు పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి రాష్ట్రానికి అన్ని విధాలుగా అన్యాయం చేసిన బిజెపికి టిడిపి, వైసిపి ఊడిగం చేస్తున్నాయని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. ఎపి న్యాయ్‌యాత్రలో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరు పాత బస్టాండ్ ఆవరణంలో, ఆదోని, ఎమ్మిగనూరులో సభ నిర్వహించారు. అంతకు ముందు వైఎస్ షర్మిలకు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఆయా సభల్లో ఆమె మాట్లాడుతూ.. మద్దతు ధరల స్థిరీకరణ కోసం రూ. మూడు వేల కోట్లు, పంట నష్టపరిహారం కోసం రూ. రూ.నాలుగు వేల కోట్ల నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి అన్నదాతలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ఆలూరు నియోజకవర్గంలో వేదవతి, నగరడోన రిజర్వాయర్ నిర్మిస్తానని మాటిచ్చిన సిఎం కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యారని వివరించారు. రాష్ట్రమంతా వైసిపి మాఫియా రాజ్యమేలుతోందన్నారు. ఎక్కడ చూసినా మద్యం మాఫియా, మట్టి మాఫియా, ఇసుక మాఫియా చెలరేగిపోతోందని విమర్శించారు. రైతును వైఎస్ఆర్ రాజును చేస్తే.. వైసిపి హయాంలో రైతు అప్పుల పాలయ్యారని తెలిపారు. వైసిపికి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టేనన్నారు. ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబం పేకాట, భూ కబ్జాలు, మద్యం, ఇసుక దందాలతో అభివృద్ధి చెందిందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి, యువత ఉద్యోగాల కోసం కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కర్నూలు ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్, సిపిఎం నాయకులు కెపి.నారాయణ స్వామి, పి.హనుమంతు, సిపిఐ నాయకులు భూపేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

కడప కోర్టు తీర్పుపై హైకోర్టుకు వెళతా : సునీత

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య గురించి మాట్లాడకూడదని కడప కోర్టు ఇచ్చిన తీర్పుకు సవాల్ చేస్తూ హైకోర్టుకు వెళ్తానని వివేక కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత తెలిపారు. వైఎస్ఆర్ జిల్లా పులివేందులలో ఇంటింటి ప్రచారం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేక హత్య కేసులో నిందితులైన వైసిపి నాయకులు తనను ఏదో ఒక రకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పులివెందులలో తాను ప్రచారం చేయకుండా కేసులు వేస్తున్నారన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలు మాత్రమే వివేకా హత్య గురించి మాట్లాడకూడదని కోర్టు తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయం కాదన్నారు. వైసిపితో న్యాయ పోరాటం చేస్తున్నానని, ఐదేళ్లగా తన తండ్రి హత్య కేసులో పోరాటం చేస్తూనే ఉన్నానని, ఇప్పటివరకు తనకు ఎలాంటి న్యాయమూ జరగలేదని చెప్పారు. న్యాయపోరాటం చేస్తూ ప్రతి ఇంటికీ రాలేకపోతున్నానని, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలకు ఓటు వేయాలని కోరారు.

వటపత్రసాయిగా కోదండరాముడు

ప్రజాశక్తి -ఒంటిమిట్ట

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం వటపత్రశాయి అలంకారంలో స్వామివారు దర్శనమిచ్చారు. ఉదయం ఎనిమిది గంటల నుండి వైభవంగా స్వామివారి ఊరేగింపు జరిగింది. కేరళ వాయిద్యాలు, చెక్కభజనలు, కోలాటాలతో, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా నిర్వహించారు. అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తుచేస్తూ శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు కనువిందు చేశారు. అన్నమయ్య తన సంకీర్తనల్లో వటపత్రశాయిని చక్కగా వర్ణించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు. రాత్రి శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీరాముడు సింహవాహనంపై దర్శనమిచ్చారు.

'సెలవుల్లో సరదాగా-2024' అమలు

- పాఠశాల విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'సెలవుల్లో సరదాగా-2024' కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ ఆ శాఖ అధికారు లను ఆదేశించారు. వేసవిలో తమ సమయాన్ని నిర్మాణాత్మకంగా, అర్థవంతంగా సద్వినియోగ పరుచుకునేలా చూసుకోవాలని అన్నారు. ప్రాంతీయ, జిల్లా విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్షా ఎపిసిలతో శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేశారు. విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదల, అభ్యాసన అవకాశాలను అందించడానికి వేసవి సెలవుల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యావేత్తలు, క్రీడలు, ఆటలు, కళలు, వృత్తి నైపుణ్యాలు, సృజనాత్మక కార్యక్రమాలు వంటి వాటిపై దృష్టిపెట్టి విద్యార్థులను నిమగ్నం చేసి వేసవి సెలవులను వారికి మరపురాని అనుభూతిగా మార్చేందుకు అందరం కలిసి పనిచేయాలన్నారు. కొత్త నైపుణ్యాలు, జ్ఞానాన్ని పొందడంతోపాటు విద్యార్థులు విరామ సమయంలో వారి విద్యాపరమైన వేగాన్ని కోల్పోకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. వారి అభిరుచులను గుర్తించి అభివృద్ధి చేయడానికి వారికి ఒక వేదికను అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండటానికి శారీరక శ్రమ కూడా అవసరమని తెలిపారు. క్రీడలను నిర్వహించి వేసవి కోచింగ్ క్యాంపులను విజయవంతం చేయాలని కోరారు.

పఠనాసక్తిని పెంపొందించడానికి, పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకోవడంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, డైట్ ప్రిన్సిపల్స్‌తో 'వి లవ్ రీడింగ్' పోటీలు నిర్వహించాలని ఆదేశించారు.

హైకోర్టు న్యాయవాదుల సంఘానికి 30న ఎన్నికలు

ప్రజాశక్తి-అమరావతి

ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘానికి ఈ నెల 30న ఎన్నికలు జరగనున్నాయి. శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది చిత్తరపు రఘు, యు వేణుగోపాలరావు, కె చిదంబరం, ఉపాధ్యక్ష పదవికి రంగారెడ్డి, కృష్ణారెడ్డి, పి రామన్ పోటీలో ఉన్నారు. ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు పోటీలో ఉన్నారు. ఇతర పదవులన్నింటికీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 30న ఓటింగు పూర్తయ్యాక ఫలితాలు వెలువరిస్తామని ఎన్నికల అధికారి కోదండరామిరెడ్డి చెప్పారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు

77 గ్రాముల బంగారం, 5 తులాల వెండి స్వాధీనం
ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి-పలాస (శ్రీకాకుళం జిల్లా)

రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల బ్యాగుల్లో ఉన్న బంగారం, వెండి ఆభరణాలు దొంగతనం చేసే అంతర్రాష్ట్ర దొంగల ముఠాను రైల్వే పోలీసులు గుట్టురట్టు చేశారు. 77 గ్రాముల బంగారం, 5 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక రైల్వే స్టేషన్ పిఆర్‌పి పోలీసు స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రైల్వే ఎస్పై షరీఫ్ వివరాలు వెల్లడించారు. భువనేశ్వర్ నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఇంటర్ సిటీలో ప్రయాణం చేస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన రంజిత్ కుమార్ సాహు, నిశాంత్ కుమార్ మండల్, జైలో మండల్, ఉదయ్ కుమార్ మండల్, అనషన్ కుమార్ యాదవ్‌లు పలాస రైల్వే స్టేషన్‌లో దిగారు. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు ముమ్మరం చేశారు. తనిఖీల్లో భాగంగా ప్రయాణికుల బ్యాగులు తనిఖీ చేస్తుండగా... బీహార్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు యువకులు ప్లాట్ ఫాంలో అనుమానాస్పదంగా కనిపించారు. వీరి బ్యాగులు తనిఖీ చేసేందుకు వెళ్లగా ఐదుగురు యువకులు తప్పించు కొనేందుకు ప్రయత్నం చేశారు. వీరిని రైల్వే పోలీసు సిబ్బంది చాకచక్యంగా పట్టుకొని వారిని నుంచి 77 గ్రాముల బంగారం 5 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీరు ప్రయాణికుల బ్యాగులను టార్గెట్ చేస్తూ ప్రయాణికులతో మమైకమై బ్యాగులో బంగారం ఆభరణాలను దొంగ లించడం చేస్తుంటారని చెప్పారు. గత నెల రోజులు వ్యవధిలో సుమారు రూ.3,39 లక్షలు విలువ చేసే బంగారపు ఆభరణాలు పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి విశాఖపట్నం కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు. సమావేశంలో పలాస రైల్వే పోలీసు సిబ్బంది కోదండరావు, ఎం.సంతోష్ కుమార్, బి.దేవేంద్ర నాథ్, పి.రమేష్‌బాబు, టి.తేజ పాల్గొన్నారు.

విశాఖపట్నం, ఎస్ఎంవి బెంగళూరు మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ (విశాఖ)

వేసవి కాలంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు, ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం, ఎస్ఎంవి బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. రైలు నెంబరు 08549 విశాఖపట్నం, ఎస్ఎంవి బెంగళూరు సమ్మర్ స్పెషల్ ట్రైన్ ఈ నెల 27 నుంచి వచ్చే నెల 29 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 13.15 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు ఎస్ఎంవి బెంగళూరు చేరుకుంటుంది. 08550 ఎస్ఎంవి బెంగుళూరు, విశాఖపట్నం సమ్మర్ స్పెషల్ రైలు ఈ నెల 28 నుండి వచ్చేనెల 30 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఎస్ఎంవి బెంగుళూరులో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు దువ్వాడ, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం మీదుగా ప్రయాణిస్తాయి.

ఓటు కోసం రామజపం

- ఎన్నికలకు ఒక రోజు ముందు బిజెపి మత రాజకీయం
- అయోధ్య రాముడి విగ్రహ ఫోటోను పోస్ట్ చేసిన కాషాయ పార్టీ
- 'పవర్ ఆఫ్ వన్ ఓట్' అంటూ క్యాప్షన్ జత
- వివాదంగా మారిన సోషల్ మీడియా పోస్ట్

న్యూఢిల్లీ: 2024 లోక్‌సభ ఎన్నికల మొదటి దశ పోలింగ్‌కు ఒక రోజు ముందు బిజెపి సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ వివాదాస్పదమవుతున్నది. ఓట్ల కోసం మళ్లీ మతాన్ని, రాముడి పేరును వాడుకున్నది. 'పవర్ ఆఫ్ వన్ ఓట్' అంటూ అయోధ్యలో బాల రాముడిని నుదిటిని తాకిని సూర్యతిలకంగా చెప్పబడుతున్న ఒక ఫోటోను ఆ పార్టీ పోస్ట్ చేసింది. శుక్రవారం నుంచి దేశవ్యాప్తంగా తొలి విడత ఎన్నికలు జరగనుండగా.. ఈనెల 18న(గురువారం) తన పార్టీ తన 'ఎక్స్' ఖాతాలో ఈ వివాదాస్పద పోస్ట్‌ను పెట్టింది. అయితే, మతం పేరుతో ఒక వర్గాన్ని ప్రభావితం చేసేలా ఆ బిజెపి 'ఎక్స్' హ్యాండిల్ ఇలాంటి పోస్ట్ చేయటం పట్ల ప్రతిపక్ష పార్టీలు అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాయి. దీనిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని (ఇసి)ని కోరుతున్నాయి.

భారత్‌లో ఎన్నికలు ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 ప్రకారం నియంత్రించబడతాయనీ, 123 (3) సెక్షన్ ప్రకారం మతాన్ని ఓట్ల కోసం ఉపయోగించటమనేది అవినీతి పద్ధతులుగా పరిగణించబడుతుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 126 ప్రకారం 48 గంటల సైలెన్స్ పీరియడ్ ఉంటుంది. ఇలాంటి సమయంలోనూ బిజెపి ఈ విధమైన పోస్ట్ చేయటాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఈ సమయంలో అభ్యర్థులు, పార్టీలు ఎన్నికలకు వెళ్లే నియోజకవర్గాల్లో ప్రచార సందేశాలను వ్యాప్తి చేయకుండా మౌనం పాటించాలి. కానీ, కాషాయ పార్టీ ఇవేమీ పట్టనట్టు ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి పోస్ట్‌లను సామాజిక మాధ్యమాల్లో వదులుతున్నదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. కాగా, ప్రచారంలో మతం, వీడియో వినియోగంపై ఎన్నికల సంఘానికి సామాజిక కార్యకర్తలు కొందరు లేఖ రాసినట్టు సమాచారం. దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు, ఏ ప్రార్థనా స్థలాలనూ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించరాదని ఇసి ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలకు స్పష్టం చేసింది. అయినప్పటికీ.. బిజెపి అదేమీ పట్టనట్టుగా వ్యవహరించటం గమనార్హం.

కాంగ్రెస్ ప్రచార రథంపై దాడి

ప్రజాశక్తి-టెక్కలి (శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కిల్లి కృపారాణి ప్రచార రథంపై శుక్రవారం సాయంత్రం దాడి జరిగింది. స్థానిక తొలిసూరుపల్లి రోడ్డు కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆటో వస్తుండగా... గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఆటోపై కర్రతో దాడి చేశారు. ఈ దాడిలో కృపారాణికి చెందిన ఫ్లెక్సీలు చిరిగిపోయాయి. ఆటో డ్రైవర్ టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేశారు

బాలికపై లైంగిక దాడి కేసులో వృద్ధునికి యావజ్జీవం

ప్రజాశక్తి-గోపాలపురం (తూర్పుగోదావరి జిల్లా)

ఆరేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నేరం రుజువు కావడంతో వృద్ధునికి యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ శుక్రవారం ఏలూరు పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఎస్.ఉమా సునంద తీర్పు చెప్పారని కోర్టు ఇన్‌ఛార్జ్ స్పెషల్ పిపి డి.వి.రామాంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017లో గోపాలపురం పెద్దగూడెం గ్రామానికి చెందిన ముప్పిడి సంపతరావు అభం శుభం తెలియని ఆరేళ్ళ చిన్నారికి పప్పులు ఇస్తానని చెప్పి ఇంట్లోకి తీసుకెళ్ళి లైంగిక దాడికి పాల్పడ్డాడు. చిన్నారి కేకలు వేయడంతో స్థానికులు కాపాడారు. చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి గోపాలపురం ఎస్.ఐ లక్ష్మీనారాయణ, జంగారెడ్డిగూడెం సిఐ బాలరాజు కేసు దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీట్ ఫైల్ చేశారు. ఈ కేసులో ముద్దాయికి జీవిత కాలం జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ బాధితురాలికి రూ.2.50 లక్షల నష్ట పరిహారానికి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారని స్పెషల్ పిపి రామాంజనేయులు తెలిపారు.

విప్రోలో తగ్గిన 24,516 మంది ఉద్యోగులు

బెంగళూరు : ఐటి కంపెనీల్లో కొత్త ఉద్యోగ నియామకాలు తగ్గిపోగా.. మరోవైపు ఉన్న వారిని వేలల్లోనే తీసేసినట్లు తెలుస్తోంది. దేశంలోనే నాలుగో అతిపెద్ద ఐటి కంపెనీ విప్రోలో ఏడాదిలో 9.5 శాతం ఉద్యోగులు తగ్గారు. ఆర్థిక సంవత్సరం 2023-24లో ఆ సంస్థలో నికరంగా 24,516 మంది ఉద్యోగులు తగ్గిపోయారు. దీంతో 2024 మార్చి ముగింపు నాటికి 2,58,570 నుంచి 2,34,054 మంది ఉద్యోగులకు తగ్గారు. ఇదే విషయాన్ని ఆ కంపెనీ ఆర్థిక ఫలితాల సందర్భంగా వెల్లడించింది. 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో విప్రో నికర లాభాలు 8 శాతం తగ్గి రూ.2,835 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.3,074.5 కోట్ల లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.23,190 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో రూ.22,208 కోట్లకు తగ్గింది.

స్టాక్ మార్కెట్లకు ఉపశమనం

ముంబయి : వరుసగా నాలుగు రోజులు నష్టాల్లో సాగిన దేశీయ స్టాక్ మార్కెట్లకు శుక్రవారం స్వల్ప ఉపశమనం లభించింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య నెలకొన్న ఆందోళన వాతావరణం వల్ల గత కొన్ని రోజులుగా స్టాక్ మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. కాగా.. వారంతం సెషన్‌లో కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 599 పాయింట్లు పెరిగి 73,088 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 151 పాయింట్లు రాణించి 22,147 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, మారుతీ సుజుకి సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి.

మహిళల కోసం 'హెల్త్ పవర్' బీమా ప్లాన్

- ఫ్యూచర్ జనరాలి ఆవిష్కరణ

న్యూఢిల్లీ : వివిధ దశలలో మహిళల వైద్య అవసరాలను తీర్చడానికి ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 'హెల్త్ పవర్' పేరుతో కొత్త పాలసీని ఆవిష్కరించినట్లు తెలిపింది. క్యాన్సర్, యుక్తవయస్సు, మెనోపాజ్ సంబంధిత రుగ్మతలు తదితర సమగ్ర ఆరోగ్య బీమా ప్లాన్ అని పేర్కొంది. అండాల నిల్వ, మూలకణాల నిల్వ, నవజాత శిశువు లోపానికి లంప్సమ్ ప్రయోజనం, నర్సింగ్ కేర్, సీనియర్ కేర్, ఎముకలను బలోపేతం చేసే ఇంజెక్షన్లు, జాయింట్ ఇంజెక్షన్లు, గర్భధారణ కవర్‌తో సహా అనేక మెరుగుపర్చబడిన మెటర్నిటీ ప్రయోజనాలు ఇందులో ఉన్నాయని ఫ్యూచర్ జెనరాలి ఇండియా ఇన్సూరెన్స్ ఎండి, సిఇఒ అనూప్ రౌ పేర్కొన్నారు.

హ్యుందాయ్ 'గ్రామీణ్ మహోత్సవ్' క్యాంపెయిన్

న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ హ్యుందాయ్ మోటార్ ఇండియా కొత్తగా 'గ్రామీణ్ మహోత్సవ్' క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. గ్రామీణ మహోత్సవ్‌లో భాగంగా 16 ప్రదేశాల్లో తమ ఉత్పత్తి ప్రదర్శనలు, నుక్కడ్ నాటకం, లైవ్ మ్యూజిక్, జానపద నృత్యం, ప్రాంతీయ ప్రతిభా ప్రదర్శనలను చేపట్టనున్నట్లు ఆ కంపెనీ సిఒఒ తరుణ్ గార్గ్ పేర్కొన్నారు. గతేడాది తాము గ్రామీణ ప్రాంతాల్లో 1.15 లక్షల యూనిట్ల అమ్మకాలు చేశామన్నారు.

రెడ్మీ నోట్ 13 5జి సీరిస్‌కు హైపర్‌ఒఎస్

న్యూఢిల్లీ : షావోమి తన రెడ్మీ నోట్ 13 5జి సిరీస్ స్మార్ట్‌ఫోన్లకు ఆండ్రాయిడ్ 14బేస్డ్ హైపర్ ఓఎస్ ఆపరేటింగ్ సిస్టమ్ అప్‌డేట్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. దీన్ని రెడ్మీ నోట్ 13, రెడ్మీ నోట్ 13 ప్రో, రెడ్మీ నోట్ 13 ప్రో ప్లస్ మోడళ్లను కల్పిస్తున్నట్లు పేర్కొంది. దీంతో కొత్త లాక్ స్క్రీన్ ఆప్షన్, మల్టీ విండో సపోర్ట్, ఇంటరాక్టివ్ నోటిఫికేషన్ ఇతర పలు కొత్త ఫీచర్లు పొందవచ్చని తెలిపింది.

ఒడిషాలో తెల్లపులి మృతి

భువనేశ్వర్ : ఒడిషా రాజధాని భువనేశ్వర్ శివారులోని నందంకనమ్ జూలాజికల్ పార్క్‌లో ఉన్న 14 ఏళ్ల తెల్ల ఆడపులి స్నేహ శుక్రవారం తన ఎన్‌క్లోజర్‌లో మరణించింది. గురువారమే స్నేహ అస్వస్థతకు గురికాగా చికిత్స అందిస్తున్నారు. సెలైన్, మందులు వేసినా శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. వృద్ధాప్య సమస్యలతో పాటు, తీవ్రమైన ఎండల కారణంగా స్నేహ మరణించి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. రాయల్ బెంగాల్ టైగర్ నిషాన్‌కు తెల్ల ఆడపులి కుసుంకు మార్చి 1, 2010లో స్నేహ జన్మించింది. 2016 ఆగస్టులో మౌసుమి (ఆడ), చిను(మగ), అరుదైన మెలానిస్టిక్ (దట్టమైన నల్లచారలు) వర్ణాలు ఉన్న వీకి (మగ) అనే మూడు పిల్లలకు స్నేహ జన్మనిచ్చింది. తరువాత రెండోసారి లవ్, కుశ్‌లకు జన్మనిచ్చింది. తరువాత 2021, మార్చి 28న మూడు సాధారణ మగ పులులు రాకేష్, రాకీ, బంసిలకు జన్మనిచ్చింది.

కాగా, ఈ జూలో 2022 అక్టోబర్‌లో 11 ఏళ్ల తెల్ల ఆడపులి విజయ ఊపిరితిత్తుల్లో క్యాన్సర్‌తో మరణించింది. 2019 అక్టోబర్‌లో కాలేయ సంబంధిత సమస్యలతో ఐదేళ్ల తెల్ల పులి సుబ్రాన్షు మృతి చెందింది. 2023 జులై నాటికి ఈ జూలో 27 పులులు ఉన్నాయని అధికారులు చెప్పారు. ఇందులో ఏడు తెల్ల పులులు, మూడు మెలానిస్టిక్ పులులు ఉన్నాయి.